ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-1-2025 సోమవారం సంపుటి: 30 సంచిక: 359 పేజీలు: 12 వెల: 6.50


ఆ 90వేల మందిపై ట్రంప్ ప్రభుత్వం వేటు!

అవినీతి కేసులో రాజపక్ష కుమారుని అరెస్టు

9లో



ఆదివారం న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథి ప్రబొవో సుబియాంటో, రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ శకటాల ప్రదర్శనను వీక్షిస్తున్న దృశ్యం

# అద్వితీయ సైనిక పాటవం

## గణతంత్ర దినోత్సవాలలో ఆకట్టుకున్న త్రివిధ దళాల కవాతులు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

### విశిష్ట అతిథిగా హాజరైన ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో

### వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ, పలువురు కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ, జనవరి 26:** దేశవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. స్వర్ణిమ్ భారత్; విరాసత్ ఔర్ వికాస్ అనే థీమ్‌తో శకటాలను రూపొందించారు బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్లుప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలిటరీ కవాతులో త్రివిధ దళాలు తమ సత్తాచాటాయి. కర్తవ్య పథ్‌లో 9 కిలోమీటర్లమేర ఈ కవాతు కొనసాగింది. గణతంత్ర వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకకు ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఆయన రాష్ట్రపతితో కలిసి ప్రత్యేక గుర్రపు బండిలో వేదికవద్దకు చేరుకున్నారు. అనంతరం సైనిక దళాలనుంచి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. 300 మంది కళాకారుల బృందం వివిధ రకాల దేశీయ వాయిద్యాలతో సారే జహాసే అచ్ఛా గీతాన్ని వాయించారు. అనంతరం గగనతలంనుంచి హెలికాప్టర్లు పూలవర్షం కురిపించాయి. గ్రూప్ కెప్టెన్ అలోక్ అహ్లావత్ దీనికి నాయకత్వం వహించారు. ఇండొనేసియాకు చెందిన నేషనల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌నుంచి >>2



ఆదివారం విజయవాడలో గణతంత్రదినోత్సవ ప్రసంగం చేస్తున్న గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్

# పేదరిక నిర్మూలనే ప్రాథమిక లక్ష్యం

### 10 సూత్రాల అమలుతో లక్ష్యాలను సాధిస్తాం

### వాట్సప్ ద్వారా 150 పౌర సేవలు

### 2026 డిసెంబరుకు పోలవరం పూర్తి

### 76వ గణతంత్ర దినోత్సవాల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలనే ప్రాథమిక లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోందని గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేసారు. ఇందుకోసం తమ ప్రభుత్వ అనేక కీలక ప్రణాళికలను సిద్ధం చేసిందన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవాల సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ హజరయ్యారు. సతీమేతంగా హజరైన ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి ఘనంగా స్వాగతంపలికారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసారు. ఈ >>2

# మంత్రుల పనితీరుపై నివేదికలివ్వండి

కెమెరామెన్ లేకుండానే.. ఎఐ సాంకేతికతతో సిఎం చంద్రబాబు ప్రెస్‌మీట్ 2లో



ఆదివారం విజయవాడలో జరిగిన గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర శకటం

**• సిఎంఒ నుంచి ఆదేశాలు • మంత్రులపై వచ్చిన ఫిర్యాదులపై దృష్టిపెట్టిన సిఎం చంద్రబాబు**

**విజయవాడ, జనవరి26, ప్రభాతవార్తప్రతినిధి:** పనితీరు నివేదికలు ఇంకా ఇవ్వని మంత్రులకు సిఎంఒ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. గత ఏడు నెలలుగా అమాత్యులు పాల్గొన్న అధికారిక కార్యక్రమాలు, శాఖాపరంగా అమల్లోకి తెచ్చిన సంస్కరణలపై నివేదికలు కోరింది. నిర్ణయాల అమలు, పరిశీలనలో ఉన్న ప్రతిపాదనలు, తదితర సమాచారాన్ని ఆరు నమూనాల ద్వారా ఇవ్వాలని ఆదేశించింది. ఒకే మంత్రి పర్యవేక్షిస్తున్న శాఖలు ఒకటి కంటే ఎక్కువగా ఉంటే అందుకు తగ్గట్లు విడివిడిగా సమాచారం ఇవ్వాలని సిఎంఒ సూచించింది. కొందరు మంత్రులు మాత్రమే నివేదికలు ఇవ్వడంపై ఇటీవల మంత్రివర్గ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి వ్యక్తంచేశారు. నివేదికలు ఇవ్వని మంత్రులకు సిఎంఒ మరోసారి ఆదేశాలు జారీచేసింది. ఇటీవలే సిఎం చంద్రబాబు మంత్రులతో సమావేశమయ్యారు. మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రులుగా, ప్రభుత్వపరంగా ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉందో సమాచారం తెప్పించుకుంటున్నట్లు తెలిపారు. ఆరు నెలల పనితీరుపై ముగ్గురు మాత్రమే సెల్ఫ్ అప్రైజల్ ఇచ్చారని వివరించారు. నిమ్మల రామానాయుడు, గుమ్మడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌లు మాత్రమే సెల్ఫ్ అప్రైజల్ అందజేశారని వెల్లడించారు. అమాత్యుల పనితీరును తాను ప్రత్యేకంగా మానిటర్ చేస్తున్నట్లు చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎపిలో రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో మంత్రుల పని తీరు పైన చంద్రబాబు ప్రత్యేకంగా ఫోకస్ చేసారు. మంత్రుల సమర్ధత, పనితీరు పైన నివేదికలు కోరిన చంద్రబాబు.. వారి పైన వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీస్తున్నారు. మంత్రులకు వారి సామర్థం ఆధారంగా ర్యాంకులు ఖరారు చేస్తున్నారు. అయితే, కొందరు మంత్రుల పేషీల్లో జరుగుతున్న వ్యవహారాల పైన సిఎం ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో...వారి పైన కీలక నిర్ణయం దిశగా చంద్రబాబు అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

ఎన్డీఏ కూటమిలోని మంత్రుల పనితీరుపైన చంద్రబాబు నివేదికలు సిద్ధం అవుతున్నాయి. నిఘా వర్గాలతో పాటుగా.. అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా చంద్రబాబు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి సమాచారం తెప్పించుకుంటున్నారు. ఈ సారి కొత్త వారికి చంద్రబాబు మంత్రులుగా అవకాశం కల్పించారు. వారిలో ఇద్దరి వ్యవహార శైలి పైన ఫిర్యాదులు అందుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలకు వెళ్లిన సమయంలో కూటమి పార్టీలకు చెందిన వారి సమన్వయం..కేటాయించిన శాఖలపైన పట్టు విషయంలో మరోముగ్గురు మంత్రులు వెనుకంజలో ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో, >>2

# 'స్వర్ణాంధ్ర' పథంలో గణతంత్ర శకటాలు

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** 76వ భారత గణతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆదివారం విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న అలంకృత శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాల ప్రగతి సోపానల విజన్ డాక్యుమెంట్ స్ఫూర్తిగా తీసుకొని వివిధ శాఖలు రూపొందించిన శకటాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి భవిష్యత్తు దార్శనికతపై ప్రభుత్వ చిత్తశుద్ధి నిబద్ధతను ప్రతిబింబించేలా రూపొందిన శకటాలను నగర ప్రజలు తిలకించేందుకు వీలుగా వేడుకల అనంతరం ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం నుంచి బెంజ్ సర్కిల్, రామవరప్పాడు రింగ్, గుణదల ఏలూరు రోడ్డు, కంట్రోల్ రూమ్, బందర్ రోడ్డు తదితర ప్రాంతాల మీదుగా శకటాల ప్రదర్శన నిర్వహించారు. 1.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు ప్రణాళికా శాఖలు:పేదరికం లేని సమాజమే మన ప్రభుత్వం ఆశయం, 2.గృహ నిర్మాణం శాఖ: 2029 నాటికి అర్హులకు పక్కా ఇళ్లు ఇంటి నివాస స్థలాల, 3. పరిశ్రమలు: యాంప్లిఫైయింగ్ ఆంధ్రప్రదేశ్ న్యూ ఇంపెటస్ న్యూ ఎరా, 4 పర్యాటక శాఖ: పర్యాటక వారసత్వం మరియు సంస్కృతి , 5. సమగ్ర శిక్ష, పాఠశాల విద్యా శాఖ : విద్యా వికసిత ఆంధ్ర, 6.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్:స్కిల్లింగ్ ఆంధ్రా, 7 ఆరోగ్యం >>2



ఆదివారం ఎట్‌హోమ్ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ నజీర్, సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ , హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, డిజిపి ద్వారకా తిరుమలరావు, సిఎస్ విజయానంద్

# రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం'

### గవర్నర్ తేనేటి విందుకు హాజరైన సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, పలువురు మంత్రులు, ప్రత్యేక అతిథులు

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రంవిజయవాడలోని రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ తేనీటి విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, ఉప ముఖ్య >>2

# దేశంలో అత్యంత ప్రాధాన్యతగల రాష్ట్రం ఎపి

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యంత ప్రాధాన్యత గల రాష్ట్రంగా ఏపీ అవతరిస్తోందని సిఎం చంద్రబాబు అన్నారు. సిఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం గణతంత్ర వేడుకలను నిర్వహించారు. గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళి అర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల త్యాగాలను మరోసారి స్మరించుకుందామని వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాధనకు రాజ్యాంగ స్ఫూర్తితో కృషి చేద్దామని సిఎం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల తమ దావోస్ పర్యటనలో ఎన్నోఅంశాలు చోటు >>2




27-1pg2exHMNWJQE.qxd:27-1pg2exHMNWJQE.qxd 01/01/01 9:27 AM Page 1





ఆదివారం ఢిల్లీ రిపబ్లిక్ డే వేడుకల్లో ప్రదర్శించిన ఎపి ఏటికొప్పాక బొమ్మల శకటం

# ఢిల్లీ గడ్డపై ఏటికొప్పాక ఖ్యాతి

## దేశ విదేశీయులను ఆకట్టుకొన్న బొమ్మల శకటం

**విశాఖపట్నం, జనవరి 26, ప్రభాతవార్త:** గణతంత్ర వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ శకటం అందరి మన్ననలు అందుకుంది. చాలాకాలం తర్వాత ఏటికొప్పాక బొమ్మల కళాకారుల నైపుణ్యాలతో అత్యంత అరుదైన గుర్తింపు ఆంధ్రప్రదేశ్‌కు లభించింది. ఢిల్లీ కర్తవ్యపథ్‌లో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఏటికొప్పాక బొమ్మల శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏటికొప్పాక బొమ్మలు ఆంధ్రప్రదేశ్ కీర్తి కిరీటంలో కలికి తురాయి అని చెప్పొచ్చు. అంకుడు కర్రతో తయారుచేసిన ఈ బొమ్మలు దేశ విదేశాలలో ఖ్యాతిని ఆర్జించాయి. ఈ కర్రను ఉపయోగించి విభిన్న ఆకృతులను ఎంతో నునుపుగా తయారు చేయగల సామర్థ్యం ఏటికొప్పాక కళాకారులకు మాత్రమేఉందని అనేకసందర్భాల్లో నిరూపితమైంది. దేశ ప్రధాని మోడీ సైతం ఈ బొమ్మలను చూసి మంత్రముగ్ధులయ్యారట. ఈ బొమ్మలకు 2017 లోనే భౌగోళిక విశిష్ట గుర్తింపు దక్కింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఈ బొమ్మలకు డిమాండ్ పెరిగింది. హిందూ పురాణాలు ఇతిహాసాలలో ఉన్న పాత్రలకు ఏటికొప్పాక బొమ్మలు ప్రాణం పోసాయని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈ బొమ్మలకు సహజమైన రంగులు వాడడం వలన పర్యావరణ అనుకూలమైన వస్తువులుగా పరిగణిస్తున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందరి నోట శభాష్ అర్పించుకున్న ఈ కళాఖండాలకు మరింత ఖ్యాతి లభించాలని కోరుకుందాం.

# గణతంత్ర పెరేడ్‌లో 'రోబోడాగ్స్'

**కోల్‌కత్తా, జనవరి 26:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కత్తాలో ఆదివారంజరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రోబోడాగ్స్ పేరేడ్‌ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్‌బోస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిఎం మమతా బెనర్జీ ఇతర మంత్రులు ఈ వేడుకలకు హాజరయ్యారు. ఆర్మీ, నేవీ, వైమానికదళం, బెంగాల్‌పోలీసులు, కోల్‌కత్తాపోలీసులు, ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్, విపత్తు నిర్వహణ బృందాలు కవాతుచేసాయి. పాఠశాలల విద్యార్థులుప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అయితే ఈపరేడ్‌లో ఆర్మీకి చెందిన రోబో శునకాలు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించాయి. మల్టీ యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్ (మ్యూల్)గా పేర్కొంటున్న రోబోటిక్ డాగ్‌కు సంజయ్‌గా నామకరణంచేసారు. ఈ రోబో డాగ్స్‌మెట్లతోపాటు కొండలనునిటారుగా ఎక్కడంతోపాటు అడ్డంకులనుసైతం దాటేస్తాయి. జీవనరసాయన అణుపదార్థాలను పసిగట్టే సెన్సార్లు కలిగి ఉన్న ఈ రోబో డాగ్స్ నిఘాతోపాటు బాంబులను గుర్తించి వాటిని నిర్వీర్యం చేయడం వంటి సేవలకోసం ఆర్మీ ఇపుడు వినియోగిస్తోంది. 15 కిలోల బరువును కూడా ఈ డాగ్స్ మోస్తాయి. అలాగే 40 డిగ్రీలనుంచి 55 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల్లోకూడాపనిచేస్తాయి. ఆర్మీలోని వివిధ యూనిట్లలోసుమారు వందవరకూ రోబో డాగ్స్ ఉన్నట్లు అధికారులు తెలిపారు.



కోల్‌కతా గణతంత్ర వేడుకల్లో రోబోడాక్స్ ప్రదర్శన దృశ్యం

### గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన

# డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ.జనవరి26.ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ భారతీయులందరికీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశం సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజు జనవరి 26 అని అన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మన దేశానికి సమగ్ర దిశానిర్దేశం చేస్తోందని.. రాజ్యాంగ స్ఫూర్తిని శాశ్వతంగా వర్ధిల్లేలా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని.. రాజ్యాంగాన్ని రచించి మన దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించేందుకు తమ జ్ఞాన సంపదను ధారపోసిన మేధావుల ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి అని అన్నారు.

# సుసంపన్న భారతావనిని ఆవిష్కరిద్దాం

## ప్రధానిమోడీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ జనవరి 26:** దేశం 76వ గణతంత్ర దినోత్సవాలు జరుపుకుంటున్నవేళ రాజ్యాంగం అమలుకు వచ్చి కూడా 75 ఏళ్లుపూర్తయిందని ఈ ఏడాది మొత్తం భారతావనికి ఎంతో ముఖ్యమైన సంవత్సరం అని ప్రధానిమోడీ పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశప్రజలకు ఆయన శుభాకాంక్షలు చెపుతూ ఎక్స్‌లో పోస్టుచేసారు. ఈరోజు మనం 75 అత్యంతప్రకాశవంతమైన గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. మన రాజ్యాంగం తిరుగులేనిదని శక్తివంతమైనదని నిరూపించేందుకు కృషిచేసిన గొప్ప నాయకులు మహిళాప్రముఖులకు మనంశిరసు వంచి ప్రణమిల్లే రోజుఅని మోడీ అన్నారు. మనప్రయాణమే ప్రజాస్వామ్యవ్యవస్థతో ముడిపడి ఉందని, ప్రజాస్వామ్యం, వ్యక్తిత్వ వికాసం, సమైక్యత నినాదాలతోనే భారతావని ముందుకు వెళుతున్నదన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన మౌలిక సూత్రాలపరిరక్షణకు మనం నిరంతరం కృషిచేయాలని ఆదిశగానే ముందుకు పోతున్నామని మోడీఅన్నారు. భారత్‌ను మరింత శక్తివంతమైన దేశంగా రూపుదిద్దేందుకు సమైక్య బాటలో నడవాలని ఆయన కోరారు.

# పేదరిక నిర్మూలనే ప్రాధమిక లక్ష్యం

>> క్రమంలో సాయుధ దళాల గౌరవ వందనాన్ని గవర్నర్ స్వీకరించారు. పోలీస్, ఎన్‌సీసీ, స్కౌట్ కవాతు మధ్య ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.గవర్నర్ ప్రత్యేక అలంకరించిన వాహనంలో ఆహుతులకు, అధికారులకు, వివిధదళాలకు అభివాదాలు చేసారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రిపబ్లిక్ డే ప్రసంగాన్ని చదివి వినిపించారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భారీ అప్పులు చేసి సమస్యలు సృష్టించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే తమ నినాదమని పేర్కొన్నారు. ప్రభుత్వ పది సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని ఆయన వివరించారు.. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తోందని వెల్లడించారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి సమస్యలు తెచ్చిపెట్టిందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా విధ్వంసం చేసింది.ప్రతి రంగంలోను భారీగా అప్పులు పెరిగాయన్నారు.వ్యవస్థలను నిర్వీర్యం చేసాయన్నారు.వీటన్నింటిని అధిగమిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్రాన్ని పునర్జీవింపచేసే దిశలో అడుగులు వేస్తున్నామన్నారు.పోలవరం రాష్ట్రానికి జీవనాడన్నారు.ఈ ప్రాజెక్టు ధయా ఫ్రమ్‌వాల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు.ఈ 12వేల కోట్లుకుపైగా నిధులను తక్షణ సహాయంగా ఇచ్చేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. ప్రాజెక్టు పనులకు నిధులు విడుదల చేసిందన్నారు. 2026 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని వెల్లడించారు.

విజన్ 2047కి పదిసూత్రాల ప్రణాళికలతో ముందుకువెళ్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రతి గ్రామం ప్రతి వర్గం లో అభివృద్ధి ఉండాలనేదే తమ ఆశయం అని చెప్పారు. పేదరికం లేని సమాజంపై దృష్టి పెట్టామని చెప్పుకొచ్చారు. గోదావరి పెన్నా అనుసంధానం చేస్తామని గవర్నర్ చెప్పారు.రిపబ్లిక్ డే ప్రసంగంలో గవర్నర్ మరి కీలక అంశాలను ప్రస్తావించారు. ఉద్యోగాల కల్పన తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా చెప్పుకొచ్చారు. కోస్తా తీరాన్నిఅంతర్జాతీయ సరిహద్దు గా సమన్వయం చేసుకుని అభివృద్ధిపై దృష్టి పెడతామని వెల్లడించారు. నదుల అనుసంధానం గురించి వివరించారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్ వరద జలాల ఆధారంగా నిర్మాణం చేపడతామని.. ఈ నిర్ణయం ఏపీకి గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి పెట్టిందని వివరించారు. పేదరికం లేకుండా చేయడమే ప్రధాన కర్తవ్యంగా గవర్నర్ పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో ఒక ఎంట్రప్రెన్యూర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జనవరి 8 నాటికి 17040 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించామని గవర్నర్ పేర్కొన్నారు. వాట్సప్ ద్వారా 150 సర్వీసులు అందిస్తామని ప్రకటించారు.

2047 నాటికి 15శాతం గ్రోత్ సాధిస్తామని గవర్నర్ వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో అప్పుల భారం ఎక్కువగా ఉందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వివరించారు. స్వర్ణాంధ్ర 2047కు ఒక రోడ్ మ్యాప్ తయారు చేస్తున్నామని వివరించారు. సాంకేతిక వృత్తి పరమైన నైపుణ్యాలను పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రస్తుతం ఏపి అభివృద్ధిలో కూడా సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధి చెందుతుందని గవర్నర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వృత్తిజీవనంలో ప్రతిభావంతంగా వ్యవహరించిన పోలీసు ఉద్యోగులకు,సాయుదళ సిబ్బందిరి గవర్నర్ షీల్డ్స్,ట్రోఫీలు అందించారు.

**ఆకర్షణగా నిలిచిన శకటాల ప్రదర్శన**

వివిధ శాఖలకు సంబంధించిన శకటాలను రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రదర్శించిన ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శనను ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా పరిశ్రమలు, పర్యాటక, సెర్ప్, గృహనిర్మాణ శాఖ, పాఠశాల విద్య, నైపుణ్యాభి వృద్ధి కార్పొరేషన్ శకటాలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమం, జలవనరుల శాఖ, అటవీ, వ్యవసాయ, మత్స్యశాఖ, ఏపీసీఆర్‌డీఏ, పంచాయతీరాజ్, ఇంధనశాఖ ఉద్యాన, స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర, ఆర్‌టీజీఎస్ శకటాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని చెప్పారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పవన్,లోకేష్ బేటీ**

రిపబ్లిక్ డే వేడుకలకు హాజరైన డిప్యూటీ సిఎం పవన్ మంత్రి లోకేష్ మధ్య మంత్రాంగం సాగింది. కీలక అంశాలు ఇద్దరి మధ్య ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇద్దరి మధ్య సాగిన సంభాషణ ఇప్పుడు ప్రభుత్వ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.ఇటీవలే పవన్‌కు సమాంతరంగా నారా లోకేష్‌కు ఉపముఖ్యమంత్రి ఇవ్వాలనే అంశంపై టిడిపి శ్రేణులు ఒక వాదన తీసుకుని వచ్చాయి.దీనికి టిడిపినే చెక్ పెట్టింది.గణతంత్ర దినోత్సవాలకు హాజరైన లోకేష్,పవన్ ఇటీవల దావోస్ పర్యటనపై చర్చలు జరిగాయంటున్నారు.అక్కడ లోకేష్ ఎంతో మెళుకువగా జరిపిన దౌత్యాన్ని పవన్ ప్రశించారంటున్నారు. అంతకు మందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌ల నడుమ ఆసక్తికర సంభాషణ జరిగింది.

# అద్వితీయ సైనిక పాటవం

>> 152 మంది బృందం కవాతులో పాల్గొంది. మరో 190 మంది సభ్యుల బ్యాండ్‌బృందం మార్చ్ నిర్వహించింది. లెఫ్టినెంట్ ఆహాన్‌కుమార్ నాయకత్వంలోని 61 మంది అశ్వికదళం కవాతును నిర్వహించింది. తర్వాత టియర్‌టి-90 భీష్మ, బిఎంపి-2శరత్‌తోపాటు నాగ్,బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు, పినాక, అగ్నిబాణ్, మల్టీ బ్యారెల్ రాకెట్ లాంచర్లు, ఆకాశ్ వెపన్ సిస్టమ్, చేతక్, బజరంగ్, ఐరావత్‌తో సహా పలు ఆయుధాలనుప్రదర్శించారు. ఈవేడుకల్లో త్రివిధ దళాలు సంయుక్తంగా ప్రదర్శించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సశక్త్‌ఔర్ సురక్షిత్‌భారత్ అనే థీమ్‌తో దీన్ని తయారుచేసారు. వివిధప్రాంతాల నుంచి ఐదువేలమంది కళాకారులు జయతి జయమహాభారతం పాటకు 11 నిమిషాలపాటు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. మోటారు సైకిళ్లపై డేర్‌డెవిల్స్‌చేసిన విన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి. బుల్లెట్ సెల్యూట్, ట్యాంక్‌టాప్, డబుల్‌జిమ్మీ, డెవిల్స్‌డౌన్ వంటి అంశాలుప్రదర్శించారు. 22 ఫైటర్‌జెట్‌లు 11 ట్రాన్స్‌పోర్టుఎయిర్‌క్రాఫ్ట్‌లు,ఏడు హెలికాప్టర్ల వైమానిక ప్రదర్శన వీక్షకులను కట్టిపడేసింది. వీటిలో రఫేల్, సు-30, జాగ్వార్, సి-130, సి-295, సి-17, డోర్నియర్-228, ఎఎన్-31 విమానాలతోపాటు ఎంఐ-17 హెలికాప్టర్లు ఉన్నాయి. అలాగే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 16 శకటాలు కేంద్ర మంత్రిత్వశాఖలకు చెందిన 15శకటాలు కవాతులో ఆకర్షణగా నిలిచాయి.

# అసెంబ్లీలో గణతంత్ర వేడుకలు

## పతాకాన్ని ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభ ప్రాంగణంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి రావడంతో భారతదేశం గణతంత్ర రిపబ్లిక్‌గా అవతరించింది. రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మ గౌరవం, అందరికీ ఓటు హక్కు కల్పించింది. ఈ ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం మనకులభించింది అని అన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను అనుభవించడమే కాకుండా, దేశాన్ని అభివృద్ధి చేసి, అభివృద్ధి ఫలితాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెప్పారు.రాజ్యాంగాన్ని సవరించే వెసులుబాటును రాజ్యాంగ నిర్మాతలు కల్పించారని, ఇప్పటివరకు 106 సార్లు రాజ్యాంగాన్ని సవరించుకున్నామన్నారు. ప్రజాస్వామ్య బలహీనతకు కారణమవుతున్న శాసనసభ పనిదినాల తగ్గుదలపై ఆందోళన వ్యక్తం చేశారు. 100కి పైగా సభ్యులున్న చట్టసభలు ఏడాదికి కనీసం 75 రోజులు సమావేశాలు జరపాల్సిన అవసరాన్ని సూచించారు.16వ శాసనసభకు కొత్తగా ఎన్నికైన 84 మంది సభ్యులతో పాటు మిగతా సభ్యులకు శాసనసభ నియమాలు, పద్ధతులపై అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి ఇన్నాళ్లయినా పేదరికం, నిరక్షరాస్యత, అవినీతి, అసమానతలు, లింగవివక్ష, ఉగ్రవాదం వంటి సమస్యలు పరిష్కారం కావలసిన అవసరం ఉందన్నారు.



ఆదివారం అసెంబ్లీ ప్రాంగణంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, శాసనసభ కార్యదర్శి జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, ఇతర అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

### కెమెరామెన్ లేకుండానే.. ఎఐ సాంకేతికతతో

# సిఎం చంద్రబాబు ప్రెస్‌మీట్

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యాధునిక సాంకేతికత వినియోగంలో ముందుండే ముఖ్యమంత్రి చంద్రబాబు కృత్రిమ మేధను వినియోగించుకొని వినూత్నంగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. వీడియోగ్రాఫర్లు, కెమెరామెన్ లేకుండా పూర్తిగా ఎఐతో పనిచేసే వ్యవస్థను వినియోగించారు. ఉండవల్లిలోని సిఎం నివాసంలో 4 కెమెరాలతో మల్టీవీడియో కెమెరా వ్యవస్థ ఏర్పాటుచేశారు. దీని ద్వారా లైవ్ కవరేజీ అందించారు. సమాచార శాఖ అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు. సమావేశ మందిరంలోకి చంద్రబాబు వచ్చిన సమయంలో ఒకకెమెరాకు సూచనలు ఇవ్వడం ద్వారా ఆయన్ను కేంద్రంగా చేసుకుంటూ అదే వీడియో రికార్డింగ్ మొదలుపెట్టింది. చంద్రబాబు సెంటర్ ఫ్రేమ్‌లో ఉండేలా చూసుకుంటూ అవసరమైన సర్దుబాట్లు చేసుకొని వీడియో ఔట్‌పుట్ ఇచ్చింది. 8 మందితో చేసే పనిని ఈ ఎఐ కెమెరా వ్యవస్థ ద్వారా ఒక్కరితోనే చేయొచ్చు. ఫలితంగా సమావేశ మందిరంలో ఎక్కువమంది అటూ, ఇటూ తిరగాల్సి అవసరం ఉండదు. గందరగోళానికి తావుండదు. నో మ్యాన్ విధానంలో ఆటోమేటిక్‌గా పని జరుగుతుంది. దావోస్ పర్య టన విశేషాలు చెప్పేందుకు చంద్రబాబు శనివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈ ఎఐ సాంకేతికతను వినియోగించారు. మంత్రి లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ ఎఐ సాంకేతికత కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేయించారు. ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయమైన ఉండవల్లి నివాసంలో ప్రభుత్వ నిధులతో ఈ వ్యవస్థ ఏర్పాటు చేసే అవకాశమున్నా లోకేశ్ అందుకు అంగీకరించలేదు. తన సొంత నిధులతో దాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

# వారం - వర్జ్యం

తేది : 27-01-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా. 8.55
మూల ఉ.9.01
వర్జ్యం ఉ.7.24-9.05, 2) సా.6.36-8.12
దు.మ.12.51-1.36, 2) మ.3.06-3.51
శుభసమయం: ఉ.9.40-10.20
సా.3.55-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

# వార్తాఫలం

**మేషం :** అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఇతరుల విషయంలో జోక్యం వద్దు.

**వృషభం :** నూతన గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. కొత్త ఉద్యోగ అవకాశాలు లాభిస్తాయి.

**మిథునం:** పిల్లల విషయమై చింతించ వలసిన అవసరము లేదని గ్రహించి ఊపిరి పీల్చుకుంటారు.

**కర్కాటకం :** ఎలర్జీ, అజీర్తి వంటి స్వల్ప ఇబ్బందుల పట్ల అప్రమత్తంగా ఉండటం చెప్పదగిన సూచన.

**సింహం:** మొండి పట్టుదల ఉపకరించేది కాదని గ్రహించండి. సంఘంలో విశేష గౌరవం లభిస్తుంది.

**కన్య :** మీకు నచ్చిన వ్యక్తులతో ఆనందంగా గడుపుతారు. ఋణాలను కొంతవరకు తీర్చగలుగుతారు.

**తుల :** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కుటుంబ సమస్యల నుండి బయట పడతారు.

**వృశ్చికం:** సోదరులు, మిత్రుల నుండి ధన, వస్తులాభాలు పొందుతారు. ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** వ్యాపార విస్తరణకుగాను చేపట్టే చర్యలు కలిసివస్తాయి. పనులు సక్రమంలో పూర్తి.

**మకరం:** మీ ఉన్నతి చూసి ఓర్వలేని వారు అధికమవుతారు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**కుంభం:** విలాసాలకు అర్థికంగా ధనం ఖర్చు చేస్తారు. చిన్న తరహా పరిశ్రమలవారికి అనుకూలం.

**మీనం :** ఒక మంచి కార్యక్రమాలను నిర్వహించడానికి గాను ప్రాణాలను సేకరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోట, హైదరాబాద్

# ప్రాధాన్యతగల రాష్ట్రం ఎపి

>> చేసుకున్నాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా ఎపిలో రాబోతుందని,అందుకు అనుగుణంగా కార్యచరణ చేపట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్క్స్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తోందని తెలిపార. 130 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, ప్రపంచ సముద్రరవాణా రంగంలో రారాజులా వున్న మార్క్స్ రాష్ట్రానికి వస్తే సముద్రరవాణాలో ఎపి దేశంలోనే అగ్రగామి రాష్ట్రం అవుతుందన్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) సదస్సు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్క్స్ కంపెనీ సిఇఒ విన్సెంట్ క్లర్క్‌తో కీలక చర్చలు జరిపారు. వెయ్యి కిలోమీటర్ల పైనే తీరప్రాంతం కలిగి వుండటం, విస్తారంగా పోర్టులు ఉండటం ఆంధ్రప్రదేశ్ బలమని, మానవ వనరులకు లోటు లేదని.విన్సెంట్ క్లర్క్‌కు ముఖ్యమంత్రి తెలిపారు.పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని కోరారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణ పట్నం, శ్రీ సిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని సూచించారు. బార్లీ, మొక్కజొన్న, వరి వంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేందుకు రాష్ట్రంలోని రైతులతో భాగస్వామి కావాల్సిందిగా కోరారు. ఎల్జీ కెమ్ లిమిటెడ్ సిఇఒ షిన్ హక్ చియోల్‌కు రాష్ట్రంలో వివిధరంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ఎల్జీ కెమ్ దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ, 1.5 బిలియన్ లిథియంఅయాన్ బ్యాటరీ ప్లాంట్ ఏర్పాటు యోచనలో వున్న ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా ముఖ్యమంత్రి ఈ భేటీలో కోరారు. పెట్రో కెమికల్ రంగంలో యూనిట్లు మూలపేట విశాఖలోనూ, సెమీకండక్టర్ యూనిట్ తిరుపతిలోనూ నెలకొల్పేందుకు వున్న అవకాశాలను పరిశీలించమని సూచించారు.

రాష్ట్రంలో తయారీకి అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు వేగంగా ప్లాంట్ ఏర్పాటయ్యేలా పూర్తి మద్దతిస్తామని సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సిఇఒను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్ధించారు.

కార్ల్స్‌బెర్గ్ గ్రూప్ సిఇఒ తో చర్చలు: పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సిఇఒ జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని అభ్యర్థించారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణ పట్నం, శ్రీ సిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని చెప్పారు. బార్లీ, మొక్కజొన్న, వరి వంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేం దుకు ఆంధ్రప్రదేశ్‌లోని రైతులతో భాగస్వామి కావాల్సిందిగా కోరారు.

# రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం'

>> మంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, నారాయణ, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఎంపీలుఎమ్మెల్యేలు, సీఎస్ విజయానంద్, డిజిపి ద్వారకా తిరుమలరావు, సిపిఐ రామకృష్ణ ఇతర సీనియర్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, నారా లోకేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరు సాధ్యమైనంత వరకు అందరితో కలవిడిగా తిరుగాడుతూ మాటలు కలిపారు.రాష్ట్ర ఉపసభాపతి కార్యక్రమంలో ఉత్సాహం వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి హజరైన ప్రతి ఒక్కరి వద్దకు గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ వినమ్రంగా నమస్కరిస్తూ పలుకరించారు.ప్రపంచ చదరంగం క్రీడాకారిణి కోనేరు హంపీ,రేజర్లు పూర్ణ వంటి క్రీడాకారులతో పాటు ఫ్రంట్‌లైన్ వర్కర్లుతో ఆయన ప్రత్యేకంగా పలుకరించారు.ఈ సారి ఈ కార్యక్రమానికి వివిధ అంశాల్లో ప్రతిభను చూపిన చిన్నారులను ఆహ్వానించారు.జాతీయ గీతాలాపనతో ఆరంభమైన ఈ కార్యక్రమం తిరిగి జాతీయగీతాలాపనతో ముగిసింది.ఈ కార్యక్రమంలో సిఎం, డిసిఎం, గవర్నర్ జస్టిస్ నజీర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్‌ల నడుమ ఆసక్తికర సంభాషణ జరిగింది.

# మంత్రుల పనితీరుపై నివేదికలివ్వండి

>> తాజాగా మంత్రుల కార్యాలయాలకు కీలక ఆదేశాలు అందాయి. ఈ నివేదికల ద్వారా మంత్రుల నుంచి వచ్చిన నివేదికలు తమ వద్ద ఉన్న సమాచారంతో పోల్చి చూసి ఒక అంచనాకు రానున్నారు. ఆ తరువాత ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఇక, ఉత్తరాంధ్రకు చెందిన ఒక మంత్రితో పాటుగా, గోదావరి జిల్లాలకు చెందిన మరో యువ మంత్రి పైన ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. సీమలో ప్రధాన జిల్లాకు చెందిన కీలక మంత్రి పైన పార్టీలో చర్చ సాగుతోంది. ఇక.. జనసేన మంత్రులకు సంబంధించిన సమాచారం డిప్యూటీ సిఎం పవన్‌కు పంపిస్తున్నారు. ఈ నివేదికల ఆధారంగా చేయాల్సిన మార్పులు చేర్పుల పైన చంద్రబాబు .. పవన్ కల్యాణ్ తుది నిర్ణయం తీసుకోనున్నారు.మంత్రుల శాఖలకు సంబంధించి ఈ ఏడు నెలల కాలంలో తీసుకున్న నిర్ణయాలు.. సంస్కరణలతో పాటుగా సాధించిన ప్రగతి గురించి నివేదికలు పంపాలని సూచించారు. అందులో అధికారంలోకి వచ్చిన తరువాత జూలై నుంచి డిసెంబర్ వరకు ఈ నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. మంత్రిగా శాఖల్లో తీసుకున్న నిర్ణయాలతో పాటుగా ఇంఛార్జ్ మంత్రులుగా అక్కడ ఎలాంటి ప్రభావం చూపించారనే కోణంలో నివేదికలు సేకరిస్తున్నారు.

### రిపబ్లిక్‌డే వేడుకలకు ప్రధాని మోడీ

# రాజస్థాన్ తలపాగా

**న్యూఢిల్లీ, జనవరి 26:** దేశరాజధాని కర్తవ్యపథ్‌లో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న ప్రధాని తలపాగా అందరినీ ఆకర్షించింది. ఎరుపు, పసుపు కలగలిసిన వర్ణంతో ప్రత్యేకంగా ఉంది. రాజస్థాన్ సంస్కృతికి ప్రతీకగా ఆయన సఫాను ధరించారు.ఏటా స్వాతంత్ర్య గణతంత్ర వేడుకలకు ప్రధానిమోడీ విభిన్నమైన తలపాగాలు ధరించి హాజరవుతారు. దేశంలోని వివిధప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించేలా ఆయన జాగ్రత్త తీసుకొంటారు. 2024 గణతంత్రవేడుకల్లో కుంకుమ, గులాబీ, తెలుపు, పసుపురంగులతోకూడిన తలపాగా ధరించారు. ఇది గుజరాత్ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. 2023లో మహారాష్ట్రకు చెందిన ఫెటా 2022 వేడుకల్లో ఉత్తరాఖండ్‌కు చెందిన టోపీని ధరించారు.

2021లో గుజరాత్‌లోని జామ్‌నగర్ సంస్కృతిని ప్రతిబింబించే హాలారీ పగడ్డీ ప్రత్యేక ఆకర్షణగా మారింది. సాంస్కృతిక వారసత్వప్రాముఖ్యాన్ని మాత్రమేకాకుండా ప్రాంతీయ హస్తకళల నైపుణ్యాన్నికూడా ప్రతిబింబిస్తుందని మోడీ అన్నారు. 2020లో గణతంత్ర వేడుకల్లో కుంకుమ రంగులోని బంధేజ్ తలపాగాధరించారు. ఇది రాజస్థాన్, గుజరాత్‌ప్రాంతాల్లోని మారుమూల ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిచేదిగా ఉంది.

# గణతంత్ర శకటాలు

>> కుటుంబ సంక్షేమం: కేన్సర్‌పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యం, 8 మహిళా భివృద్ధి, శిశు సంక్షేమం: కిశోరి వికాసం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్, 9.జలవనరుల శాఖ: తెలుగు తల్లికి జల హారతి, 10. అటవీ శాఖ: నగర వనం ఎకోటూరిజం, 11. రైతు సాధికార సంస్థ : వ్యవసాయ శాఖ ప్రకృతి వ్యవసాయం, 12. మత్స్య శాఖ: మౌలిక వసతుల కల్పనతో ఆక్వాకల్చర్ లో అధిక ఉత్పత్తులు, 13. ఏపీసీఆర్‌డీఏ: మన అమరావతి ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం, 14. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి: పల్లె పండుగ -పంచాయతీ వారత్సోవాలు, 15. ఇంధన శాఖ: పర్యావరణ సహిత విద్యుత్ వనరుల ఉత్పత్తి లక్ష్యం, 16.ఉద్యానవన శాఖ: డీప్ టెక్నాలజీస్ అనుసంధానంతో ఉద్యానవన ఆంధ్రప్రదేశ్. 17.స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పర్యావరణ రక్షిత స్వచ్ఛాంధ్రప్రదేశ్, 18.రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ: సాంకేతికతో పాలనలో విప్లవాత్మక అడుగులు ఇవన్నీ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించిన శకటాలు.

27-1Pg3exHMNWJQE.qxd:27-1Pg3exHMNWJQE.qxd 01/01/01 9:26 AM Page 1



# తిరుమల విజన్-2047 అమలుతోనే మౌలిక సదుపాయాలు

## భక్తుల సేవకు ఉద్యోగులు పునరంకితంకావాలి: గణతంత్రదినోత్సవంలో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుపతి,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతి చెందిన తిరుమల పుణ్యక్షేత్రాన్ని మరింతగా అద్భుతంగా తీర్చిదిద్దేందుకు తిరుమల విజన్ 2047 అమలుతోనే మౌళికసదుపాయాలు కల్పన సులభమవుతుందని టిటిడి ఇఒ జె. శ్యామలరావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతోనే అలిపిరి బేస్ క్యాంప్, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్ పార్కింగ్, నూతన లింకురోడ్డుల నిర్మాణం, సబ్‌వేల నిర్మాణం, రెండు ఆర్టీసి బస్టాండులు, పాతసత్రాల పున:నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంనలుమూలల నుండి వస్తున్న లక్షలాదిమంది భక్తుల సేవకు ఉద్యోగులు పునరంకితంకావాలని ఆయన పిలుపునిచ్చారు. 76వ గణతంత్రదినోత్సవాన ఆదివారం ఉదయం తిరుపతిలోని టిటిడి పరిపాలనభవనం ప్రాంగణంలో ఆయన త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచడం, ఉద్యోగులకు సేవలపై పలు కీలక అంశాలు వెల్లడించారు. దేశవ్యాప్తంగా టిటిడికి అనుబం దంగా ఉన్న ఆలయాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. జాతీయనాయకుల స్ఫూర్తితో టిటిడి ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు మెరుగైన సేవలందించాలని ఇఒ శ్యామలరావు తెలిపారు. టిటిడి నిర్వహణలోని అన్ని ఆలయాల్లో జీయంగార్లు, ఆగమశాస్త్ర నిపుణుల సలహాల మేరకు నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా జరిపిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 4వతేదీ రథసప్తమికి తిరుమలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మహాకుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటుచేసి ఉత్తరాదిభక్తులకు స్వామి వారి సేవలను, దర్శనం కల్పిస్తున్నామన్నారు. భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాలు, లడ్డూల తయారీకి నాణ్యమైన ముడిసరుకులు వినియోగిస్తున్నట్లు చెప్పారు. టిటిడి ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రిలో 40నెలల కాలంలో 3,500 గుండె ఆపరేషన్లు,17 గుండె మార్పిడి చికిత్సలను విజయవంతంగా నిర్వహించగలిగామన్నారు. మరింత ప్రణాళికా బద్ధంగా శ్రీవారిసేవలో మార్పులుతీసుకువచ్చి భక్తులకు చక్కటి ఇతోధిక సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తున్నామని, బ్రహ్మోత్సవాల బహుమానం శాశ్వత ఉద్యోగులకు 15,400 రూపాయలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 7,535 రూపాయలు అందించడం జరిగిందని ఇఒ శ్యామలరావు తెలిపారు.



అంతముందు ఆయన టిటిడి పరేడ్‌గ్రౌండ్‌లో టిటిడి సెక్యూరిటీ సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమా మిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వి.వీరబ్రహ్మం, డిఎల్ఒ వరప్రసాదరావు ,సిఇ సత్యనారాయణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, అదనపు సివిఎస్ఒ శివకుమార్‌రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.



### గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ భారతీయులందరికీ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశం సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజు జనవరి 26 అని అన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మన దేశానికి సమగ్ర దిశానిర్దేశం చేస్తోందని.. రాజ్యాంగ స్ఫూర్తిని శాశ్వతంగా వర్ధిల్లేలా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన దేశ స్వాతంత్ర్యంకోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని రాజ్యాంగాన్ని రచించి మన దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించేందుకు తమ జ్ఞాన సంపదను ధారపోసిన మేధావుల ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి అని అన్నారు.

### హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే విధుల నుంచి తొలగిస్తాం: మంత్రి సవిత



**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** సత్యసాయి జిల్లా సీకే పల్లి బీసీ హాస్టల్ లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ఘటనపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమశాఖాధికారులు భోజనం సదుపాయం కల్పించారు. హెచ్ డబ్ల్యూవోపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మంత్రి సవిత కలెక్టర్ తోనూ. బీసీ సంక్షేమ శాఖాధికారులతోనూ ఫోన్లో మాట్లాడారు. సీకే పల్లి బాలుర హాస్టల్ లో మధ్యాహ్న భోజనం ఎందుకు సమకూర్చలేదని మంత్రి ఆరా తీశారు. హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణి సరికాదని మండిపడ్డారు. తక్షణమే విద్యార్థులకు భోజనం సదుపాయం కల్పించాలని, రాత్రికి కూడా ఎటువంటి లోటూ రానివ్వొద్దని స్పష్టంచేశారు. విద్యార్థులను ఆకలితో బాధపడేలా చేసిన సీకే పల్లి బీసీ బాలుర హాస్టల్ హెచ్ డబ్ల్యూవో నారాయణ స్వామిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఫోన్లో కలెక్టర్ ను మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు భోజనం సదుపాయం కల్పించారు. హెచ్ డబ్ల్యూవోను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ టీఎస్ చేతన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఘటనకు సంబంధించి విచారణ చేపట్టి వివరాలు అందివ్వాలన్నారు. అధికారులపై నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నారని, వారిని కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

### మధ్యాహ్న భోజనంపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** సత్యసాయి జిల్లా సికేపల్లి వసతి గృహంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌తో సీఎం చంద్రబాబు మాట్లాడారు. వసతి గృహంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వార్డెన్, సంబంధిత ఉద్యోగులు వండకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం తెలిసిన వెంటనే విద్యార్థులకు భోజనం సమకూర్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేసి నిర్లక్ష్యం వహించిన అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తక్షణమే విద్యార్థులకు భోజనం సదుపాయం కల్పించాలని, రాత్రికి కూడా ఎలాంటి లోటూ రానివ్వొద్దని స్పష్టం చేశారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలి : సిఎస్ విజయానంద్



రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం గౌరవ వందనం స్వీకరిస్తున్న సిఎస్ విజయానంద్

**సచివాలయం,జనవరి 26,ప్రభాతవార్త:** సమాజంలోని ప్రతి ఒక్కరూ మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని అప్పుడే రాజ్యాంగ నిర్మాతల కలలు సాకారం అవుతాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు.76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాక్ వద్ద జరిగిన కార్యక్రమంలోఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని జాతిపిత మహాత్మాగాంధీ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి,మువ్వన్నెల జాతీయజెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనదని నాటి రాజ్యాంగ నిర్మాత ఎంతో ముందుచూపుతో దేశంలోని పౌరులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు ఆర్థిక అసమానతలను తొలగించేందుకు అన్ని అంశాలను పొందుపర్చి ఒక గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించారని గుర్తు చేశారు.వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర 2047నాటికి రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా చేసేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున ప్రణాళికలు అమలు చేస్తుందని ఆయా లక్ష్యాల సాధనకు ప్రభుత్వ యంత్రాంగమంతా కృషిచేయాల్సిన అవసరం ఉందని సిఎస్ విజయానంద్ స్పష్టంచేశారు. ప్రతి ఉద్యోగి,అధికారి చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను అరువ్హైన ప్రతి పేదవారికి సక్రమంగా చేరే విధంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలోసాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్య దర్శి ముకేష్‌కుమార్ మీనా, అదనపు కార్యదర్శి కాళీకుమార్,సిఎస్ఓ మల్లికార్జున,పలువురు సచి వాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలు అందరికీ అందాలి

## రాష్ట్ర శాసనమండలి అధ్యక్షుడు కొయ్యే మోషేన్ రాజు

**సచివాలయం, జనవరి 26,ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందినప్పుడే సమాజంలోని అసమానతలు పూర్తిగా తొలగుతాయని రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్‌రాజు అన్నారు.76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ భవనం ప్రాంగణంతో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రపంచంలోనే మన భారత రాజ్యాంగం ఒకఉత్తమ రాజ్యాంగంగా నిలిచిందంటే అందుకు కారణం మన రాజ్యాంగ నిర్మాతలు ఎంతో ముందు చూపుతో అన్నిఅంశాలను పరిగణనలోనికి తీసుకొని గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించడమేనని చైర్మన్ మోషేన్ రాజు పేర్కొన్నారు. ఆనాడు దేశానికి స్వాతంత్రాన్ని సాధించేందుకు అనేకమంది వారి ప్రాణాలను ఫణంగాపెట్టారని వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరువరాదని హితవు పలికారు. ప్రజలకు కల్పించిన హక్కుల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్నకుమార్, ఉపకార్యదర్శులు రాజ్‌కుమార్, సుబ్బారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైల్వేలో ఘనంగా గణతంత్ర వేడుకలు



రైల్వేలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పతాకావిష్కరణ గావించిన డిఆర్ఎం గుప్తా

**గుంతకల్లు రైల్వే,జనవరి 26,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలో ఘనంగా జరిగాయి. స్థానిక రైల్వే క్రీడా మైదానంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి రైల్వేరక్షక దళం,రైల్వే పాఠశాల విద్యార్థులు, భారత స్కౌట్,గైడ్స్ సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కార్మికులకు పంపిన సందేశాన్ని,డివిజన్ సాధిస్తున్న ప్రగతిని వివరించారు. సమావేశంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,సీనియర్ డిఎస్‌సి మురళీకృష్ణ, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు క్యాప్రియల్ అరోరా,శ్రావణ్ కుమార్, రామక్రిష్ణ, శ్రీనివాస్, వీరయ్య, యల్లయ్య, సుదర్శన్‌రెడ్డి, రామిరెడ్డి,ఎంకె నగార్, మంగాచార్యులు, చంద్రశేఖర్, సూర్యనారాయణ, మధుసూదనరావు, సీనియర్ సబార్డినేట్లు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రైల్వే ఎస్‌పి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వే ఎస్‌పి రాహుల్ మీనా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిఎస్ఆర్‌పి హర్షిత,ఐఆర్‌పిలు బివి నాగేష్‌బాబు,బివి రమణ,చిన్నరాయుడు తదితరులున్నారు.రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్యాలయంలోడివిజనల్ కార్యదర్శి ప్రభాకర్,మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో డిఎస్ విజయ్‌కుమార్, ఎస్‌సి,ఎస్‌టి కార్యాలయంలో అధ్యక్షులు సాయిబాబా,డిఆర్ఎం కార్యాలయం,డివిజనల్ రైల్వే ఆసుపత్రి,డీజిల్ షెడ్,రైల్వే కోర్టు,స్టేషన్‌లతో పాటు రైల్వేలో వివిధ విభాగలకు చెందిన డిపో కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

## రాజ్యాంగం స్ఫూర్తికి విఘాతం కలుగకుండా న్యాయ వ్యవస్థ కోగార్డియన్‌గా పని చేస్తుంది

### గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆవరణలో 76వ భారత గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సభికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలుకు ఎటువంటి విఘాతం కలుగకుండా న్యాయ వ్యవస్థ కో గార్డియన్ లా పనిచేస్తున్నదన్నారు. అటువంటి వ్యవస్థలో పనిచేసే న్యాయమూర్తులు, న్యాయవాదులు ఎంతో బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ కోర్టు గదులకే పరిమితం కాకుండా గ్రౌండ్ రియాలటీలను అర్థం చేసుకుని దానికి తగ్గట్టుగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రాష్ట్ర న్యాయవాదల మండలి అధ్యక్షుడు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజా స్వామ్య వ్యవస్థ మనుగడ సాగించడంలో న్యాయ వ్యవస్థ కీలక భూమి పోషిస్తున్నదన్నారు. హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి సంరక్షకుల బాధ్యత న్యాయవాదులపై ఉందన్నారు.

ఈ గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పలువురు న్యాయమూర్తులు డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాప్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ శ్రీనివాస శివరాం. పలువురు రిజిస్ట్రార్లు బార్ అసోసియేషన్ బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో జిల్లాను నం.1గా నిలుపుదాం..

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యున్నత ప్రజాస్వామ్యం, గణతంత్ర దినోత్సవం స్ఫూర్తితో స్వర్ణాంధ్ర 2047 ఆశయాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో జిల్లా ప్రగతికి ఐక్యతతో టీమ్ ఎన్టీఆర్‌గా సమష్టిగా కృషిచేద్దామంటూ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఆదివారం 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విజయవాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ. అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహాంతో పాటు విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి రైరల్ జోన్ డీసీపీ కేంఎ మహేశ్వరరాజు తదితరులతో కలసి పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పది సూత్రాల వృద్ధి సోపానాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన విజన్ డాక్యుమెంట్‌లోని లక్ష్యాల సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన, సంకల్పం చెప్పుకోవాల్సిన అవసరముందున్నారు. పేదరిక నిర్మూలన ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి ఇంటింటికి నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ శక్తి-ఇంధనాల వ్యయ నియంత్రణ అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానలతో స్వచ్ఛాంధ్ర అన్ని దశల్లో సమగ్ర సాంకేతికత మార్గదర్శక సూత్రాల స్ఫూర్తిగా పనిచేయాలని సూచించారు. అన్ని రంగాల్లోనే జిల్లాను నెం.1గా నిలిపేందుకు కృషిచేద్దామని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు సిబ్బంది, వ్యక్తి గతంగా బృందంగా సామాజిక సేవలో భాగ స్వాములవుతున్న విశిష్ట వ్యక్తులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. రెవెన్యూ పోలీస్, వైద్య ఆరోగ్యం, మునిసిపల్ వ్యవసాయం పరిశ్రమలు ఇలా వివిధ శాఖల అధికారలుతో పాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మొత్తం 517 మందికి కలెక్టర్ లక్ష్మీశ ప్రశంసా పత్రాలు అందజేశారు.విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ తిరువూరు ఆర్‌డీవో కె.మాధురిప్రశంసా పత్రాలు అందుకున్నారు.

# తిరుమల సమాచారం



## పాలకడలిలో సప్తగిరులు

రాత్రివేళ మారిన వాతావరణం..వేకువజామున మంచులాగా కురుస్తున్న పొగమంచుతో తెల్లని వెండిమబ్బుల్లో సప్తగిరులు పూర్తిగా మునిగిపోయాయన్నట్లు కమ్మేసింది. మేఘాలు దివినుండి భువికి దిగాయన్నట్లు ఆదివారం ఉదయం అపూరూపకమనీయ దృశ్యం తిరుమల రెండవ ఘాట్ నుండి శేషాచలంకొండలపై పొగమంచుతో హిమగిరుల సుందరం కనువిందుచేసింది.

ఫొటో: టి.శ్రీనివాసులు-తిరుమల,ప్రభాతవార్త

## ఒకరోజు బ్రహ్మోత్సవానికి ముస్తాబవుతున్న తిరుమల

### సామాన్యభక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు



**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** మాఘ మాస సప్తమితిధి ఫిబ్రవరి 4వతేదీ మంగళ వారం ఒకరోజు బ్రహ్మోత్సవంగా ఏడుకొండలపై జరిగే రథసప్తమి పర్వదినానికి తిరుమల ముస్తాబవుతోంది. ఒకేరోజు ఉదయం నుండి రాత్రి వరకు వరుసగా ఏడు వాహనాలపై ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి దర్శనం ఇవ్వనున్నారు. ఈ మినీ బ్రహ్మోత్సవానికి సామాన్యభక్తుల కోసం టిటిడి విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఆలయ పరిసరాల్లోనూ, మాఢవీధుల్లోనూ గ్యాలరీలు, ప్రత్యేక జర్మన్‌షెడ్లు నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. మాఢవీధుల్లో ఫిబ్రవరి 4వతేదీ వేకువజామున నుండి రాత్రివరకు నిరీక్షించే భక్తులకు అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పనపై స్వయంగా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పర్యవేక్షణలో డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, లోకనాథం, భాస్కర్, సిఇ సత్యనారాయణ, విఎస్ ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర పర్యవేక్షణలో భద్రతా పరంగా చర్యలు, ముస్తాబు చేసే పనులు మొదలయ్యాయి. ఆలయం ముందువైపు, మాఢవీధుల్లో వేచివుండే భక్తులకోసం గ్యాలరీలను, జర్మన్ షెడ్లను పూర్తి స్థాయిలో సిద్ధంచేస్తున్నారు. ఆలయ మాఢ వీధుల్లో హారతి ప్రాంతాలు, రంగవల్లులు తీర్చిదిద్దుతున్నారు.

## అభిప్రాయవ్యవస్థతోనే భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం

### సమస్యలను అధిగమించి సంతృప్తికర సేవలు

### గణతంత్ర వేడుకలో టిటిడి అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వ రస్వామి దర్శనం కోసం దేశంనలుమూలల నుండి వస్తున్న భక్తుల నుండి ఎప్పటికప్పుడు మార్పులు,సూచనలపై అభిప్రాయసేకరణ వ్యవస్థ(ఫీడ్‌బ్యాక్‌సిస్టం)ద్వారా అభిప్రాయాలు తీసుకుని చక్కగా సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే మా ధ్యేయమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఉద్ఘాటించారు. స్వామివారి దర్శనాన్ని వీలైనంత త్వరగా చేయించడంతోబాటు వసతి సదుపాయం పారదర్శకంగా కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం తిరుమలలోని గోకులం విశ్రాంతిభవనంలో 76వ గణతంత్రదినోత్సవాన ఆయన జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ మాట్లాడుతూ తిరుమలతిరుపతిదేవస్థానం తిరుమలకు వస్తున్న భక్తులకు వీలైనంత వరకు సంతృప్తికరంగా స్వామివారి దర్శనం చేయించడమే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారన్నారు. శ్రీవారిసేవకుల సహాయంతో అభిప్రాయాలు తీసుకుంటూ మరింతగా భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పిస్తామన్నారు. టిటిడి ఉద్యోగులు సమిష్టికృషితో అంకిత భావంతో పనిచేసి మరింత మెరుగైన సేవలందించాలని ఆయన కోరారు. భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాదాలు, క్యూలైన్ల నిర్వహణ మార్పులు చేపట్టామన్నారు. భక్తులకు మరింత నాణ్యమైన అన్నప్రసాదాలు అందించేందుకు అత్యాధునిక యంత్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలను 6.80 లక్షల మంది భక్తులకు దర్శనం బాగ్యం కల్పించామని, 96శాతంమంది భక్తులు దర్శన ఏర్పాట్లు చాలా బావున్నాయని తెలిపారన్నారు. తిరుమలలో వసతిగదుల కొరతను పరిష్కరించి, మరికొన్ని కాటేజీల్లో మరమ్మతులు త్వరగా పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వెంకయ్యచౌదరి తెలిపారు. ఇటీవల ప్రవేశపెట్టిన ఈ హుండీ విధానం మంచి ఫలితాలు ఇస్తోందన్నారు. అంతకుముందు ఆయన గోకులంలో టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీవిద్యార్థులకు, ఉద్యోగులకు స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, అల్లం సురేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తుల సేవకు పునరంకితంకావాలి

### ఉత్తమసేవలకు ఉద్యోగులకు వెండి డాలర్లు బహూకరణ

**తిరుమల,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ టిటిడిలో వేలాదిమంది ఉద్యోగులు సేవాభావంతో విధులు నిర్వహిస్తున్నారని, భక్తుల సేవకు పునరంకితం కావాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పిలుపునిచ్చారు. ఆదివారం తిరుపతిలోని టిటిడి పరేడ్ మైదానంలో 76వగణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా భక్తుల సేవలో నిరంతరం సేవాభావంతో విధులు నిర్వహిస్తూ మెరుగైన సేవలందించడంలో ముందుంటున్న 36మంది అధికారులు, 267మంది ఉద్యోగులకు 5గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రాలుతో సన్మానించారు. మీ ఉత్తమ సేవలు తోటి ఉద్యోగులకు ఆదర్శమని, భవిష్యత్తులో ప్రతి ఉద్యోగి ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఇఒ, అదనపు ఇఒ సూచించారు. ఈ సందర్భంగా ఎస్వీబిసిలో 7మంది ఉద్యోగులకు కూడా 5గ్రాముల శ్రీవారి వెండిడాలర్లు, ప్రశంసాపత్రం అందజేశారు. వారిసేవలు కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బోర్డుసెల్ డిప్యూటీ ఇఒ ప్రశాంతి, ఏవిఎస్ఒ కళావతి, సివిఎస్ఒ కార్యాలయం సూపరింటెండెంట్ పద్మావతి, ఇఇ నరసింహమూర్తి, తిరుమల డిఇ చంద్రశేఖర్, డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, సిఇ సత్యనారాయణ, జెఇఒ పిఎస్ నటరాజ, ఒంటిమిట్ట ఆలయ డిప్యూటీ ఇఒ నటేశ్‌బాబు,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, తిరుచానూరు పద్మావతి ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్ అందుకున్నారు.



వార్త

జీవితంలో విజయం సాధించడానికి మనిషికి తెలివితేటలు ఉండి అవకాశాలు వచ్చినంత మాత్రాన చాలదు. ఏకాగ్రత, లక్ష్యశుద్ధి అవసరం.

-సి.డబ్ల్యు వెండైట్

# యుద్ధభూమిలో వింత వైరస్!

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర గత మూడేళ్లుగా కొనసాగుతోంది. తాను అధికారంలోకి రాగానే ఉక్రెయిన్ రష్యా యుద్ధం ఆపేస్తానని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటనలపైనే ఇప్పుడు ఉక్రెయిన్ వాసులు ఆశలతో ఉన్నారు. పాశ్చాత్యదేశాలన్నీ పర్యటించి అందరి మద్దతును కూడగట్టుకున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి ఇప్పుడు కొత్త సమస్య వచ్చిపడింది. కొత్తతరహా బ్యాక్టీరియా బాధిస్తోంది. సాధారణంగా వాడే యాంటిబయాటిక్స్ వారికి పని చేయడంలేదు. కొంతమంది బతుకుతామన్న ఆశలు వదులుకున్నారు. వీటన్నింటినీ పరికిస్తే రష్యా యుద్ధతంత్రంలో ఇదొక భాగమా అనిపిస్తోంది. యుద్ధతంత్రాలను గమనిస్తే పౌరజీవన ప్రాంతాలపై దాడులు చేసేముందు సరైన హెచ్చరికలు చేయాలి. ప్రస్తుతం రష్యా చేస్తున్న దాడుల్లో హెచ్చరికలు లేనివే ఎక్కువ ఉన్నాయి. దీనికితోడు ఆయుధాలతోపాటు రసాయన దాడులతోకూడా ప్రత్యర్థులను మట్టుబెట్టే తంత్రాన్ని పుతిన్ అమలు చేస్తాడన్నది తెలిసిందే. ప్రస్తుతం రష్యాదాడుల్లో గాయపడిన ఉక్రెయిన్‌వాసులను 'యాంటీమైక్రోబ యాల్ రెసిస్టెన్స్' అనేవింత ఇన్‌ఫెక్షన్ సోకుతోంది. సాధారణంగా వాడే యాంటిబయాటిక్స్‌తో పాటు అత్యంత శక్తివంతమైన విదేశీ యాంటిబయాటిక్స్‌ను దిగుమతి చేసుకుని మరీ వినియోగిస్తున్నప్పటికీ అతి కొద్దిమంది మాత్రమే బతికి బట్టకడుతున్నా వారి శేష జీవితాలు అనుమానమేనని ఉక్రెయిన్ వైద్యనిపుణులే చెపుతున్నారు. యుద్ధగాయాలకు చికిత్స అందించే అనేక క్లినిక్‌లలో ఈఎంఆర్‌కేసులే ఎక్కువ ఉన్నాయి. వాస్తవానికి ఈ ఎంఆర్ ఇన్‌ఫెక్షన్‌తో రెండేళ్ల గణాంకాలు చూస్తే ప్రపంచంలో మొత్తం 14లక్షలమంది చనిపోయా రు. గతఏడాది బ్రిటన్‌లో యాంటిబయాటిక్ రెసిస్టెంట్ ఇన్ఫెక్షన్లు 67వేలవరకూ నమోదయ్యాయి. ఉక్రెయిన్‌లో మాత్రం కేవలం రష్యా దండయాత్రలో వినియోగించిన ఆయుధాల కారణంగానే ఈ వింత బ్యాక్టీరియా కేసులు అనూహ్యంగా పెరుగుతున్నట్లు తేలింది. ఆ చిన్న దేశంలో యాంటిబయాటిక్స్‌ను కూడా తట్టుకుని వ్యాప్తిచెందే వైరస్‌లు ఉత్పత్తి అవుతున్నాయంటే ఆదేశానికి ప్రపంచ దేశాల వైద్యసాయం అనివార్యం అనిపిస్తోంది. అందుబాటులో ఉన్న వైద్యవిధానాలతో చేస్తున్నప్పటికీ రష్యా యుద్ధతంత్రంలో ఈ రసాయన ఆయుధ వినియోగం మరింత పెరిగితే ఉక్రెయిన్ మొత్తం మరుభూమిగా మారుతుందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ఇప్పటికే లక్షలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఆయుధస్థావరాల పైనా దాడులు జరుగుతుంటే లక్షలాది మంది పొరుగుననే ఉన్న చిన్నదేశాలకు వలసపోయారు. శరణార్థులుగా కొనసాగుతున్నారు. ఈక్రమంలో ఉక్రెయిన్‌ను ఈ ఎంఆర్ ఇన్ఫెక్షన్లు మరింత కలవరపాటుకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే యుద్ధప్రభావంతో అనేక ఇన్ఫెక్షన్ల బారినపడి ఆసుపత్రులకు వస్తున్నవారు లక్షల్లో ఉన్నారు. కొందరు యుద్ధభూమి నుంచి వెళ్లిపోతుంటే మరికొందరు ఉక్రెయి న్ దేశపరిరక్షణకు యువత రావాలన్న పిలుపుపై వచ్చి స్వచ్ఛందంగా చేరుతున్నారు. అలాంటి వారితోపాటు గత మూడేళ్లుగా యుద్ధభూమిలో ఉన్నవారికి ఈ ఎంఆర్ బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు సోకుతున్నాయి. సాధారణ యాంటి బయాటిక్స్ కూడా పనిచేయని ఈ ఇన్ఫెక్షన్ కొనసాగుతూనే మరోపక్క సెప్సిస్ వంటివి కూడా సోకుతున్నట్లు ఉక్రెయిన్ రోగులకు చికిత్స చేస్తున్న వైద్యులు చెపుతున్నారు. అటు ఆర్థికపరంగాను, మానవ వనరులపరంగాను, మౌలిక వనరులపరంగాను అపార నష్టం చవిచూసిన ఈ ఉక్రెయిన్‌ను ఆరోగ్యపరంగా కూడా ఈ వింత వైరస్‌లు, ఇన్ఫెక్షన్లు బాధిస్తున్నాయి. యుద్ధం లేదా సైనికచర్య అంటూ ప్రారంభిస్తే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తనవద్ద ఉన్న అన్ని అస్త్రశస్త్రాలను వినియోగిస్తాడన్నది ప్రపంచ దేశాలకు తెలియనిదికాదు. ఈ క్రమంలోనే తనకు వ్యతిరేకంగా పనిచేసిన వారిని మట్టుబెట్టడంలో పుతిన్ అందెవేసిన చేయి. విదేశాల్లో ఉన్నవారినిసైతం రసాయన ప్రయోగంతో సులువుగా మట్టు బెట్టే కుతంత్రాలను అమలు చేస్తాడు. ఈ ఆరోగ్య విపత్తు నుంచి ఉక్రెయిన్‌ను రక్షించకపోతే ప్రపంచ చిత్రపటంలో ఉక్రెయిన్ కనుమరుగయ్యే ప్రమాదం సమీపంలోనే ఉంది. ప్రపంచఆరోగ్యసంస్థ, ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికలు తక్షణమే యుద్ధవిరమణకు కార్యాచరణ ప్రారంభించాలి. నిత్యజీవనమే గగనంగా మారుతున్న ఉక్రెయిన్‌కు అటు పాశ్చాత్య దేశాలన్నీ బాసటగానిలవాలి. ఆర్థికంగాను, వనరులు, నిత్యా వసరాల సరఫరాపరంగా ఆదుకోకపోతే ఆకలిచావులతో పాటు వైరస్‌లు చుట్టుముట్టి ఇక ఉక్రెయిన్ కనుమరుగ య్యే ముప్పుతప్పదన్న హెచ్చరికలను అగ్రరాజ్యాలపెద్దలు వెంటనే పరిగణనలోనికి తీసుకోవాలి. అటు నాటోకూటమితోపాటు అభివృద్ధిచెందిన దేశాలు యుద్ధసాయంతోపాటు యుద్ధనివారణకు సైతం రష్యాపై ఒత్తిడి పెంచకపోతే ఈ బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల ముప్పు ఇరుగు పొరుగు దేశాలకు సైతం విస్తరించక మానదు. అప్పుడు, ఇపుడున్న వైరస్‌లకు తోడు ప్రపంచదేశాలకు ఈ కొత్త ఎంఆర్ ఇన్ఫెక్షన్‌ను మనమే అందించినవారం అవుతాం. ఇప్పటివరకూకరోనా, హెచ్ఎంపివి, బర్డ్‌ఫ్లూ వైరస్‌లను ఎదుర్కొంటున్న ప్రపంచం తక్షణ కార్యాచరణకు దిగకపోతే ఈ కొత్త యాంటీ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లపేరిట కొత్త వైరస్ ప్రపంచదేశాలను ముఖ్యంగా యూరోపియన్ దేశాలను చుట్టుముట్టే ప్రమాదం లేకపోలేదు. ఈతరుణంలో యుద్ధాన్ని విరమింప చేస్తానని ఎన్నికల్లో ప్రకటించిన అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఈబృహత్తర బాధ్యతను తన భుజాలపై వేసుకోకుంటే ఉక్రెయిన్ మానవాళికి ఎంఆర్ ముప్పు మరో మహమ్మారి అవుతుందని భావించక తప్పదు.

జీవితం అంతకంతకూ తన్మయత్వం నొందించే సాహసకార్యంలా కనిపిస్తుంటుంది. అందులో మనం నేర్చుకోవలసింది, చేయవలసింది ఎంతో ఉంది.



నెహ్రూ

డబ్బులేని వారిని చట్టం శాసిస్తుంది. చట్టాన్ని ధనవంతులు శాసిస్తారు.



గోల్డ్‌స్మిత్

# ఆకాశం ప్రమాదాలకు నిలయం కాకూడదు

**సరైన శిక్షణ లేకుండా అవసరాలకు పైలట్ల సంఖ్య పెంచి వినియోగించుకోవడం మొదలుపెట్టే సాంకేతిక పొరపాట్లతో పాటు అనుభవరాహిత్యం వల్ల ఎక్కువ తప్పిదాలు జరిగే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దేశాల మధ్య ముఖ్యంగా సరిహద్దు దేశాలమధ్య విభేదాలు చీటికి మాటికి తలెత్తుతున్న నేపథ్యంలో ప్రమాదాలు నివారించడానికి ముందు జాగ్రత్త చర్యలతోపాటు సరైన శిక్షణ సంబంధిత చోదకులకు చాలా అవసరం. ప్రభుత్వాలు ఇందుకు సంబంధించిన విషయాలపై తక్షణం స్పందించటమే కాకుండా అవ గాహనతో కూడిన చర్యలు తలపెట్టిన నాడు చాలా వరకు మనుషుల తప్పిదాలవల్ల సంభవించే ప్రమాదాలు నివారించవచ్చు.**



రావులపాటి సీతారాంరావు

విమానాలు ఆకాశంలో పిట్టల్లా రాలిపోతున్నాయి. విమానయానం సుఖం అని అనుకుంటున్నవారు కూడా విమానాల ప్రమాదాల గురించి పెద్దగా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది.! ఇన్ని విమానాశ్రయాలు పెంచుతున్నాం అంటూ విమానాల సంఖ్య, రవాణా పెంపుదలకు సంబంధించిన సమస్త వివరాలు ఇచ్చే అన్ని దేశాల ప్రభుత్వాలు ఇంత ముఖ్యమైన విషయంలో విమానాల్లో ప్రయాణించే వారితోపాటు సమాజానికి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, ప్రమాదాల కారణాల గురించి, తెలియచెప్పకపోవడం ప్రభుత్వాలు, విమాన సంస్థలూ, తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని అనుకోకతప్పదు. వివిధ దేశాల మిలటరీల తగాదాలకు తోడు మిలిటెంట్లు, తీవ్రవాదులు సృష్టించే అనుకోని సంఘటనలూ, వాటితోపాటు కారణాలు అర్థంకాని రీతిలో టేకాఫ్ సమయంలో, ల్యాండింగ్ సమయంలో జరిగే ప్రమాదాలు, విమానాల రక్షణ సంబంధిత విషయాలు ఆలోచించేవారికి వణుకు పుట్టిస్తున్నాయి. గతంలో ఒక విమాన ప్రమాదం అందులో ప్రయాణీకులు ఉన్న విమానానికి ఏదైనా ఆపద సంభవిస్తే ప్రపంచమంతటా అదొక పెద్ద సెన్సేషనల్ న్యూస్ అయ్యేది. తక్షణ నివారణ చర్యలతోపాటు అలాంటి ప్రమాదం ఎలా సంభవించి ఉండవచ్చు అన్న విషయం మీద కూలంకషంగా విచారణలు జరిగేవి. ప్రజలకు స్పష్టంగా కారణాలు తెలిసేవి. విమానయానం మీద విశ్వాసం పెరిగేది. మరొక రవాణా సౌకర్యంకల్పిస్తున్న రహదారులు కూడా యమగుండాలుగా మారిపోతున్నాయి. ఇదివరకు ఎప్పుడో ఒకప్పుడు రోడ్డు ప్రమాదం జరిగేది. బస్సు అదుపు తప్పి పక్కనే ఉన్న నదిలో ఎత్తుమీద నుంచి పడిపోవడంతో పదిమంది ప్రాణాలు వదిలారు అన్న వార్త పత్రికల్లో చదవగానే దాదాపు ఆ చుట్టుపక్కల ఉన్నగ్రామాల ప్రజలు తండోపతండాలుగా ఆ ప్రమాద స్థలం వీక్షించటమే కాకుండా అనేక విశ్లేషణలు అందించడంతోపాటు ప్రమాదంలో చిక్కుకున్న కుటుంబాలవారికి నాలుగు ఓదార్పుమాటలు చెప్పి, అందులో డబ్బులేని వారికి తృణమో పణమోఅందించి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలగురించి ప్రభుత్వ పెద్దలతో చర్చించి తగు రీతిలో నివారణ చర్యలు తీసుకొనేవారు. ప్రభుత్వాలు కదిలివచ్చి ప్రతిదానికీ సహాయపడాలన్న ఆలోచన అప్పటికి రాజకీయ స్వార్థం ఉండకపోవడం వల్ల కలగకపోయి ఉండవచ్చు. ఆకాశంలో ప్రయాణం, రహదారుల మీద ప్రయాణం, నీళ్లలో ప్రయాణం అన్ని ప్రయాణాలూ ప్రమాద భరితంగా మారాయి. చేరాల్సినచోటుకుచేరకుండా, స్వర్గమో నరకమో తెలియని స్థలానికి, అకస్మాత్తుగా ప్రయాణించడం ఆపే బాధ్యత ప్రభుత్వాలూ, సంబంధిత అధికారులూ ప్రజలూ సక్రమరీతిలో ఎందుకు తీసుకోలేకపోతున్నారు? యాక్సిడెంటల్ ప్రమాదాలు ఎక్కడ జరిగినా అనుకోని రీతిలో, మనుషుల ప్రమేయం లేని రీతిలో ప్రమేయంతోనో దెబ్బకు దెబ్బ తీయడానికో గగన సీమలో ఆధిపత్యం సంపాదించుకోవడానికి జరిగే ఈ విమానాల విధ్వంసం వల్ల ఘోర ప్రాణనష్టం కలిగించే ఎంతపెద్ద దేశానినైనా మానవాళి క్షమించకూడదు. సాంకేతిక తప్పుల వల్లనో అలాంటి కారణాల వల్లనో జరిగే నష్టాలకు సంఘటనలకు, మాత్రమే ఈ విశ్లేషణ పరిమితమవటం సమంజసం. ఆకాశంలోని విధ్వంసకాండ ఈ మధ్య పెరుగుతుండటంవల్ల తగుస్థాయిలో ఇలాంటి సంఘటనలు అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతగానో ఏర్పడింది. 1983 సెప్టెంబర్ ఒకటి నాడు కొరియన్ ఎయిర్‌లైన్స్ జెట్ ఫ్లయిట్ 007ను పేల్చివేయడం, గడిచిన సంవత్సరాలలో జరిగిన ప్రముఖ దుర్ఘటనగా లెక్కేసుకుంటే ఆ తర్వాత కాలంలో ఎన్నో జరగటంఅత్యంత దారుణంగా భావించక తప్పదు. ఆధునిక విజ్ఞానం ధ్వంస రచనకు ఉపయోగపడటం ఘోరమైన పాపంగా పరిగణించి ప్రపంచ దేశాలు తగు విధమైన శిక్షలతోబాటు ఇలాంటి దుర్ఘటనను కట్టడి చేసినప్పుడే భవిష్యత్తు బాగుంటుంది.



ఈ దుర్ఘటనలో 246 మంది ప్రయాణికులతోపాటు 23 మంది క్రూ మెంబర్స్ మరణించారు. న్యూయార్క్ నుంచి సియోల్‌కు ప్రయాణిస్తున్న ఈ విమానాన్ని రష్యన్ ఎయిర్ ఫోర్స్ సుఖోయ్‌ఫైటర్‌ప్లేన్, కొరియన్ విమానం నావిగేషన్ ఎర్రర్ వల్ల ఫ్లైట్‌పాత్ తప్పటంతో కూల్చేసింది. మరింత దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఈ కూల్చివేయబడ్డ విమానంలో హన్స్ ఎప్రామ్ సన్-యాబ్ కూతురుఉండటం, హాన్స్ విమానప్రమాదాల్లో చనిపోయేవారి కోసం ఒక సంస్థను నిర్మించిన వితరణ శీలి కాప్టన్ ఎ రంగనాథన్ అనే పైలట్ ఇన్‌స్ట్రక్టర్ ఈ విషయాలన్ని ఒక ప్రముఖ దినపత్రికలో రాసిన వ్యాసం వల్ల తెలియని విషయాలు చాలా తెలిసాయి. 1988 జులై 3న ఇరాన్ విమానాన్ని (ఫ్లైట్655)ను యు.యస్ నావీ వార్‌షిప్ కూల్చేసింది. 290 మంది ఈ దుర్ఘటనలో చనిపోయారు. పొరపాటున నేవీ మిసైల్ ఈ విమానాన్ని ఫైటర్ ప్లేన్‌గా భావించి కూల్చేసింది. ఇలాంటి పొరపాట్లు, గ్రహపాటు వల్ల ఎన్నో జరిగినా, ఇక ముందు పొరపాట్లకు 'సారీ' చెప్పటంతో సర్దేయకుండా నిర్దిష్టమైన చర్యలు తలపెట్టినప్పుడే యాక్సిడెంటల్‌గా జరిగే విమాన ప్రమాదాలతోపాటు ఇలాంటి సాంకేతిక తప్పుల వల్ల జరిగే ప్రమాదాలు కూడా అనవసరంగా పెరిగే ప్రమాదం ఉంది. గుర్తింపు లోపాల వల్ల ఇలాంటి ప్రమాదాలు జరగడం ఈ ఆధునిక యుగంలో అందునా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆయుధంగా మారిందని ఉబ్బితబ్బిబ్బు అవుతున్న దేశాలకు ఎంతటి ఘోరమైన అవమానంగా భావించాలి? ట్రాక్ డీవియేషన్, వాతావరణ మార్పుల వల్లనో, నావిగేషన్ సిగ్నల్స్ అందనప్పుడో పొరపాట్లు జరిగినప్పుడు నిర్దిష్టమైన నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు 2017, ఫిబ్రవరి 16 నాడు ఇండియన్ జెట్ ఎర్‌వేస్ ఫ్లైట్ 330 మంది ప్రయాణీకులతో, 15 మంది కూమెంబర్లతో ముంబాయి నుంచి లండన్‌కు వెళ్తున్నది. 36వేల ఫీట్ ఎత్తుపై ఫ్లైట్ ఇన్‌ఫర్‌మేషన్ ప్రాంతాల మీదుగా, రేడియోకాంటాక్ట్ మెయిన్‌టైన్ చేయకుండా ఎగురుతున్నప్పుడు ట్రాక్ నుంచి డీవియేట్ కానప్పటికిని, జర్మన్ ఎయిర్‌స్పేస్ అవటం వల్ల యూర్ ఫైటర్స్‌ను ఇంటర్ సెప్ట్ చేయడానికి డిప్లాయ్ చేయడంతో జెట్ ఎయిర్‌వేస్ ఫ్లైట్ పొరపాటు గ్రహించి వెంటనే ఎమర్జెన్సీ ఫ్రీక్వెన్సీ ద్వారా జర్మన్ కాల్స్‌కు స్పందించింది. దాంతో పెద్ద ప్రమాదం తప్పింది. నిర్దిష్టమైన ట్రయినింగ్ ప్రోగ్రామ్స్ మనదేశం ఈ ఫీల్డ్‌లో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనాఉంది. సిగ్నల్స్ జామ్‌అయితే ఏం చేయాలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ఉన్నాయి. వాటిని శిక్షణ ద్వారా నిరంతరం పైలట్లనూ, క్రూనూ తీర్చిదిద్దటం వల్ల అనవసరపు తప్పిదాలు, నావిగేషన్ పొరపాట్లు జరిగినా బయటపడేందుకు మార్గాలు తెలుసుకున్న వారవుతారు. ఆ విధంగా ప్రమాదాలను నివారించే అవకాశాలుపెరుగుతాయి. సరైన శిక్షణ లేకుండా అవసరాలకు పైలట్ల సంఖ్య పెంచి వినియోగించుకోవడం మొదలుపెడితే సాంకేతిక పొరపాట్లతో పాటు అనుభవరాహిత్యం వల్ల ఎక్కువ తప్పిదాలు జరిగే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దేశాల మధ్య ముఖ్యంగా సరిహద్దు దేశాలమధ్య విభేదాలు చీటికి మాటికి తలెత్తుతున్న నేపథ్యంలో ప్రమాదాలు నివారించడానికి ముందు జాగ్రత్త చర్యలతోపాటు సరైన శిక్షణ సంబంధిత చోదకులకు చాలా అవసరం. ప్రభుత్వాలు ఇందుకు సంబంధించిన విషయాలపై తక్షణం స్పందించటమే కాకుండా అవగాహనతో కూడిన చర్యలు తలపెట్టిన నాడు చాలా వరకు మనుషుల తప్పిదాలవల్ల సంభవించే ప్రమాదాలు నివారించవచ్చు. ఆకాశంలో అలావుంటే, రోడ్లమీద పరిస్థితులు రోజురోజుకూ ఘోరంగా దిగజారుతున్నాయి. రోడ్డు ప్రయాణం సుఖవంతంగా మార్చాలంటే రహదార్లు తక్షణం పద్ధతి ప్రకారం బాగు చేయక తప్పదు. కనీసం రోడ్ల మీద గతుకులను అయినా పూడ్చివేసి వాహనాలు తిరిగే రీతిలో సిద్ధపర్చకపోతే యమపురికి సిమెంట్ రోడ్డువేసినట్లుగానే భావించక తప్పదు. రోడ్డుకు సంబంధించిన రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ స్వయంగా పాటించాల్సిన నిబంధనలను పక్కకు పెట్టిప్రభుత్వాలనూ ట్రాఫిక్ పోలీసులనూ మాటిమాటికీ తప్పుపడితే ప్రయోజనం ఏముంది? నష్టం రోడ్డును ఉపయోగించే ప్రజలకు తప్పు! రోడ్ల మీద జరిగే ప్రమాదాల నివారణ గురించి ఎన్నో సూచనలూ, సలహాలూ, (సంబంధించిన సాహిత్యం పంచిపెట్టడం లాంటివి)ఎన్నోఅనుభవపూర్వకంగా పొందుతున్నాం. కానీ 'రోడ్ సెన్స్'ను ఏర్పరుచుకొని ఆచరణలో పెట్టడానికి మాత్రంసిద్ధపడటం లేదు. ఇతరదేశాలు ఎంతో ముందున్నాయి. ట్రాఫిక్ సెన్స్ పాటించడంతో అని చెప్పుకొని సంతోషపడుతున్నాం కానీ మనం ఈ విషయంలో వెనుకబడి ఎంతో నష్టపడుతున్నాం అని గ్రహించలేకపోతున్నాం. ప్రగతి ఈ విషయంలోనైనా సాధించే ప్రయత్నంలో ఉందాం. ●

# దశాబ్దపు నుంచి నీతి ఆయోగ్ పాత్ర ఏమిటి?

డాక్టర్. పిఎస్. చారి

నీతి ఆయోగ్ అనేది భారతప్రభుత్వం ప్రధాన విధానం. 65 సంవత్సరాల వారసత్వాన్ని కలిగి ఉన్న ప్రణాళికా సంఘం స్థానంలో నీతిఆయోగ్ భర్తీ చేయబడింది. దేశం ఆర్థికవృద్ధికి ఊతమిస్తుందని భావిస్తున్న ప్రధాన విధాన రూపకల్పన సంస్థ. ఇది భారతదేశం ప్రపంచంలోనే ప్రధాన ఆర్థికవ్యవస్థగా ఎదగడానికి సహాయపడుతుంది. ప్రజలు తమ భాగస్వామ్యం ద్వారా పరిపాలనలో అభివృద్ధితోపాటు, కార్యక్రమాల అమలుకోసం సాంకేతికతను మెరుగుపరచడం, సామర్థ్యాన్ని పెంపొందించడం, సంభావ్యతను బలోపేతం చేయడానికి అవసరమైన వనరుల గుర్తింపుతోసహా కార్యక్రమాల అమలును సమర్థవంతంగా పరీక్షించడం, అంచనా వేయడం, జాతీయ అభివృద్ధి ఎజెండా లక్ష్యాల అమలుకు అవసరమైన ఇతర కార్యకలాపాలను చేపడుతుంది. నీతి ఆయోగ్‌లో భారతప్రధాని చైర్‌పర్సన్. పాలకమండలిలో అన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులు భారతదేశంలోని కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు ఉంటారు. ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలను ప్రభావితం చేసేనిర్దిష్ట సమస్యలు అవకాశాలను పరిష్కరించడానికి ప్రాంతీయ కౌన్సిల్‌లు సృష్టించబడతాయి. ఇవి నిర్ణీతకాలానికి ఏర్పాటు చేయబడతాయి. ఇందులో రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు ఉంటారు. నీతి ఆయోగ్ సమర్థవంతమైన పాలన ఏడుస్తంభాలైన ప్రజల అనుకూల, అనుకూల కార్యాచరణ, ప్రజల భాగస్వామ్యం, సాధికారత, అందరినీ చేర్చడం, సమానత్వం, పారదర్శకత మొదలైనవిపై ఆధారపడి ఉంటుంది. నీతిఆయోగ్ ప్రచురించిన పత్రాలు మొదటిది 15సంవత్సరాల విజన్, ఇదిరాబోయే 15సంవత్సరాలలో దేశంమొత్తం లక్ష్యాలను కలిగి ఉంటుంది. రెండవది 7సంవత్సరాల 'వ్యూహం', ఇది ఆ లక్ష్యాలు లక్ష్యాలను రెండుభాగాలుగా విభజిస్తూ వచ్చే ఏడు సంవత్సరాల అభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను నిర్దేశిస్తుంది. థర్డ్ అండ్ ఫైనల్ అనేది 'మూడుసంవత్సరాల యాక్షన్ ఎజెండా', ఇదిరాబోయే మూడుసంవత్సరాల కాలవ్యవధిలో సాధించాల్సిన పనులు లక్ష్యాలను తెలియజేస్తుంది, వ్యూహాన్ని మరింతగా రెండు భాగాలుగా విభజిస్తుంది. నీతిఆయోగ్ భారతదేశంలో ప్రణాళిక ప్రాథమిక స్వభావాన్ని మార్చింది. పాలసీ మేకింగ్‌లో మార్పు, కొత్తఆవిష్కరణలు, వ్యూహాత్మక కార్యక్రమాలు, వివిధ విభాగాల మధ్య సమన్వయం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, డిజిటలైజేషన్, ఆరోగ్యం, విద్య నీటి నిర్వహణలో రాష్ట్రాల పనితీరును కొలిచే సూచీలు, సాంకేతిక నిపుణుల జోక్యం మొదలైనవి నిర్దేశిస్తుంది. ఇది ప్రణాళిక ప్రక్రియలో రాష్ట్రాల ప్రమేయాన్ని పెంచింది. ఉదా: కేంద్రప్రాయోజిత పథకాలు, స్వచ్ఛభారత్ స్కిల్ డెవలప్‌మెంట్‌ల పునరుద్ధరణపై ముఖ్యమంత్రుల మూడు ఉప సమూహం హోస్ట్ చేయబడింది. దేశవృద్ధికి దోహద పడే కార్యక్రమాలను సంభావితం చేయడంలో నీతి ఆయోగ్ ముందంజలో ఉంది. ఉదా: డిజిటల్ చెల్లింపు కోసం రోడ్ మ్యాప్, సుస్థిరఅభివృద్ధి లక్ష్యాల అమలు పర్యవేక్షణ మొదలైనవి. ఇదిరాష్ట్రాల మధ్య సహకార భావంతోపాటు పోటీ సమాఖ్య వాదాన్ని పెంపొందిస్తుంది. ఉదా: వివిధ అభివృద్ధి పారామితులపై ర్యాంకింగ్‌ను విడుదల చేయడం. నీతి ఆయోగ్‌కింద స్థాపించబడిన అటల్ ఇన్నోవేషన్మిషన్, భారతదేశంలో ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడంలో ప్రశంసనీయమైన పనిచేసింది. నీతిఆయోగ్ విజయాన్ని ఇలా చెప్పుకోవచ్చు. కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. ప్రైవేట్ లేదా పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్‌ను ప్రభావితం చేయడంలో నీతి ఆయోగ్ పాత్రలేదని చెప్పుకోవచ్చు. భారతీయ సమాజంలో అసమానత పెరుగుతూనే ఉంది. ప్రభుత్వ చర్యలలో సానుకూల మార్పు తీసుకురావడానికి అవసరమైన శక్తి లేకపోవడంతో నీతిఆయోగ్ ఒక మహిమాన్వితమైన సిఫార్సుల సంస్థగా రూపాంతరం చెందింది. కొత్త ప్రణాళికా సంఘానికి తగిన వనరులులేవు. ఇటీవలికాలంలో సంస్థ రాజకీయీకరణ చెందిందనీ, దేశంలో నిర్మాణ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికీ పరిష్కారాలు అందుబాటులో లేవని ఆరోపణలున్నాయి. నీతిఆయోగ్ మరింత ప్రభావ వంతంగా చేయడానికి చర్యలు తీసుకోవాలి. ప్రణాళికా సంఘాన్ని అవసరమైన అధికారాలతో సన్నద్ధం చేయడం, తగిన వనరుల కేటాయింపు అవసరం ఉంది. ●

# ప్రజావాక్కు



## విద్యార్థులపై చదువుల భారం

రేపటి భవిష్య భారత దేశానికి మూల స్తంభాలైన విద్యార్థులు విద్యాసంస్థలు పెట్టేఒత్తిళ్లకు బలవుతున్నారు. వారానికి ఏడు రోజుల పాటు రోజుకు పన్నెండు పద్నాలుగు గంటల పాటు చదువులపేర విద్యార్థులు కార్పొరేట్ విద్యా సంస్థలలో బందీలుగా జీవితం గడుపుతూ అతి విలువైన తమ బాల్యాన్ని ర్యాంకులవేటలో పడి పోగొట్టుకుంటున్నారు. ఈఒత్తిడిని తట్టుకోలేక అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైమరీ పాఠశాలల్లో ఉదయం 9గంటలనుండి సాయంత్రం 4గంటల వరకు, యు.పి, ఉన్నత పాఠశాలల్లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటలవరకు మాత్రమే తరగతులు నిర్వహించాలి. వీటిలో కూడావారానికి మూడు రోజులు గంటపాటు వ్యాయామం, క్రీడలకు కేటాయించాలి. ప్రభుత్వంఇప్పటికైనా స్పందించి నిబంధనలకు అనుగుణంగా తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## పేదలకు మాత్రమే పథకాలు

అందరికి ఇల్లుఅనే సూత్రం ఇందిరా గరీబీ హఠావో నినాదంనుండినాలుగోపంచవర్ష ప్రణాళిక కాలంనుండి బాహ్య ప్రపంచంలోకివచ్చి 5వప్రణాళిక కాలంలో పేదరిక నిర్మూలనే పరమావధిగ ప్రాణాళిక రూపొందింది. అయితే ఇప్పటికీ దేశంలో దాదాపు పావు శాతం మందికి సొంత ఇల్లు కలలాగే ఉంది మరోవైపు పేదవాళ్ళు మరింత పేదరికంలోకి వెళ్లగా ధనికులు మరింత ధనికులుగా మారుతున్న విచిత్రపరిస్థితి ఉంటుంది. సామాజిక సంక్షేమంలో భాగంగా గౌరవప్రదమైన జీవితం గడపడం కూడా ఒక హక్కుగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది. నిజమైన పేదలకు సంక్షేమ పథకాలు అందాలి.

-భారత అవినాష్, జనగామ

## ఆర్ఓఆర్ చట్టం అమలు ఎలా సాధ్యం?

ధరణి-2020చట్టంఅమల్లో పార్ట్-బికిందఉంది. పోయిన 20 లక్షల ఎకరాలకు పరిష్కారం చూపకనే భూభారతి 2025 చట్టం ఎలా అమలవుతుంది. ఏజెన్సీ చట్టాలరద్దు జరుపకుండా భూ భారతి చట్టం ఎలా అమలు చేస్తారు. స్వతంత్ర భారత్‌లో ఏజెన్సీ చట్టాలు అవసరమా? ఇకనైనా సమగ్ర పరిశీలనతో చట్టాలను సవరించాలి.

- డా॥ రావెళ్ళ వెంకటరామారావు, ఖమ్మం

## సినీరంగం పట్ల సానుకూల దృక్పథం

దివంగత సినీ ప్రముఖులతో సన్నిహితంగా ఉన్నది సినీరంగానికి. సహాయ సహకారాలు అందించినది హైదరాబాద్‌లో స్టూడియో నిర్మాణాలకి అనుమతులు జాగాలు ఇచ్చినది తెలుగునట దిగ్గజం ఎన్టీఆర్ విగ్రహాన్ని పార్లమెంటు ప్రాంగణంలో ఏర్పాటు చేసినది మద్రాసునుంచి తెలుగుచిత్ర పరిశ్రమను హైదరాబాద్‌లోకి తరలించినది కాంగ్రెస్ ప్రభుత్వాలో పనిచేసిన ముఖ్యమంత్రులే. కానీ సినిమా రంగం వచ్చి ముఖ్యమంత్రి అయిన వారు కాదు. గత కాంగ్రెస్ ముఖ్యమంత్రిల్లానే రేవంత్‌రెడ్డి కూడా సినీ రంగంపట్ల సానుకూల దృక్పథంతోనే ఉన్నారు. ఇటీవల ఆయనపై ప్రత్యర్థులు చేసిన విమర్శల్లో ఏమాత్రం నిజం లేదు.

-మిథునం, హైదరాబాద్

## భారత్‌పై అమెరికా ప్రభావం

అమెరికా అధ్యక్షుడిగానాలుగేళ్ల తరువాత మరల రెండవసారి పీఠాన్ని అధిష్టించిన మొదటిరోజే డోనాల్డ్ ట్రంప్ పలు ఫైళ్లపై సంతకాలుచేశారు. ఎన్.ఆర్.ఐ.ల మీదకొరడావిసిరారు. అమెరికాలో జన్మించిన విదేశీయుల పిల్లలకు పౌరసత్వం దక్కకుండా చేసారు. అదీగాక తనదేశంలో మూడో జాతిమనుషులు లేకుండా చేయడం, మొదలైన ఆలోచనలుఆయన మెదడులో గూడు కట్టుకున్నాయి. ఇంకా పూర్వపు అధ్యక్షుడు జో బైడన్ చేసిన నిర్ణయాలన్నిటిని రద్దుచేస్తానన్నారు. ఇక ఆయన వాగ్దానాల్లో ముఖ్యమైనవి ఉక్రెయిన్ - రష్యా మధ్య సంవత్సర కాలంగా జరుగుతున్న యుద్ధాన్ని ఆపుచేయడం, అలాగేఇజ్రయిల్ గాజా మధ్యసయోధ్యకుదర్చడం, మూడో ప్రపంచయుద్ధం జరగకుండా శాంతిని నెలకొల్పుతాననడం, ఇవే కనుక విజయవంతంగా తొం దరగా చేయగలిగితే నోబుల్ బహుమతికి అర్హుడవుతారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## దేశ చరిత్రను మరుస్తున్న నాయకులు

నేటి యువతరానికి దశాబ్దాల నాటి భారతదేశ చరిత్ర ఆనాటి నాయకులు దేశానికి అందించిన సేవల గురించి తెలిసి ఉండకపోవచ్చు. దేశానికి మొట్ట మొదటి రాష్ట్రపతి, ప్రధాన మంత్రులుగా పనిచేసిన వారెవరో కొందరికి తెలిసి ఉండకపోవచ్చు. కానీ ఎంతో అనుభవజ్ఞులు విద్యావంతులు, వయసులో పెద్దవారు. ఆర్.ఎస్.ఎస్ చీఫ్‌గా ఎంతో కాలం బట్టి ఉంటున్న మోహన్ భగవత్‌కు దేశానికి స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో తెలియకుండా ఎలా ఉంటుంది. స్వాతంత్ర్య సమర యోధులను అవమానించడానికి ఆయన ఆ వ్యాఖ్యలు చేసినట్టుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బంజార భాషకు ఏదీ రాజ్యాంగ గుర్తింపు?

జటావత్హనుము

బంజార భాష భారతదేశంలో గల ప్రాచీన భాషలలో ఒకటి. కానీ ఈ భాషకు లిపి లేని కారణంగా నిర్లక్ష్యానికి గురి అవుతూ అంతరించిపోయేదశలో ఉన్నదని చెప్పవచ్చు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మనదేశంలో మాతృభాషల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రపంచీకరణ, సరళీకృత, ఆర్థిక విధానాలు ఒకవైపుమరోప్రక్క అమెరికన్ సామ్రాజ్యవాద సంస్కృతి తాకిడికి బలవుతున్న మాతృభాషల ఉనికి, మనుగడ కనుమరుగవక తప్పని పరిస్థితి దాపురించింది. ఆంగ్ల భాషనేడు అంతర్జాతీయంగా రూపాంతరం చెందడం కూడా వారి చలువే అన్నది జగమెరిగిన సత్యం. అందుకే ప్రపంచ వ్యాప్తంగా వేల సంఖ్యలో మాతృభాషలు అంతరించి పోతున్నాయి. అందులో బంజారాలు మాట్లాడే గోర్‌బోలి భాష కూడా ఒకటి అనిచెప్పవచ్చు. అందుకు నిలువెత్తు సాక్ష్యంగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలల్లో తెలుగు భాషను ఆంగ్ల భాష అధిగమించినట్లు, తెలుగు కూడా అదే రీతిలో ఇతర గిరిజన భాషలను సైతం అధిగమిస్తున్నాయి. అందులో లంబాడీ (బంజార)భాష కూడా ఒకటి. లంబాడీ గిరిజన భాషకు నేటికీ గుర్తింపు లేదు, లిపి లేదు. వీరు మాట్లాడే భాషలు మౌఖికంగా నోటికే పరిమితం కావడం మూలాన అత్యంత నిరాదరణకు గురవుతున్నాయి. పర్యవసానంగా లంబాడీ (బంజార) తెగల ప్రత్యేక సాంస్కృతిక సాంప్రదాయాలు కనుమరుగవుతున్నాయి. భారత రాజ్యాంగంలోని 5,6 షెడ్యూల్‌లో పేర్కొన్న గిరిజన రాష్ట్రాల్లో 698 తెగలకు చెందిన 10 కోట్ల మంది జనాభా వుంది. మన దేశంలో మొత్తం 1652 భాషలుండగా, గిరిజనులు మాట్లాడే భాషలే సుమారుగా 600 దాకా ఉన్నాయి. భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్‌లో ఇప్పటికీ 22 భాషలు అధికారికంగా గుర్తించబడగా, అందులో గిరిజనులు మాట్లాడే మణిపురి, బోడో, కొంకిణి, సంథాలీ భాషలకు మాత్రమే చోటు దక్కింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, లాంటి రాష్ట్రాలలోనే కాకుండా దేశవ్యాప్తంగా దాదాపుగా 20 రాష్ట్రాలలో నివ సిస్తున్న బంజారాలు దాదాపుగా 18 కోట్ల జనాభా కలిగి దేశంలో హిందీ తరువాత అత్యధికంగా తమ సంప్రదాయ భాష గోర్బోలిను మాట్లాడటం జరుగుతున్నది. కానీ అతి



పెద్దసమూహం కలిగిన లంబాడీ భాషకు రాజ్యాంగ బద్ధ గుర్తింపు విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం జరిగింది. కానీ బంజారాలు మాట్లాడే భాష మిగిలిన భాషలు వలె కాకుండా అంతరించే దశలో ఉండటం కోసమెరపు. భాష ద్వారానే సంస్కృతీ సాంప్రదాయాలు ఆచారాలతో బంజారాలు తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటున్నారు. కాని పాలక వర్గాలు బంజారాలతో పాటు కొన్నిరకాలతెగలభాషలకు లిపి లేదన్న సాకుతోనే ఇతర భాషలను వారిపై రుద్దడంతో విద్యాభివృద్ధికి, సమగ్రాభివృద్ధికి దూరమవుతున్నారు. 1956 హైదరాబాద్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌లో విలీనమై భాషా ప్రయుక్త రాష్ట్రంగా అవతరించిన తరువాత ఆదివాసీ, గిరిజన విద్యార్థుల మీద తెలుగు బలవంతంగా రుద్దబడింది. ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం గతపదేళ్ల క్రితం రాజీవ్ విద్యామిషన్ (ఆర్.వి.ఎం) ద్వారా బంజార భాషలో తెలుగు లిపితో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు వాచకాలను ముద్రించి ప్రత్యేక పాఠశాలను నెలకొల్పి ఆయా భాషా సంబంధ బోధకులను కూడా నియమించింది. ఇలాకొంత ప్రయత్నం చేసినా, కాని కొన్ని సాంకేతిక లోపాల వల్ల నేడు పాఠశాలలు పని చేయడం లేదు. భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో గోర్‌బోలిని భాషను చేర్చలన్నా ఈ డిమాండ్ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి వివిధరూపాల్లో పోరాడుతున్న, సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవని చెప్పవచ్చు. బంజార తెగ గుర్తింపు పరిరక్షణకు కీలకమైనది గోర్‌బోలి భాష. అది భాష మాత్రమే కాదు. అది బంజార ప్రజల హృదయం ఆత్మవంటిది. ఒకజాతి ఎప్పుడు అయితే తన భాషను పరంపరలో మరచిపోతుందో, తదనంతర కాలంలో భాషతో పాటు జాతి కూడా అంతరించిపోయే ప్రమాదం ఉన్నది. స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు గడచిపోయిన, బంజారాల భాష గూర్చి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధవహించలేదు కానీ బంజారాలకు, భారతదేశం మొత్తంలో గిరిజనులుగా చేర్చి, భాషకు రాజ్యాంగ హోదా కల్పించాలి. కానీ ఈ దేశంలో వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలువబడిన ఒకే భాష ఆచార సాంప్రదాయాలు, ప్రత్యేక లక్షణాలు కలిగినటువంటి తెగగా బంజారాలను గురించి చెప్తారు. ఇకనైనా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 344(1) 351 ప్రకారం రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యుల్లో గోర్‌బోలి భాషను చేర్చాలని, బంజారాల భాషకు తగిన ప్రోత్సాహం అందించి దశాబ్దాలకాలం నాటి డిమాండ్ను నేరవెరచి రాజ్యాంగహోదా కల్పించాలి. బంజార భాషకు న్యాయంచేయాలి. ●








**గుంటూరు కలెక్టరేట్,జనవరి 26,ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శకటాల ప్రదర్శన పోలీసులు పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ

# గుంటూరు వార్త



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గుంటూరు కలెక్టరేట్,జనవరి 26,ప్రభాతవార్త : జిల్లాను అన్నిరంగాల్లోసర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అభివృద్ధ



సంక్షేమ కార్యక్రమాలను సీఎం చంద్రబాబునాయుడు,



ప్రజాప్రతినిధుల సూచనలు సహకారంతో సమిష్టి కృషితో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా అమలుచేస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు.స్థానిక పోలీసు కవాతు మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మీ జాతీయ పతాకావిష్కరణ చేసి కవాతును పరిశీలించారు.పోలీసు బలగాలు,ఎన్‌సిసి,స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం కలెక్టర్ సందేశమిస్తూ జిల్లాకు చెందిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు ఉద్యమంలో పాల్గొని ఎన్నో త్యాగాలుచేశారని వారికి నివాళులర్పిస్తున్నామన్నారు.ఎందరో మహానుభావులు,మేధావుల కృషివల్ల భారత రాజ్యాంగం రూపొందించబడి,1950జనవరి 26వ తేది నుండి అమల్లోకి వచ్చిందని,ఈ శుభ దినం మన దేశం ప్రజాస్వామ్య లౌకిక,సామ్యవాద,సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా ఏర్పడిందన్నారు.భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ ని స్మరించుకొని నివాళులర్పించడం మనందరి కర్తవ్యం అన్నారు.76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**బాపట్ల,జనవరి26,ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో జిల్లా పురోగాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కవాతు మైదానంలో 76వ గణతంత్ర ధినోత్సవం సందర్భంగా అదివారం జాతీయ



జెండాను అవిష్కరించారు.తొలుత ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పర్యటిస్తూ పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ,గ్రామీణనీటి సరఫరా మరియు పారిశుద్యశాఖ,గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ,వినయోగదారుల వ్యవహారాలు,ఆహార మరియు పౌర సరఫరా శాఖ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆయూష్ శాఖ,చేనేత జౌలిశాఖ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ,రహదారులు భవనాలు మరియు పంచాయితీ రాజ్ శాఖ ,జిల్లా మహిళా ,సంక్షేమశాఖ,జిల్లా నీటి యాజమాన్య సంస్థ శిక్షణ అభివృద్ధి శాఖలు సంయుక్తంగా ,పశు సంవర్ధకశాఖ,మత్స్య శాఖలు ,స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా శాఖలు అమలు చేస్తున్న పదకాలు చేపడుతున్న అభివృద్ధి పనుల పై ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో అకట్టుకున్నాయి,గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన ప్రజలు విద్యార్థులు స్టాల్స్‌ను ఆశక్తిగా తిలకించారు.అనంతరం బాగా ప్రదర్శించిన స్టాల్స్‌లో ఉద్యాన శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌కు ప్రదమ బహుమతి,వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌కు ద్వితీయ బహుమతి,గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌కు మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌కు కలిపి తృతీయ బహుమతి లబించగా సంబందిత అదికారులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హాక్కులు కల్పిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పధకాలు అర్హులైన ప్రజలందరికి చేరువచేయడంలో ప్రభుత యంత్రాంగం సఫలీకృతం అయిందన్నారు. .దేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని త్యాగాలు చేసిన జాతి పిత మహాత్మాగాంధీ అమరవీరులైన ఎందరో మహానీయులకు ఈ సందర్భంగా జోహార్లు ప్రకటించారు. మన జిల్లాకు చెందిన ఎందరో



స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ఎన్నో త్యాగాలు,ఎనలేని సేవలు చేసిన వారికి ఈసందర్భంగా నివాళులు అర్పించారు. అదే విధంగా జిల్లాలో వివిద అభివృద్ధి,సంక్షేమ పధకాలఅమలుకు విశేషంగా కృషి చేస్తున్న జిల్లా అధికారులకు.వారిసిబ్బందిని అభినందించారు.

**ఉత్తమ సేవలకు ప్రశాంస పత్రాలు:** జిల్లా అభివృద్ధిలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు,ఉద్యోగులకు ప్రశంస పత్రాల ద్వారా జిల్లా కలెక్టర్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్,జిల్లా ఎస్పీ తుషార్‌డూడి ,డిఆర్‌వో గంగాధర్‌గౌడ్,ఆర్‌డివో గ్లోరియా,అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కోచ్ సత్యనారాయణకు ఎస్పీ ప్రశంసాపత్రం అందజేత

**మంగళగిరి,జనవరి 26,ప్రభాతవార్త :** తిరుపతి కళ్యాణి డ్యామ్ వద్ద పోలీస్ ట్రైనింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తిరుపతి పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో ఫిజికల్ పిట్‌నెస్ ట్రైనర్,అథ్లెటిక్స్ కోచ్‌గా పనిచేస్తున్నర మంగళగిరికి చెందిన పివిఎస్‌బి సత్యనారాయణ పోలీస్‌ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ,ఎస్పి సుబ్రహ్మణ్యం చేతలు మీదుగా రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంసా పత్రం అందుకున్నారు.గత



ఏడాది నవంబర్‌లోరెండు రోజుల పాటు జరిగిన స్పోర్ట్స్ మీట్‌ను దిగ్విజయంగా నిర్వహించిన కోచ్ సత్యనారాయణ అత్యుత్తమ పనితీరుకు పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్,ఎస్పీ సుబ్రహ్మణ్యం,సిబ్బంది ప్రశంసించారు.కోచ్ సత్యనారాయణ ను వైస్ ప్రిన్సిపాల్,డిఎస్పీ శ్రీనివాస్,సిబ్బంది అభినందించారు.

## కర్లపాలెం బస్టాండ్‌ను పున:ప్రారంభం చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

**కర్లపాలెం,జనవరి11,ప్రభాతవార్త:** మండల పరిదిలోని కర్లపాలెం లో ఉన్న బస్టాండ్‌ను అధివారం స్థానిక శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు పున:ప్రారంబించారు. బస్టాండ్‌కు మరమత్తులు నిర్వహించి బస్సులు ఆగడానికి వీలుగా అక్కడ ప్రయాణికులకు అన్నిసౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ కర్లపాలెం మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రజలు నానా అవస్థలు పుడుతున్నారన్నారు. దానికి కొంత రీ మోడలింగ్ చేసి తిరిగి ప్రారంబించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ బస్టాండ్ ను ఇలాగే సక్రమంగా నిర్వహించాలని దానిక అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.



ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందలు లేకుండా బస్సులు సైతం అక్కడ ఆగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క లలితకుమారి,జడ్పీటీసి వేణుగోపాల్‌రెడ్డి ,ఉపసర్పంచన పఠాన్ నాయకులు,షేక్ బాజీ,వెంకటస్వామి,మండల టిడిపి అద్యక్షులు భూపతిరావు,వార్డు సభ్యులు జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న యువ కళాకారుల శాస్త్రీయ సంగీత కచేరీలు

గుంటూరు కల్చరల్,జనవరి 26,ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం శ్రీత్యాగరాజ కళావేదికపై గాయత్రి సంగీత సమ్మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంగీత సద్గురు శ్రీ త్యాగబ్రహ్మ 178వ ఆరాధన మహోత్సవాలు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయ,ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి ల నిర్వహణలో ఆదివారం ఉదయం బెజవాడ లక్ష్మీకాంత్ నాదస్వరంతో ప్రారంభించారు.నాట్యాచార్యులు కాజా సుబ్రహ్మణ్యం శ్రీత్యాగబ్రహ్మ వేషదారణలో మహిళలందరూ కలసి శ్రీ త్యాగరాజ విరచిత కీర్తనలను గానం చేస్తూ శోభయాత్ర నిర్వహించారు.అనంతరం స్థానిక విద్వాంసులు,వాయిద్య కళాకారులు కలసి పంచరత్న కృతుల గోష్టిగానం నిర్వహించారు.వైనా సిస్టర్స్,వైష్ణవి,వాగ్దేవి,హైదరాబాద్ గాత్ర యుగళ శాస్త్రీయ సంగీత కచేరి శ్రావ్యంగా సాగింది.భోజన విరామనంతరం విశాఖపట్నం శ్రీశ్రీ సిస్టర్స్ శ్రీయ,శ్రీజల గాత్ర యుగళ శాస్త్రీయ సంగీత కచేరి ఆహుతులను అలరించింది.గాత్ర యుగళ కచేరికి వయోలిన్ పై శ్రీకర్,మృదంగంపై భార్గవ్ హైదరాబాద్ వారు సహకరించి రక్తి కట్టించారు.సాయంత్రం ప్రధాన కచేరీలో డాక్టర్ ఓ.రాణి నాగశ్రీ శైలేశ్వరీ,తిరుపతి వారి శాస్త్రీయ సంగీత కచేరి వీనుల విందుగా సాగింది.అనేక త్యాగరాజ కృతులను వీనులవిందుగా గానం చేసి సంగీతాభిమానులను అలరించారు.వయోలిన్‌పై పి.నందకుమార్,గుంటూరు, మృదంగం పై బి.సురేష్‌బాబు,చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.

## జిజిహెచ్‌లో క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి నాదెండ్ల

**గుంటూరు కలెక్టరేట్,జనవరి 26,ప్రభాతవార్త :** గ్యాస్ సిలెండర్ పేలి కాలిన గాయాలతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాల్లో చేరిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యసహాయం అందించడం జరుగుతుందని రాష్ట్రపౌరసరఫరాలు,



వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ క్షతగాత్రులను పరామర్శించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ 24వ తేది రాత్ర ఏలూరు జిల్లా మందవల్లి మండలం శోభనాద్రిపురం గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో 14మంది గాయపడగా,అందులో 7గురిని మెరుగైన వైద్యం కోసం జిజిహెచ్‌కు తీసుకురావడం జరిగింది.దురదృష్ట వశాత్తు ఆదివారం మూడేళ్ళ బాలుడు మృతి చెందాడు.80శాతం కాలిన గాయాలతో ఐసియులో



చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని,మిగిలిన 4గురికి 50నుంచి 60శాతం కాలిన గాయాలు అయ్యాయన్నారు.వీరి కుటుంబీకులను పరామర్శించి పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు.జిజిహెచ్‌లో బర్నింగ్ వార్డు లేకపోవడం ఖచ్చితంగా ఒక లోటేనని బర్నింగ్ వార్డు ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ప్రజాప్రతినిధులు అందరూ ఈ విషయమై చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.జిజిహెచ్‌కు పూర్వవైభవం తీసుకొచ్చేలా,రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా మంచి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసరావు,డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ,గుంటూరు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వేంకటేశ్వరరావు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ పురస్కారం తెలుగుజాతికే మణిహారం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జనవరి26,ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పురస్కారం విశేష ప్రజాదరణ పొందిన ప్రఖ్యాత నటుడు నందమూరి బాలకృష్ణకు



పద్మభూషణ్ పురస్కారం అందివ్వడం తెలుగుజాతికే మణిహారమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గణతంత్ర దినోత్సవవేళ వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించడం అభినందనీయ మని అన్నారు. ప్రధానంగా సినీ రాజకీయరంగాలలో విశేషమైన ప్రతిభా పాటవాలతో రాణిస్తున్న నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. తండ్రికి తగ్గ వారసునిగా తన నటనా కౌశలంతో ప్రపంచ వ్యాప్తంగా అశేషమైన అభిమానగణాన్ని సంపాదించు కున్న బాలకృష్ణ రాజకీయంగా హిందూపురం శాసనసభ్యునిగా ప్రజలకు సేవలు అందించడంలో ఆయనకు ఆయనే పోటి పడుతున్నారని తెలిపారు. మరొక ప్రక్క తన తల్లి స్మారకార్థం నిర్మించిన బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా క్యాన్సర్ బాధితులకు ఆపన్నహస్తం బాలయ్య అందిస్తున్నారు. బాలకృష్ణ నటనకే పరిమితం కాకుండా తన ప్రజాసేవ, మానవత్వం, దాతృత్వం, మంచితనం, ముక్కుసూటి తనంతో దేశవ్యాప్తంగా అఖండ అభిమానాన్ని స్వంతం చేసుకోవడం బాలయ్యకే సాధ్యమైందని ప్రత్తిపాటి తెలిపారు. ఎన్ని పురస్కారాలు, పదవులు పొందినా ఎంత ఉన్నతస్థానాలు అధిరోహించినా ఎప్పటికి ఒదిగిఉండే ఆయన నైజం, నేటి, రేపటి తరాలకు స్ఫూర్తి దాయకమని అన్నారు. జైబాలయ్య, జనం బాలయ్య, భవిష్యత్‌తో భారతావనిమెచ్చే బాలయ్యగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ప్రత్తిపాటి తెలిపారు. దళితుల కోసం, వారి అభ్యున్నతి కోసం మందకృష్ణ మాదిగచేసిన పోరాటం మాటలలో వర్ణించలేనిదని, ఆయన సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో ఆయనకి అందివ్వడం తెలుగురాష్ట్రాలకు గర్వకారణమని ప్రత్తిపాటి అన్నారు.

## రూ.5లక్షల ప్రమాద భీమా చెక్కును అందించిన మంత్రి నాదెండ్ల

**తాడేపల్లి,జనవరి 26,ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణంలోని గౌతమ బుద్ధరోడ్డులోని ఊర్వశీ థియేటర్ ఎదురుగా ఉన్న చిల్లపల్లి కళ్యాణమండపంలో జరిగిన క్రియాశీలక సభ్యత్వం ప్రమాద భీమా చెక్కులు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి,జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ పాల్గొని బాధిత కుటుంబానికి చెక్కులు పంపిణీ చేశారు.ఉండవల్లి కి చెందిన పగడాల



ప్రసన్న గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ప్రసన్న జనసేన పార్టీ క్రియా సభ్యుడు కావడంతో జనసేనపార్టీ అతని కుటుంబానికి అండగా నిలిచింది.జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు,తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు,ఆదేశాలతో వెంటనే ప్రమాద భీమాకు దరఖాస్తు చేశారు.కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందనడానికి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ క్రియాశీలక సభ్యత్వాలు తీసుకొచ్చారు.ప్రసన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఈరోజు ప్రసన్న కుటుంబ సభ్యులకు రూ.5లక్షల చెక్కు అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తాడేపల్లి,జనవరి 26,ప్రభాతవార్త :** ఉండవల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ షేక్ సలీం ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం,మన జాతీయస్వేచ్ఛా పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం,అహింసా,శాంతి,సార్వత్రిక సోదరభావం గొప్ప ఆదరాలకు పున: అంకితం చేయబడిన రోజన్నారు.పట్టణ పార్టీ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూరిని శాశ్వతంగా వర్ధిల్లేలా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు అర్ల వెంకటస్వామి,బిసి నాయకులు గుడిపాటి అర్జున్‌రావు మంగళగిరి మండల అధ్యక్షుడు కృష్ణ చౌదరి,చిలక కార్తిక్,జిల్లా



ఎస్సీ సెల్ సమర్పణకుమార్,ఉండవల్లి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చవ్వాకుల రాఘవరావు,ఐఎన్టియూసి కార్యదర్శి మున్నంగి దశరథరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ ఆదెయ్య,జాయింట్ సెక్రటరీ పోతురాజు,ఉప కార్యదర్శి కళ్ళం సంజీవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.అనంతరం పోలకంపాడు మూడు బొమ్మల సెంటర్లో దర్శనపు శామ్యూల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధమైన పాలన

### -ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,జనవరి26,ప్రభాతవార్త:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల ఆధ్వర్యాల్లో ఘనంగా జరిగాయి. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను తెలియజేశారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజా



వ్యతిరేక రాజ్యాంగ హనన పాలన చేశారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాజ్యాంగ సూత్రాలు అనుగుణంగా ప్రజాస్వామ్యబద్ధంగా సుపరిపాలన చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, పలువురు నాయకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

మంగళగిరి,జనవరి 26,ప్రభాతవార్త : 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరిలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమీషనర్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్ నిషాంత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేయడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి.డైరెక్టర్



నిషాంత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అక్రమ మద్యం రహితంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్న కార్యక్రమం అని తెలిపారు.విశిష్ట సేవలందించిన 140మంది అధికారులకు ప్రశంసా పురస్కారాలు అందజేశారు.కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్,ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రాహుల్ దేవ్ శర్మ,ఎం.దేవకుమార్,అదనపు కమీషనర్ టి.నాగలక్ష్మీ,జాయింట్ కమిషనర్ బి.అరుణారావు,జాయంట్ కమీషనర్ అనసూయదేవి,డిప్యూటీ కమిషనర్లు,అసిస్టెంట్ కమీషనర్లు,జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు,అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు,ఎగ్జిక్యూటివ్ అండ్ మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**మంగళగిరి,జనవరి 26,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.విసి ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా జాతీయజెండాను ఆవిష్కరించారు.వర్సిటీ ప్రగతిని వివరించి ఉద్యోగులందరూ వర్సిటీ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.భారత్ తరపున పారిస్ ఒలింపిక్స్‌కు హాజరైన వర్సిటీ విద్యార్థిని దండి జ్యోతికశ్రీ రన్నర్‌ను యాజమాన్యం రూ.20లక్షల నగదుతో సత్కరించింది.వివిధ క్రీడాంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్వర్ణ,రజిత ,కాంస్యపతకాలు కైవశం చేసుకున్న క్రీడాకారులకు క్యాష్ రివార్డులు అందజేశారు.కుంజా రజితకు రూ.2 లక్షలు,రంగోలి స్వాతికి రూ.1లక్ష, ముగదా శిరీష



కు రూ.2.30లక్షలు, బాడ్మింటన్ క్రీడాకారుడుల నుమైర్ షేక్కు రూ.1లక్షచొప్పున మిగతావారందరికి కలిపి రూ.70లక్షల క్యాష్ అవార్డులను అందజేశారు.ఈ అవార్డులు అందుకున్న క్రీడాకారుల్లో తిరుపతి రుషేంద్ర,కొత్తపల్లి మోహిత్,ఇంటూరి వర్షిత్,తుమ్మల వెంకట సాయి హర్షిత్,అనుపోజు చరణ్ గణేష్,జి.సాయి మనిష్,ఎల్,చాతుర్య ఉన్నారు.ఐదేళ్ళ సర్వీసు పూర్తిచేసుకున్న ఎస్ఆర్ఎం ఉద్యోగులు డాక్టర్ అరుంధతి,రేవతి బాలక్రిషన్,లావణ్య,శంకర నారాయణలకు విసి మనోజ్‌కుమార్ ప్రశంసా పత్రాలు అందజేసి జ్ఞాపికలను ప్రదానం చేశారు.

## దేశ,రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే సాధనం ఓటు

గుంటూరు కల్చరల్,జనవరి 26,ప్రభాతవార్త : ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని దేశ,రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే సాధనమని ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఆయుధమని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ మంచి పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగంలోని అర్టికల్ 326మనకు ఓటుహక్కు కల్పించిందని ఓటుహక్కు,ఓటు ఉన్నప్రతి ఒక్కరికి ఓటు విలువ తెలియజేసివారి హక్కను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు 2011సంవత్సరం నుండి ప్రతి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.కార్యక్రమంలో విశ్రాంత ఆర్టీసి అధికారి మల్లేశ్వరరావు,సీనియర్ సిటిజన్ నాయకులు వెంకటరత్నం,రాధాకృష్ణమూర్తి,తదితరులు ప్రసంగించారు.

# సాహిత్య సమ్మేళనం సదస్సుకు విశేష స్పందన

## -తెలుగు నాటకం..స్త్రీ వాదం పై ఏర్పాటు -వివిధ రంగాల నిష్ణాతుల ప్రసంగాలు..అకట్టుకున్న వైనం

**యడ్లపాడు, జనవరి 26, ప్రభాతవార్త :** తెలుగు నాటకం..స్త్రీవాదం అనే అంశం మీద ఒకరోజు సదస్సు నిర్వహించడానికి అవిూదం తెలిపిన సాహిత్య అకాడమీ కార్యదర్శి, కన్వీనర్, సభ్యులకు అభినందనలన్నారు వక్తలు కొనియాడారు. కేంద్ర సాహిత్య అకాడమీ నిర్వహించే అసంఖ్యాక విలాజైన కార్యక్రమాల్లో ఒక రోజు సదస్సులు నిర్వహించటం ఒక ముఖ్య భాగం, ఒక సమకాలీన ప్రాసంగికత కలిగిన సాహిత్యాంశం మీద సదస్సు జరుపుకోవడానికి ఇది మంచి సదుపాయం, కేంద్ర సాహిత్య అకాడమీ సాహిత్య సదస్సులను, గోష్ఠులను గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం కొత్తదనం. స్త్రీవాదం తెలుగులో ప్రవేశించి దాదాపు నాలుగు దశాబ్దాలు గడిచిపోయాయి. ఈ నాలుగు దశాబ్దాలలో స్త్రీవాద దృక్పథంలో కవిత్వం, నవల, కథానిక, ప్ర క్రియల మీద విశేషంగా సభలు, సదస్సులు, గోష్ఠులు జరిగాయి. విమర్శలు వచ్చాయి, పరిశోధనలు ఊపిరికూడా జరిగాయి. కానీ తెలుగు సాహిత్య విమర్శకులు, పరిశోధకులు, సాహితీ సాంస్కృతిక సంస్థలు స్త్రీవాద దృక్పథంతో తెలుగు నాటకాన్ని పరిశీలించే ప్రయత్నమే చేయలేదు. ఇది తెలుగు సాహిత్య అధ్యయనంలో ప్రత్యేకించి తెలుగు నాటక అధ్యయనంలో పెద్ద వెలితి, లోపం కూడా అని, వెలితిని పూర్ఛడానికి, అలోపాన్ని అధ్యయనంలో సవరించడానికి ఖాళీని పూరించడానికి ఈ రోజు మనం ఈ సదస్సు ద్వారా ప్రయత్నం మొదలు పెట్టాం. అందువల్ల నేటి సదస్సు అరుదైన సదస్సు. తెలుగు నాటకం మీద ఇలాంటి సదస్సులు మరికొన్ని జరగడానికి ఈ సదస్సు మార్గం ఏర్పరుస్తుందన్నారు. సభాకార్యక్రమాల నిర్వహణ అధ్యక్షత వహించిన ముత్తవరపు సురేష్బాబు మాట్లాడుతూ యడ్లపాడు అనాది నుండి కళలకు పుట్టినిల్లు అని, ప్రతియోడాది క్రమం తప్పకుండా వివిధ కళాకారులతో నాటకోత్సవాలను నిర్వహించటం అనవాయితీ వస్తుందని, ఇవేకాకుండా వివిధ అంశాలపై సమావేశాలు, ఇష్టాగోష్టులు ఏర్పాటుచేయటం, ప్రముఖులను అహ్వానించటం జరుగుతుందన్నారు. అనంతరం కథ, నవలా రచయిత్రి ఓల్గా మాట్లాడుతూ స్త్రీ వాదాన్ని ప్రతి బింబించే వందలాది కథనాలు రావటం జరిగిందని, ఆధునిక సాహిత్య వికాసానికి ఎంతగానో కృషిచేయటం, చేస్తున్నవారు చాలా మంది ఉన్నారన్నారు. స్త్రీ వాదం నాటక రంగం గురించి చర్చకే తక్కువైనప్పుడు, ఇప్పుడు ఇటువంటి అంశాన్ని ఎంచుకున్నందుకు అభినందనీయమని, అన్నిటికంటే ప్రముఖమైనది కాళిదాసు చెప్పటం జరిగిందని, పది మందికలిసి సామూహికంగా కలిసి ప్రదర్శించేప్పుడు పది మంది చూసి వారిచ్చే స్పందన పొందుతారన్నారు. ఆధునిక నాటకం, ఆధునిక సాహిత్యం స్త్రీలతోనే ప్రారంభమైందని, నాడు స్త్రీల అధిగాంగ ఉండటం కాబట్టే ఇవి రావటం జరిగిందని. వీరేశలింగం, గురజాడ వంటి వారు స్త్రీ వాద వాదనలు, స్త్రీల తమ అమాయకత్వనుండి ప్రశ్నించే స్థాయికి వచ్చారని తెలియజేయటంకోసం కృషిచేయటం జరిగింది. తదుపరి కందిమళ్ల సాంబశివరావు మాట్లాడుతూ ఎందరో సంఘ సంస్కర్తల కృషివలితంగా భూమికగా మహిళా చైతన్యం వెల్లువిరిసినప్పుడు పుట్టినటువంటి వాదం స్త్రీవాదం. ప్రపంచ నాటక రంగంలో స్త్రీ చైతన్యం అనేది ఎప్ప పుట్టింది అనేది తెల్సుకోవాలి. 1870లో నార్వే దేశంలో ఇబ్ సెన్ అనే గొప్ప నాటక రచయిత ఏటాసోస్ అనే నాటకం రాయటం జరిగింది. తదుపరి నార్వేలోని రాయల్ థియేటర్ లో నాటకాన్ని ప్రదర్శించినప్పుడు, ఆనాటకంలో పట్లేట్ మని పగిలిన స్త్రీ చైతన్యాన్ని చూసి పురుషలోకం ఒక్కసారి ఉలిక్కి పడి తీవ్ర అలజడి లేచినప్పుడు ప్రపంచ నాటకంలో స్త్రీవాదం కనిపించింది. ఈ నాటకం గురించి ప్రతిఒక్కరు తెల్సుకోవల్సిన అవసరం ఉంది. ఈ నాటకం వల్ల యూరోపియన్ మహిళా లోకం చైతన్యం కలిగింది. ఇప్సన్ చూపిన స్త్రీవాదం చైతన్యంతో ప్రపంచ నాటకోత్సవంలో స్త్రీవాదంతో నాటకాలు రావటం జరిగింది. అనేక మైనవి విశిష్టమైన నాటకాలు రావటం జరిగింది. ఎందరోప్రముఖులు ఇప్సన్ నాటకం చదివి ప్రభావితులైనారు. బళ్లారి రాఘవ ఇతర దేశాలకు వెళ్లి పరిశోధనలు చేయటంలో ఈ నాటకాన్ని ఇక్కడ ప్రదర్శించబడింది. దీనితో




మహిళల పాత్రను మహిళలే ప్రదర్శించాలని నిర్ణయించారు. భారతీయ నాటక రంగంలో వివిధ భాషలలో 50పైగా స్త్రీవాద నాటకాలు రావటం జరిగింది. ఇందులో మహాశ్వేతాదేవి రచించిన ద్రౌపది అనే నాటకం అలోచన రేకెత్తించాయి. దానిని స్ఫూర్తిగా గిరిజన మహిళల తిరుగు బాటును పునాది వేసింది. నాటకం ఒక చైతన్యాన్ని దారులు వేస్తుంది, నాటకం కదిలిస్తుంది, నాటకం కరిగిస్తుంది, నాటకం ఒక ఆలోచనలను పెంపొందిస్తుంది, నాటకం తూర్పువాకిళ్ళను తెరుస్తుంది,నాటకం సరికొత్త ఆలోచనలను రేకెత్తిస్తుంది, ఇటువంటి నాటక ప్రస్థానంలో స్త్రీ చైతన్యంతో కూడిన నాటకాలు, నాటికలు తెలుగుకుంటే వందల సంఖ్యలో ఉంటాయన్నారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు భావిస్తున్నమన్నారు. తదుపరి కార్యక్రమంలో వందన సమర్పణ వేదిక ప్రధాన కార్యదర్శి జెవి మోహనరావు, అంబటి మురళీ కృష్ణ, పద్మనాటకం, స్త్రీ అభ్యుదయంపై నిభానుపూడి సుబ్బరాజు, సంస్కరణోద్యమనాటకాలు, స్త్రీ చిత్రణపై సిహెచ్ సుశీలమ్మ, చిన్నమనేని మృత్యుంజయరావు, ఆధునిక విధినాటకం, స్త్రీ వికాసంపై దేవి, నాటకం పురుషాదిక్యత, స్త్రీ అర్థిక స్వాతంత్ర్యంపై నల్లూరి రుక్మిణి, నాటకం, స్త్రీ వైవాహిక సమస్యల చిత్రణపై జె కనకదుర్గ ప్రసంగించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి నాష్టాతులైన నాటక రంగ ప్రముఖులు, మేధావులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ రంగాల ప్రముఖులు విచ్చేయటం జరిగింది.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**దుర్గి, జనవరి 26, ప్రభాతవార్త :** 76వ గణతంత్ర వేడుకలు ఆదివారం దుర్గి మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ శివ ప్రసాద్ జాతీయజెండాను ఆవిష్కరించగా ముఖ్య అతిథిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏపూరి సునీతాసాంబశంకర్, జెడ్పీటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, ఎంపీటీసి సభ్యులు కటకం గోపాల్ హాజరయ్యారు. తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు ఫణీంద్రకుమార్, కార్యాలయ సిబ్బందితో కలసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయగా పోలీస్స్టేషన్లో ఎస్సై సుధీర్కుమార్ సిబ్బందితో కలసి మువ్వెన్నల జెండాను ఎగురవేశారు. అదేవిధంగా వలు పాఠశాలలు, సచివాలయాలు, పంచాయితీ కార్యాలయాల వద్ద ప్రభుత్వ అధికారులు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బందితో కలసి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఆ కార్యక్రమాలకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



# సేవా అవార్డులు అందుకున్న రెవెన్యూ సిబ్బంది

**దుర్గి, జనవరి 26, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన ఇరువురి రెవెన్యూ సిబ్బంది ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఆదివారం నర సరావుపేట కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దారు కార్యాలయ డేటా ఆపరేటర్ మంగళగిరి అనిల్కృష్ణ, కార్యాలయ సబార్డినేటర్ ఆర్.సోమ్లానాయక్లు ఉత్తమ సేవా అవార్డులను కలెక్టర్ అరుణ్బాబు చేతులమీదుగా అందుకున్నారు. అదేవిధంగా పశువైద్యాధికారి డాక్టర్ దిలీప్ కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. ఉత్తమ సేవా అవార్డులు అందుకున్న గ్రహీతలను తహశీల్దారు ఫణీంద్రకుమార్, సీనియర్ అసిస్టెంట్ నిర్మల, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది, పశువైద్యాధికారి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# రెపరెపలాడిన జాతీయ పతాకం

**యడ్లపాడు, జనవరి 26, ప్రభాతవార్త :** దేశ భవిష్యత్ కొరకు యువత సహకరించాలని, వారిపైనే భవిష్యత్ అధారపడి ఉన్నదని తహశీల్దార్ విజయశ్రీ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అదివారం ఉదయం 76వ రిపబ్లిక్ డే పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని అవిష్కరించి, అనంతర ం ప్రసంగించారు. అయన మాట్లాడుతూ



ప్రతి ఒక్కరూ నాటి మహనీయుల త్యాగాలను గుర్తుంచుకొని తమవంతు సహాయ సహకారాలను ప్రభుత్వాలకు అందజేయాలని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ..ఎంపీడివో కార్యాలయం వద్ద ఇవోపిఅర్డి షేక్ జాఖీర్ హుసేన్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. తదుపరి నాటి స్వాత ంత్ర సమర యోధుల త్యాగాలను వివరించారు. నేటితరం నాటి సమర యోధుల త్యాగాలను గుర్తుచేసుకోవాలని, వారి అడుగు జాడలలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థానిక పోలీస్ స్టేషన్ అవరణలో ఎస్సై వంకాయలపాటి బాలకృష్ణ జాతీయ పతాకావిష్కరణ గావించి అనంతరం నాటి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను జ్ఞప్తికి తీసుకువచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వంకాయలపాడు పంచాయితీ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డు వద్ద సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు జాతీయ పతాకాన్ని అవిష్కరించి ప్రసంగిస్తూ నాడు ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్దించిందని, వారి అడుగు జాడలలో మనందరం నడుచుకుంటూ స్వచ్ఛా భారత్ స్వచ్ఛా సంకల్పం తో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**మహనీయుల త్యాగాలను మరువ కూడదు : ఎమ్ సత్యనారాయణ.**

భారతదేశ రాజ్యాంగ విశిష్టతను, మహనీయుల కృషిని, భారతదేశ పౌరులంగా ముఖ్యంగా అధ్యాపక, అధ్యాపకేతర మరియు విధ్యార్థి బృంధం గుర్తుచేసుకుంటూ వారిదారిలోనే నడిచి దేశ పురోగాభివృద్ధికి తోడ్పడాలని అకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొని పతాకావిష్కరణ గావించి అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగించారు. మిట్టపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవవేడుకలు ఘనంగా కళాశాల జాతీయ సేవాసమితి నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలవద్ద జాతీయ పతాకాలను ఎగురవేసారు. గ్రామ గ్రామాన జాతీయ పతాకం రెపరెపలాడింది.

# కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కార అవార్డు అందుకున్న బగ్గి

**సత్తెనపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుంటూరు ఉమ్మడి జిల్లా ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బగ్గి



నరసింహారావు ఆదివారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్బాబు చేతుల మీదుగా ఉత్తమ పురస్కార అవార్డును అందుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా ఆయన సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రముఖులు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బగ్గి నరసింహారావు మాట్లాడుతూ అవార్డు రావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

# బాధ్యతలతో పాటు హక్కులను గౌరవించాలి : తహశీల్దార్ అశ్రుతునిసాబేగం

**బెల్లంకొండ, జనవరి 26 ప్రభాతవార్త :** వ్యక్తిగతంగా బాధ్యతలను ఎంతగా గౌరవిస్తామో అలాగే హక్కులను కూడా గౌరవించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉ ందని బెల్లంకొండ తహశీల్దార్ అశ్రుతునిసాబేగం అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం బెల్లంకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



గణతంత్ర దినోత్సవం గురించి ఆమె వివరించారు. అనంతరం ఎస్.ఐ. ప్రవీణ్ మాట్లాడుతూ చట్టాలను, న్యాయాన్ని చిన్ననాటి తనం నుంచి అలవర్చుకోవాల్సిన బాధ్యత విద్యార్థులకు ఉందని, అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయ అధికారులు రాజ్యాంగం ప్రకారంగానే నడుచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలియజేశారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి కొబ్బరికాయలు కొట్టి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు కానిస్టేబుల్ రాజేష్, ఎల్వీ బెనహర్తో పాటు పోలీస్స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు, విద్యార్థులకు ఫలహారాలు అందించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గురజాల, జనవరి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం



ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో మురళీకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల వలన మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నగేష్, పోలీస్స్టేషన్లో సీఐ ఆవుల భాస్కరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గౌసియాబేగం, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శివన్నారాయణ, సబ్రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ పల్లపు ప్రశాంతి, జిల్లా కోర్టులో పదో అదనపు జడ్జి ప్రియదర్శిని, సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు, అదనపు సివిల్ జడ్జి అలేఖ ఆధ్వర్యాన గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. అలాగే పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్లో ఆర్యవైశ్యులు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడు బొగ్గవరపు అక్కేశ్వరరావు, టీడీపీ నేతలు నవులూరి పుల్లయ్య, తిరుమల ప్రభాకరరావు, పెనుగొండ అమృత లింగేశ్వరరావు, చింతా శ్రీనివాసరావు, పంతంగి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. కాగా మాంసాహార దుకాణాలు యధావిధిగా సాగాయి. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించారు.

# గాయత్రీ మంత్రంతో పులకరించిన స్వర్ణపురి

## -పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు -ఉట్టిపడిన ఆధ్యాత్మిక చింతన

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** ఓం భూర్భువ: స్వ: తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్ అనే గాయత్రీ



మంత్రంతో స్వర్ణపురి పట్టణ మార్మోగిపోయింది. అఖిల విశ్వ గాయత్రీ పరివార్ పొన్నూరుశాఖ ఆధ్వర్యంలో స్థానిక సాక్షి శ్రీ భావనారాయణ స్వామివారి దేవాలయంలో గత రెండు రోజుల నుంచి నిర్వహించిన గాయత్రీ దీప మహాయజ్ఞం ఆదివారం ముగిసింది. ఈ యజ ్ఞంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేవాలయం ప్రాంగణమంతా ఆధ్యాత్మిక చింతనతో తడిసి ముద్దయింది. ఋత్విక్కులు గాయత్రీ మహామంత్రం యొక్క ప్రాధాన్యతను వివరించారు. దేశాన్ని మరింత శక్తివంతంగా చేసేందుకు, సమర్ధ నాయకత్వానికి బలం చేకూర్చడానికి అఖిల విశ్వగాయత్రి పరివార్ చేస్తున్న విశేషాలను వివరించారు. గాయత్రీ మంత్రాన్ని జపించడం ద్వారా గాయత్రి మాత యొక్క ఆశీస్సులు పొందవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా 24కుండముల గాయత్రీ మహా యజ్ఞం జరిగింది. ముందుగా పేర్లు నమోదు చేసుకున్న భక్తులు పాల్గొని యజ్ఞ కార్యక్రమంలో హోమద్రవ్యాలను అగ్నిదేవునికి అర్పించారు. తొలుత ఉదయం గోపూజా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఉపయనయ సంస్కారములు జరిగాయి. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. పూర్ణాహుతి కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హోమ ద్రవ్యాలను సమర్పించి భక్తిప్రపత్తులు చాటుకున్నారు. గాయత్రీమాత ఆశీస్సులు అందుకొన్నారు. వేలాదిగా వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ జరిగింది.

# ఉత్తమ అవార్డు అందుకున్న విఆర్ఓ హసన్అహమ్మద్

**రాజుపాలెం, జనవరి 26 ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్బాబు చేతుల మీదుగా రాజుపాలెం మండలం గణపవరం విఆర్ఓ గా పని చేస్తున్న షేక్ నిమ్మకాయల హసన్అహమ్మద్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తహశీల్దార్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



# పలువురి అధికారులకు పశంశా పత్రాలు ప్రధానం

**యడ్లపాడు, జనవరి 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ శాఖలకు చెందిన అధికారులకు 76వ గణతంత్ర దినోత్సవవేడుకలను పురస్కరించుకొని వివిధ విభాగాలలో తమ ప్రతిభను కనపర్చిన అధికారులకు జిల్లా కలెక్టర్ అరుణ్బాబు చేతులు మీదగా ఉత్తమ సేవ ప్రశంసా



పత్రాలను అదివారం అందుకున్నారు. ఇందులో ప్రధానంగా ఎంపీడివో హేమలతా దేవి, పశువైద్య సహాయ సంచాలకులు వై రాధాకృష్ణ, విఅర్వో చారీ, మండల సర్వేయర్ సురేంద్ర, పిఎస్ వంకాయలపాడు ఎన్విఎస్జిఎస్ బాపిరాజు, గ్రామ సచివాలయం యడ్లపాడు టూ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎ లావణ్య, జగ్గాపురం వైద్యశాల కార్యాలయ సబార్డినేట్ రేగళ్ళ భూచక్రవర్తి, సెర్ప్ స్వచ్ఛ ంద సేవా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్ పార్దసారది పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వీరందరిని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, మండల వాసులు అభినందనలు తెలిపారు.

# కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కమిషనర్ షమ్మీ

**సత్తెనపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉద్యోగ నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకుగాను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్బాబు చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీ ఆదివారం నరసరావుపేట కలెక్టరేట్ గ్రౌండ్స్ లో అవార్డును అందుకున్నారు. కమిషనర్ షమ్మీకి అవార్డు రావడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.



# ఉత్తమ కమీషనర్గా సుభాష్చంద్రబోస్

**వినుకొండ, జనవరి26,ప్రభాతవార్త:** ఉత్తమ సేవలు అందించినందుకుగాను వినుకొండ పట్టణ కమీషనర్ సుభాష్చంద్రబోస్ జిల్లా కేంద్రంలో జరిగిన 76వ గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ అరుణ్బాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రం ఆదివారం అందుకున్నారు.



# రాజ్యాంగానికి భంగం వాటిల్లకుండా చూడాలి

## -ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఆక పవన్కుమార్

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగానికి భంగం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఆక పవన్కుమార్ సూచించారు. స్థానిక కోర్టు ఆవరణలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన జాతీయపతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మన దేశ రాజ్యాంగం అత్యంత ఘనమైనది, గొప్పదని, ఇటువంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. రాజ్యాంగాన్ని రచించినటువంటి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి, రాజ్యాంగ రచనకు సంబంధించిన పలు విశేషాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పొందుగల జయరాజు, కోర్టు సూపరింటెండెంట్ మల్లంపాటి హరీష్బాబు, అర్బన్ సిఐ కేసన రవికిరణ్, న్యాయవాది గుమాస్తాల సంఘం అధ్యక్షుడు బిళ్ళా హేమంత్కుమార్, రామారావు తదితరులున్నారు.



# ప్రపంచంలోనే పటిష్టమైన రాజ్యాంగం కలిగినది భారతదేశం

## - ప్రధాన సివిల్ న్యాయమూర్తి తౌషిద్ హుస్సేన్

**సత్తెనపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :** ప్రపంచంలోనే పటిష్టమైన రాజ్యాంగం కలిగినది భారతదేశమని ప్రధాన సివిల్ న్యాయమూర్తి (జూనియర్ డివిజన్) తౌషిద్ హుస్సేన్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి కోర్టులలో జరిగిన జెండాఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొలుత మార్కెటింగ్ యార్డు ఆవరణలో సీనియర్ సివిల్, తాలూకా సెంటర్లోని ప్రధాన




జూనియర్ సివిల్ న్యాయస్థానాల భవనాలపై ఆయన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మొదటి అదనపు సివిల్ న్యాయమూర్తి పి.ప్రియదర్శి, సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనిల్కుమార్, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయవాది గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు ఎస్ఐ బి.వి కృష్ణారావుకు ప్రశంసాపత్రం అందజేత

**నూజెండ్ల,జనవరి26,ప్రభాతవార్త:** ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఐనవోలు ఎస్ఐ బి.వి కృష్ణారావు జిల్లా కేంద్రంలో జరిగిన 76వ గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ అరుణ్బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రం ఆదివారం అందుకున్నారు.



# ఉత్తమ ఈఓగా గద్దె అమర్నాద్

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయం కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తున్న గద్దె వెంకట అమర్నాధ్ ఉత్తమ కార్యనిర్వహణాధికారిగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ కార్యనిర్వహణాధికారిగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు, ఉద్యోగులు, సిబ్బంది అమర్నాధ్కు అభినందనలు తెలిపారు.



# కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎస్ఐ సంధ్యారాణి

**సత్తెనపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రజలకు చేరువవుతూ, సామాన్యుల దగ్గర నుండి ప్రతి వారికి పోలీస్ డిపార్ట్మెంట్లో తమదైన శైలిలో ఉండే పట్టణ ఎస్.ఐ. సంధ్యారాణి ఆదివారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్బాబు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. సంధ్యారాణికి పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



# ఘనంగా అన్నదానం

**రాజుపాలెం, జనవరి 26 ప్రభాతవార్త :** పిడుగురాళ్ళ పట్టణంలోని కె.ఎన్.ఆర్.విద్యాసంస్థలు రాజుపాలెం మండలం కొండమోడు పిఎస్ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్స్ కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్రావుల ఆధ్వర్యంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు జన్మదినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గోనుగుంట్ల కోటేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం సతె ్తనపల్లి పట్టణంలోని శ్రీమాతృశ్రీ శ్రీ మొల్లమాంబ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఆయనకు స్వామివారి దీవెనలు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండల బిసి సెల్ నాయకుడు కోనేటి నరసింహారావు, ఆశ్రమ ఛైర్మన్ ఆరేపల్లి కొండలు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** పురపాలక సంఘం కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



జరిగిన వేడుకల్లో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్బాబు పతాకాన్ని ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మన దేశానికి స్వాతంత్ర్యం సిద్దించాక, మన రాజ్యాంగం అమలులోకి వచ్చాక మన దేశం ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించుకొంటూ ముందుకు సాగాలన్నారు. ప్రతి పౌరుడు దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి, పట్టణాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. పురపాలక సంఘంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పలువురు సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, మునిసిపల్ రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు,శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కూటమి నాయకులు లక్ష్మీనారాయణ చౌదరి, జాగర్లమూడి సుధీర్బాబు, పఠాన్ అహమ్మద్ఖాన్; పఠాన్ ఫిరోజ్ఖాన్, షేక్ బాజిసాహెబ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సత్తెనపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :** పట్టణంలోని కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్ఛార్జి చుక్కా చంద్రపాల్, పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజుపాల్ గణతంత్ర వేడుకల జాతీయ జెండా పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది మహనీయులు త్యాగ ఫలితంగా ఈ రోజు మనమందరం కూడా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో జీవిస్తున్నామని, ఆ మహనీయుల త్యాగ పుణ్యాలే ఇందుకు



నిదర్శనమని మన భారతదేశ ప్రజలందరూ ఆ మహనీయుల అడుగుజాడల్లో నడిచి మన భారతదేశాన్ని మనమే రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మాదం శెట్టి వేదాద్రి, సీనియర్ న్యాయవాదులు చాంద్బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త లక్ష్మయ్య, ముప్పాళ్ళ మండల ప్రెసిడెంట్ కోట ఆనంద్, మంగళపూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవిస్తున్న ఘనత భాజపాదే

## -భాజపారాష్ట్ర నాయకుడు సిహెచ్ విజయభాస్కరరెడ్డి

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** కేంద్రంలోని భారతీయజనతాపార్టీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశంలో సుపరిపాలన అందిస్తుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు సిహెచ్ విజయభాస్కరరెడ్డి అన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలోని ప్రభుత్వం భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో పాలన సాగిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి తీసుకొంటున్న పలు సంస్కరణలు దేశాన్ని ముందు వరుసలోకి తీసుకెళ్తున్నాయన్నారు. వరుసగా మూడు పర్యాయాలు దేశంలో బిజెపి పట్టం కట్టారంటే దేశ ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని, ప్రధానమంత్రి నరేంద్రమోడి పాలనను విశ్వసిస్తున్నారన్నారు. ప్రజల విశ్వాసాన్ని వమ్ముచేయకుండా ప్రధానమంత్రి నరేంద్రమోడి సారథ్యంలో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. గత పాలకులు దేశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తుందన్నారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కలపాల శ్రీనివాసరావు, జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు పరాశరం రంగవల్లి, పట్టణాధ్యక్షుడు గోవాడ చలపతిరావు, నాయకులు గోవాడ వెంకటకృష్ణారావు, ఆరె వెంకట్రావు, తోట జనార్ధనరావు, ఎన్.సురేష్, గండు శ్రీనివాసరావు, జి.గోపి, చిలకపాటి లక్ష్మణ్ రామాచార్యులు, చుక్కా వెంకటేశ్వర్లు, కోటి వెంకటేశ్వర్లు, కొమిరినేని సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**వినుకొండ,జనవరి26,ప్రభాతవార్త:** పట్టణంలోని కారంపూడి రోడ్డు నందు అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న మహమ్మద్ ఆలీ అనే వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు ఆదివారం ఆరెస్ట్ చేశారు. అతని వద్ద ఉన్న 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.



# ఘనంగా పల్నాడు జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- ఆకట్టుకున్న ప్రభుత్వశాఖల శకటాలు - అధికారులకు, ప్రముఖులకు ప్రశంసాపత్రాలు**

**నరసరావుపేట, జనవరి 26 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నరసరావుపేటలోని పేరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే, ఆర్డీవోలు మధులత, డిఆర్‌ఓ మురళీ పాల్గొన్నారు. కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ప్రభుత్వం వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని వివరించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 421 రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సంక్షేమ, చేయూత కార్యక్రమాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో రూ.68 లక్షలను రైతులకు రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలను అందిస్తున్నామన్నారు. పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో 700 షెడ్డులను గోకుల పథకంలో ఏర్పాటు చేశామన్నారు. పట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో రూ.60 లక్షలు సబ్సిడీ అందించామన్నారు. సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 18 ప్రీ మెట్రిక్, 11 పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల ద్వారా 3397 మంది విద్యార్థులకు వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. వెనుకబడిన తరగతుల శాఖ ద్వారా 20 ప్రీ మెట్రిక్, 14 కళాశాల వసతి గృహాల ద్వారా 2688 మందికి, వసతి గృహాల ద్వారా అవసరమైన సహాయం చేస్తున్నామన్నారు. జిల్లా వైద్య, కుటుంబ సంక్షేమశాఖ ద్వారా 39 గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 26 పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లా గ్రామ పంచాయితీల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో 1290 చౌక ధరల దుకాణాల ద్వారా 6,45000 కార్డుదారులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. రహదారులు, భవనాలశాఖ, చేనేత, జౌళిశాఖ,



పర్యాటకశాఖ, నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నట్లు, వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. అదే విధంగా జిల్లా



ఎస్పీ కె.శ్రీనివాసరావు పాల్గొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. హోంగార్డులు, పోలీస్ బలగాల కవాతును ప్రత్యేక వాహనం ద్వారా పరిశీలించారు. కవాతుకు సారధ్యం వహించిన అధికారి వెంకటరమణను, సాధినేని కృష్ణను అభినందించారు. స్వాతంత్ర్యం పొంది గణతంత్ర రాజ్యంగా అవతరించిన విశేషాలను తెలియజేశారు. పోలీస్‌శాఖలో ఉత్తమ ప్రతిభ చూపినవారికి ఎస్పీ కె.శ్రీనివాసరావు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట 13వ అదనపు న్యాయమూర్తి సత్యశ్రీ, అదనపు ఎస్పీలు జె.వి.సంతోష్, సత్తిరాజు, లక్ష్మిపతి పాల్గొన్నారు.

## ఉత్తమ మునిసిపల్ కమిషనర్‌గా శివన్నారాయణ



**గురజాల, జనవరి 26 ప్రభాతవార్త:** గురజాల మున్సిపల్ కమిషనర్ వీఎల్ శివన్నారాయణ ఉత్తమ అధికారి అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం నరసరావు పేటలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. అధికారులు, సిబ్బంది అభినందించారు.

## దేశ నాయకులు ఆశయ సాధనకు కృషి చేయాలి

**-జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు బాపనపల్లి**

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు కృషి చేసిన నాయకుల,



భారతరాజ్యాంగాన్ని రూపొందించిన నాయకుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీప్రసాదరావు పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్యం కోసం పాటు పడిన నాయకులు త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు. అంబేద్కర్ మహనీయుడు అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం దేశనాయకులు అయిన మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టివి శివరామకృష్ణ, కె.భీమేశ్వరరావు, టి.ఉమామహేశ్వంరావు, బి.వెంకటేశ్వర్లు, బి.రోశయ్య, జి.పి.శేఖర్,పి.రామకృష్ణ, టి.మధకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యాశాఖాధికారిగా శ్రీనివాసరెడ్డి



**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** ఉత్తమ మండల విద్యాశాఖాధికారిగా కె.శ్రీనివాసరెడ్డి ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కె.శ్రీనివాసరెడ్డికి ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. శ్రీనివాసరెడ్డి మండలంలో అన్ని యాజమాన్య పాఠశాలలు సక్రమంగా పనిచేసేందుకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తుండడం, వివాదరహితుడిగా పేరు పొందడం ఉత్తమ విద్యాశాఖాధికారిగా ఎంపికయ్యేందుకు దోహదపడింది. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డిని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు పంపిణీ



**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ ఆధ్వర్యంలో వివేకానంద సమితి పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు సిహెచ్ విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ లయన్స్ స్వర్ణపురి మహిళాక్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు పరాశరం రంగవల్లి, బిజెపి పట్టణాధ్యక్షుడు గోవాడ చలపతిరావు, పి.శేషుకుమారి,బి.శబలాదేవి, జి.కృష్ణకుమారి, ఎం.అమరేశ్వరి, పి.లక్ష్మీకుమారి, కె.విజయలక్ష్మి, జి.శోభ, సరిత తదితర లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్‌లో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం భారత 76వ గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యుద్ధాల్లో వీర



మరణం పొందిన సైనికులకు నివాళిగా ఏర్పాటు చేసిన అమర్ జవాన్ స్థూపానికి ముందుగా నివాళులర్పించి జ్యోతి వెలిగించారు. విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ, ఎన్‌సీసీ పరేడ్ ఎంతగానో ఆకర్షించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ గడిచిన 76 ఏళ్లలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రంగాల్లో విస్తృతంగా అభివృద్ధి చెందిందన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలన్నారు. మహనీయుల త్యాగాల వల్లనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. యువత దేశ నాయకులను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని సూచించారు. విద్యార్థులు సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కనుగొన్నప్పుడే తమ దేశానికి వారు అసలైన సేవలు అందించినట్లవుతారన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రాథమిక హక్కులను ఎలాగైతే వినియోగించుకుంటున్నారో ప్రాథమిక విధులను కూడా అలాగే పాటించాలన్నారు. 1950 జనవరి 26 నుంచి మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. ఇదే రోజున బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయి మన దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటయిందని గుర్తు చేశారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించిందన్నారు. విద్యార్థులు యంగ్ ఇండియన్లుగా నిర్మించాలని కోరారు. విద్యార్థులు నూతన ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణలు సృష్టించవచ్చన్నారు. దేశాభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని, విద్యార్థులు అభివృద్ధి చెందితే దేశం కూడా అభివృద్ధి చెందినట్లేనని తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం సాధించడమే నిజమైన నివాళి

**-మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్**



పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త: రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ భావనలను ముందుకు తీసుకెళ్ళి సామాజిక న్యాయాన్ని సాధించడమే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహనీయునికి ఘనమైన నివాళి అని మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జిఎస్ రాయెల్ అన్నారు. స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. పాలక ప్రభుత్వాలు రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి, మను ధర్మాన్ని పాలనా వ్యవస్థలో అమలు చేయాలని చూడడం దుర్మార్గమన్నారు. అటువంటి చర్యలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు తుమాటి రమేష్, బేతాళ ప్రకాశరావు, కులనిర్మూలనా పోరాట సమితి నాయకుడు తోడేటి శ్రీనివాసరావు, న్యాయవాది గుమాస్తా సంఘం అధ్యక్షుడు బిళ్లా హేమంత్‌కుమార్, ప్రజా సంఘాల నాయకులు కొప్పుల విజయకుమార్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి : జైభీం సమూహం

**పొన్నూరు, జనవరి 26,ప్రభాతవార్త:** పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జైభీం సమూహం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ యూత్, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైభీం సమూహం నిర్వాహకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కొనసాగితే దేశ ప్రజలందరూ ఒకే జాతిగా కలిసి మెలసి సంతోషంగా జీవిస్తారన్నారు. దేశం అభివృద్ధి సాధించాలంటే రాజ్యాంగ బద్దంగా పాలన సాగాలన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ చేయకుండా ఉంటే....ఈ నాటికి దేశం అంతర్యుద్ధంలో మగ్గి ముక్కలైపోయేదన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని తెలుసుకొని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వేముల నిరీక్షణరాజు, గేరా సుబ్బయ్య, సుధాకర్, మస్తాన్, ఆగస్టీన్, శ్యామలరావు, శామ్యూల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న పట్టణ ఎస్ఐ జి సుబ్బారావు



**చిలకలూరిపేట,జనవరి26,ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణ ఎస్ఐగా పనిచేస్తున్న జి సుబ్బారావు చేసిన సేవలకు గుర్తింపుగా ఆదివారం జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా ఎస్పి కె శ్రీనివాసరావు సుబ్బారావుకు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించారు. సుబ్బారావు ఈ పురస్కారం అందుకోవడం పట్ల పట్టణ సిఐ పి రమేష్, పట్టణ ఎస్ఐలు, పట్టణ సిఐ కార్యాలయ సిబ్బంది సుబ్బారావుకు అభినందనలు తెలియచేశారు.

## వెంకటేశ్వర యోగా సేవా కేంద్రంలో ఆనంద మహోత్సవాలు

నరసరావుపేట టౌన్, జనవరి 26 ప్రభాతవార్త : వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ప్రకాష్‌నగర్ నందు ఆదివారం 183వ యోగా శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ఆనంద మహోత్సవాలు జరిగాయి. కార్యక్రమంలో యోగా గురువులు కాట్నంవారి శివప్రసాద్, శారద, గెల్లి శ్రీనివాసరావు, ప్రముఖులు బత్తుల మురళీ, మాగులూరి రమణారెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి రోజూ యోగా వలన రోగాలపాలైన శరీరం ఆరోగ్యంగా మారుతుందన్నారు.

## కారంపూడిలో ఘనంగా గణతంత్ర దినోత్స వేడుకలు

**కారంపూడి, జనవరి 26 ప్రభాతవార్త:** కారంపూడి మండలంలోని పలు పాఠశాలలు, కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి



జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కృషిని కొనియాడారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, ఏపీఓ కోటిరెడ్డి, వెలుగు సీసీ మల్లేశ్వరరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కారంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రమ్య జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ మల్లయ్య, వైద్యులు విజయ్‌నాయక్ సిబ్బంది పాల్గొన్నారు. ఒప్పిచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పుష్పలత - శివరామ్, కొండపల్లి చిన్న అప్పారావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో చిరుమామిళ్ల రామలక్ష్మయ్య, కొండపలిన్ల రవి, కేసానుపల్లి కృష్ణబాబు, పంగులూరి లక్ష్మయ్య, శ్రీనివాస రావు, పవన్, హరికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీచక్ర సిమెంటు ఫ్యాక్టరీలో ప్లాంట్ ఇన్‌ఛార్జి వి.రాజేంద్రప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అలనాటి మహనీయుల త్యాగఫలితమే గణతంత్ర వేడుకలు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఉత్తమ సీఐగా కారంపూడి సీఐ శ్రీనివాసరావు



**కారంపూడి, జనవరి 26 ప్రభాతవార్త:** ఉత్తమ సీఐగా కారంపూడి సీఐ శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఈ మేరకు నరసరావుపేటలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కారంపూడి సర్కిల్ పరిధిలోని కారంపూడి, దుర్గి, రెంటచింతల మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు కేసుల్లో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకోవడం వంటివి అవార్డుకు కారణమయ్యాయి. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు.

## ఉత్తమ ఈఓగా హనుమంతరావు



**కారంపూడి, జనవరి 26 ప్రభాతవార్త:** 76వ గణతంత్ర వేడుకల సందర్భంగా నరసరావుపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ ఉద్యోగిగా కారంపూడి ఎండోమెంట్ అధికారి కొల్లి హనుమంతరావు కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. హనుమంతరావు విధుల నిర్వహనలో బాధ్యతాయుతంగా వ్యవహరించినందుకు ఈ ప్రశంసాపత్రం అందుకున్నారని కలెక్టర్ తెలిపారు.

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా కోఆర్డినేటర్‌గా లివింగ్‌స్టన్

**కారంపూడి, జనవరి 26 ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ కమిషన్ పల్నాడు జిల్లా కోఆర్డినేటర్‌గా పోలేపల్లి లివింగ్‌స్టన్ ఎంపికయ్యారు. జిల్లా కోఆర్డినేటర్‌గా ఎంపికైన లివింగ్‌స్టన్‌ను కారంపూడి మండల నాయకులు అభినందనలు తెలిపారు. ఐక్యరాజ్యసమితి సార్వత్రిక మానవ హక్కుల కోసం మీ వంతు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## నేడు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



**వినుకొండ,జనవరి26,ప్రభాతవార్త:** నేడు పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం నందు ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆధ ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం జరగనుందని ఆయన కార్యాలయ వర్గ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని సమస్యలు ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## పేదలకు సేవ చేయడంలోనే నిజమైన తృప్తి : ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

వినుకొండ,జనవరి26,ప్రభాతవార్త: పేదలకు మేలు చేయడంలోనే నిజమైన తృప్తి ఉందని ప్రజా సేవకే నా జీవితం అంకితమని శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ



శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని పట్టణంలోని జూనియర్ కాలేజి క్రీడా ప్రాంగణం నందు ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీ.వీ ఆంజనేయులు ఆయన సతీమణి లీలావతి (ఫౌండేషన్ ఛైర్మన్) దంపతులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ముఖ్య అతిథిలుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ మెగా వైద్య శిబిరానికి వినుకొండ పట్టణంతోపాటు నియోజకవర్గం లోని ఐదు మండలాలకు చెందిన కంటి సమస్యలు ఉన ్న వృద్ధులు, ప్రజలు 5వేల మందికి పైగా హాజరయ్యారు. గుంటూరు శంకర్ కంటి వైద్యుల బృందం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.వీ లాలావతి దంపతులు, మక్కెన మల్లికార్జునరావులు శిబిరానికి హాజరైన వృద్ధులను ప్రజలను ఆప్యా యంగా పలకరించి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభావేదికపై నుంచి జీ.వీ మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలన్న భావనతో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్‌ను స్థాపించామ న్నారు. రాజకీయాలు, అధికారంతో నిమిత్తం లేకుండా నిర్విరామంగా 30ఏళ్ళుగా శివశక్తి ఫౌండేషన్ సేవలు అందించామని చెప్పారు. తనతోపాటు తన కుటుంబం కూడా శివశక్తి సేవలను కొనసాగిస్తారన్నారు. తనపై నమ్మకంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించిన వినుకొండ ప్రజలకు ఆజన్మాంతం రుణపడి ఉంటానని,వినుకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం మాట్లాడిన వక్తలు ఏమీ ఆశించకుండా పేదలకు శివశక్తి అందిస్తున్న సేవలు అభినందనీమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, ఎన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన వైద్య శిబిరం



**నరసరావుపేట, జనవరి 26 ప్రభాతవార్త :** కొండవీడు ఇ.యన్.టి.హాస్పటల్స్ లో ఆదివారం హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచితంగా చెవి, ముక్కు, గొంతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 225 మందికి వైద్యసేవలను అందించారు. 110 మందికి ఎండోస్కోపి చేశారు. 200 మందికి రక్త పరీక్షలు, 90 మందికి వినికిడి పరీక్షలను నిర్వహించారు. పది మందికి 30 శాతం రాయితీతో చెవిటి మిషన్‌లను అందజేశారు. మరో ఐదుగురికి తలతిరుగుడు పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు డాక్టర్ శ్రీవర్షిణి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ విష్ణురాజు, డాక్టర్ సుధీర్‌చంద్ర, ఆర్డియాలజిస్ట్ కోటేశ్వరరావు, రవికుమార్, భూలక్ష్మి, అనీల్, సిఈవో మస్తాన్‌రెడ్డి, డైరెక్టర్ కోటిరెడ్డి, మేనేజర్ మహేష్, ఫార్మసిస్ట్ స్వామి వైద్యసేవలను అందించారు.

## తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నరసరావుపేట, జనవరి 26 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, తెలుగుదేశంపార్టీ మెడికల్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు ఈ సందర్భంగా వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఎమ్మెల్యే డాక్టర్



చదలవాడ అరవింద్‌బాబు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలోనూ, మున్సిపల్ కార్యాలయంలోనూ, ఎంపిడిఓ కార్యాలయంలోనూ, ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. రిపబ్లిక్‌డే ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. బలహీనవర్గాల జీవితాలలో భారత రాజ్యాంగం వెలుగులు నింపిందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో పాటు విధులను అనుసరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు



**నకరికల్లు, జనవరి 26 ప్రభాతవార్త :** ఏపి మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన నకరికల్లులో అవగాహన సదస్సును నిర్వహించారు. సుప్రజ హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ గంగూరి సుప్రజ, డాక్టర్ చెరుకూరి రవితేజలు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. చిన్న పిల్లలు, మధ్య వయస్సు వారు, పెద్దవారిలో వచ్చే ఫిట్స్ రకాలను తెలియజేశారు. ప్రాథమిక చికిత్స అంశాలపై అవగాహన కల్పించారు. క్యాన్సర్ కారకాలను, స్త్రీ, పురుషులలో వచ్చే క్యాన్సర్ రకాలను తెలియజేశారు. నివారణ టీకాల గురించి వివరించారు. తరగతులకు హాజరైన ఆర్‌ఎంపి అండ్ పిఎంపి వైద్యులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు షేక్.బాజీ, షేక్.సైదా, నాగేశ్వరరావు, బాపతు చెన్నారెడ్డి, వీరాంజనేయులు, కేసరి నరసింహారెడ్డి, రమణారెడ్డి, ఆచారి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న పట్టణ సిఐ పి రమేష్



**చిలకలూరిపేట, జనవరి26, ప్రభాతవార్త:** పట్టణంలో శాంతి భద్రతలు కాపాడటంలోనూ, దొంగతనాలు అరికట్టడంలోనూ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలోనూ విశేష సేవలు అందిస్తున్న పట్టణ సిఐ పి రమేష్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆదివారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు,జిల్లా ఎస్‌పి కె శ్రీనివాసరావు చేతులమీదుగా ఉత్తమ సిఐ అవార్డును అందుకున్నారు. ఈ సేవా పురస్కారం అందుకోవడం పట్ల పట్టణ ప్రముఖులు, పట్టణ ఎస్ఐలు సిబ్బంది అభినందనలు తెలియచేశారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న తహశీల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్



**చిలకలూరిపేట,జనవరి26,ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణం, మండలంలోని ప్రజలకు రెవెన్యూ విభాగంలో అతికొద్ది కాలంలోనే విశేష సేవలు అందిస్తున్న స్థానిక తహసిల్దార్ షేక్ మహ్మద్‌హుస్సేన్ గణతంత్రదినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆదివారం జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. తహసిల్దార్ సేవా పురస్కారం అందుకోవడం పట్ల పట్టణ, మండలంలోని ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియచేశారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మునిసిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు



**చిలకలూరిపేట, జనవరి26, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మున్సిపల్ కమీషనర్‌గా పదవీ భాధ్యతలు స్వీకరించిన అతికొద్ది సమయంలోనే ప్రజా సమస్యల పరిష్కారంలో విశేష కృషి చేస్తున్న కమీషనర్ పి శ్రీహరిబాబు గణతంత్రదినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆదివారం జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు చేతులమీదుగా ఉత్తమ సేవాపురస్కారాన్ని అందుకున్నారు. కమీషనర్ ఈ సేవా పురస్కారం అందుకోవడం పట్ల మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ డిఈ షేక్ అబ్దుల్ రహీం, మేనేజర్, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియచేశారు.

## భారత రాజ్యాంగం ఎనలేనిది



**గుంటూరు విద్య,జనవరి 26,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగానికి ఒక విశిష్టత ఉందని,అలాంటి రాజ్యాంగాన్ని ప్రతి ఒక ్కరూ గౌరవించాలని,భారత రాజ్యాంగం ఇతర దేశాల రాజ్యాంగం కన్నా ఎనలేనిదని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ అన్నారు.పార్టీ జిల్లా కార్యాలయం లో పార్టీ అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ నేతృత్వంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యాలయంలో పార్టీశ్రేణులు కార్యకర్తల నడుమ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం గావించారు.కార ్యక్రమంలో స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాదిగ,నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,నగర ఉపాధ్యక్షులు గూడురు విజయమాదిగ,వన్‌టౌన్ అధ్యక్షుడు బల్లారపు శ్యామ్ మాదిగ,వన్‌టౌన్ అధ్యక్షులు ఆరుమళ్ళ చెంచు మాదిగ,టూటౌన్ అధ్యక్షులు ఇనుబర్ల సురేష్‌మాదిగ,మహిళా అధ్యక్షురాలు శివమ్మ,ఉపాధ్యక్షులు కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారత పౌరులు హక్కులతోపాటు బాధ్యతలను గుర్తుంచుకోవాలి



**గుంటూరు విద్య,జనవరి 26,ప్రభాతవార్త :** రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కులతోపాటు విధులు,బాధ్యతలను గుర్తెరిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని శ్రీమేధ విద్యాసంస్థల డైరెక్టర్ అన్నా నందకిషోర్ అన్నారు.76వ రిపబ్లిక్ డే సందర్భంగా స్థానిక కొత్తపేట లక్ష్మీభవన్ క్యాంపస్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో జెండా వందనం అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో జన్మించిన ప్రతిపౌరునికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని అనుభవించే హక్కు కల్పించిన రోజే గణతంత్ర దినోత్సవమన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ ఛైర్మన్‌గా ఏడుగురు సభ్యులు కమిటీ చే రాయబడిన భారత రాజ్యాంగం ఎంతో పటిష్టమైందన్నారు.కార్యక్రమంలో శ్రీమేధ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ తిరుపతిస్వామి,ఏఓ లావణ్య కుమార్‌తో పాటు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రముఖులకు ప్రశంసాపత్రాలు అందజేత

**నరసరావుపేట, జనవరి 26 (ప్రభాతవార్త) :** జాతీయ బాలల సైన్స్ జిల్లా సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న ఏపీ మధుకుమార్ గణతంత్ర దినోత్సవ వేడుకలలో కలెక్టర్ పి.అరుణ్‌బాబు చేతుల మీదుగా అవార్డును, సర్టిఫికెట్‌ను అందుకున్నారు. నూతన విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలను విద్యార్థులకు అందజేయడం, చిన్నారుల్లో విజ్ఞానశాస్త్రం పట్ల ఆసక్తిని పెంపొందించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న మధుకుమార్‌ను కలెక్టర్ అభినందించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే, జిల్లా విద్యాశాఖాధికారిణి చంద్రకళలు ఆయనకు అభినందనలు తెలిపారు.





**గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుబ్బరత్నమ్మకు ప్రశంసాపత్రం...**

పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకాయల సుబ్బరత్నమ్మకు ప్రశంసా అవార్డును అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధికి ఇదే స్ఫూర్తితో కృషి చేయాలన్నారు. తనతో పాటు విజయపురిసౌత్ శాఖా గ్రంథాలయ నిర్వాహకులు పలిమి కృష్ణ, వినుకొండశాఖ గ్రంథాలయ నిర్వాహకులు భూక్యా బద్రీనాయక్‌కు ప్రశంసాపత్రాలు లభించాయని వారు తెలియజేశారు.

**మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమశాఖ శకటానికి ప్రథమ బహుమతి...**

పల్నాడు జిల్లా మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమశాఖ శకటానికి ఆదివారం ప్రథమ బహుమతి లభించింది. అదే విధంగా స్టాల్స్ ప్రదర్శనలోనూ ప్రశంసాపత్రంతో పాటు మెమొంటోను బహుమతిగా పీడి ఆర్.కుముదినిసింగ్ అందుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం, వన్‌స్టాప్ సెంటర్, బాధిత మహిళలకు అందించే కౌన్సిలింగ్, వైద్య, న్యాయ, వసతి సహాయాలను స్కిట్ రూపంలో కార్యాలయ ఉద్యోగులు ప్రదర్శించారు.

# వాకర్స్ అసోసియేషన్ సేవలు ముదావహం

## -మునిసిపల్ కమిషనర్



**తెనాలి, జనవరి 26 (ప్రభాతవార్త):** చిన్నరావూరు పార్కును కేంద్రంగా చేసుకుని వాకర్స్ అసోసియేషన్ ద్వారా అందిస్తున్న సేవలు ముదావహమని మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న పేర్కొన్నారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చినరావూరు పార్కులో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న ముఖ్య అతిథిగా పాల్గొని వాకర్స్ క్లబ్ ద్వారా సభ్యులు అందిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వాకర్స్ క్లబ్ ద్వారా నిరుపేదలకు దుప్పట్లు అందించే విషయం సమిష్టి నిర్ణయం అని అన్నారు. గత సంవత్సరం క్రీడ పోటీలు నిర్వహించామని తెలిపారు. అనంతరం 125మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాకర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అమృతలూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అమృతలూరు, జనవరి 26, (ప్రభాతవార్త):** మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపిడిఓ బి మారుతీ.శేషమాంబ జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కె.నెహ్రూబాబు ప్రభుత్వ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని వివిధ పంచాయతీ కార్యాలయాల వద్ద అధికారులు ముఖ్యనేతలు జెండాను ఆవిష్కరించారు.ఆయా కార్యక్రమాల్లో తొలుత డా.బిఆర్.అంబేద్కర్, మహాత్మా గాంధీ, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద నెహ్రూబాబు మాట్లాడుతూ డా.బిఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 75సం.పూర్తి అయిందని తెలిపారు. రాజ్యాంగం ద్వారా మనం ఎన్నో హక్కులను, విలువలను పొందామని, మన రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రావర్ల నరేంద్రకుమార్, ఎంఇఓ2 కె.రమేష్‌బాబు, డిటి శివయ్య, మండల పరిషత్ కార్యాలయం, విద్యాసంస్థల కేంద్రం, రెవిన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోర్టు భవనాల సముదాయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తెనాలి, జనవరి 26 (ప్రభాతవార్త) :** స్థానిక కోర్టు భవనముల సముదాయంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు న్యాయమూర్తులు న్యాయవాదుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం రూపొందించి అవలంబించి తెచ్చుకుని 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నా, సమాజంలో ఇంకా కొన్ని అణగారిన వర్గాలకు రాజ్యాంగ ఫలాలు చేరువ కావడం లేదని, వారికి న్యాయం జరిగే దిశగా న్యాయ వ్యవస్థ మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉందని కోర్టు భవనముల సముదాయంలో జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేసిన న్యాయమూర్తులు న్యాయవాదులు తమ అభిప్రాయాలను ద్వారా వెల్లడించారు. న్యాయమూర్తుల సమక్షంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళం ప్రభాకర్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఎన్‌సిసి క్యాడెట్ల ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 11వ అదనపు జిల్లా జడ్జి డి.శ్రీనివాసులు, ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి ఐరంగం ప్రియదర్శిని, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్, ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వివేక్ వర్ధన్, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అన్నం పిన్నారావు, జనరల్ సెక్రటరీ హరిదాసు గౌరీశంకర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# టెక్నికల్‌గా రాణించే యువతీ, యువకులకు అమరాజ ద్వారా మెరుగైన అవకాశాలు

## -వేమూరు ఎమ్మెల్యే ఆనందబాబు

తెనాలి, జనవరి 26 (ప్రభాతవార్త) : కూటమి ప్రభుత్వం పెట్టుబడులను స్వాగతిస్తూ ప్రైవేట్ రంగానికి తగు ప్రాధాన్యం కల్పిస్తుందని ఈ క్రమంలో టెక్నికల్‌గా నైపుణ్యం గల యువత తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. స్థానిక ఎన్‌ఆర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం అమర్‌రాజా స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళా కార్యక్రమాన్ని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ, యువకులు ప్రైవేట్ రంగంలో లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అమర్‌రాజా గ్రూప్ ద్వారా టెన్త్, ఇంటర్, ఐటీఐ కోర్సులు చేసిన వారికి మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. అమర్ రాజ కంపెనీ సాధారణ స్థితిలో ప్రారంభమైన తమకున్న నైపుణ్యం నిర్వాహకులో ఉన్నతంగా ఎదిగిన తీరును వివరించారు. ఈ ప్రాంతానికి ఎమ్‌పిగా సేవలు అందించిన గల్లా జయదేవ్ ఎంతో మందికి తమ పరిశ్రమల ద్వారా అవకాశం కల్పించారని గత వైసిపి ప్రభుత్వం వ్యక్తిగత కక్ష ధోరణి అమర్‌రాజ సంస్థపై చూపించిందని, నేటి కూటమి ప్రభుత్వం ప్రైవేట్ రంగాల ద్వారా పెట్టుబడులను స్వాగతిస్తుందని అన్నారు. ఈ క్రమంలో స్కిల్స్ ఉన్న వారికి, జాబ్ తర్ఫీదు ఉన్న వారికి అమర్‌రాజ సంస్థ స్వాగతిస్తుందని అన్నారు. కంపెనీ ఇచ్చే శిక్షణ యువత ఉన్నతికి దోహదం పడగలదని అన్నారు. తెనాలి, వేమూరు నియోజకవర్గాల నుండి నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కళాశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ కార్యకలాపాల్లో ప్రజల భాగస్వామ్యం ఉండి తీరాలి

**గుంటూరు కల్చరల్, జనవరి 26,ప్రభాతవార్త :** ఆర్థిక రంగంలో సంపద సృష్టిలో కీలకపాత్ర పోషిస్తున్న సకల రంగాల శ్రమజీవులు రాజకీయరంగంలో కేవలం ఓటర్లుగానే మిగిలిపోకూడదని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో రాజ్యాంగంపై జరుగుతున్నదాడి అన్న అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు విజ్ఞప్తి చేసూ్త మాట్లాడారు. రాజ్యాంగం మనందరిదీ అంటూ ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. చర్చలో విశ్లేషకులు, ఇంజనీర్ సదాశివం మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో రాజ్యాంగ ఫలాలను దక్కించుకోవడానికి, తగిన విధంగా దాని అమలుచేయించటానికి ఉద్యమించేందుకు సామాన్య, మధ్యతరగతి, శ్రమజీవులు సిద్ధంగా ఉండాలన్నారు. చర్చలో న్యాయవాది అవధానుల హరి, సింగరయ్య, రామాంజనేయసూరి, ప్రసాద్, తదితరులు ప్రసంగించారు.

# శ్రీవాల్మీకి రచించిన శ్రీమద్రామాయణం మానవాళికి ఒక మార్గనిర్దేశం

**గుంటూరు కల్చరల్, జనవరి 26,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై కీశే ముప్పవరపు కేశవరావు శతజయంతిని పురస్కరించుకొని ఆయన కుమార్డు ముప్పవరపు వెంకట సింహాచలశాస్త్రి నిర్వహిస్తున్న శ్రీవాల్మీకి మహర్షి ప్రణీత శ్రీ మద్రామాయణ ప్రవచన నవాహ జ్ఞానయజ్ఞంలో భాగంగా రామాయణ ప్రవచన సుధాకర డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు, హైదరాబాద్ వారు ప్రవచనాన్ని ప్రారంభిస్తూ ఆయోధ్యాకాండలో 63నుండి కాండ సమాప్తి వరకు ప్రతి సన్నివేశాన్ని దర్శించినట్లు ప్రధాన కథాంశాలైన శ్రీరామలక్ష్మణుల వనవాస దీక్ష, వన ప్రయాణం, గుహుని ఆతిథ్యం, చిత్రకూట నివాసం, దశరథుని మరణం, శ్రీరాముని పాదుకల రాజ్యం వరకు అనేక ఉపమానాలతో అయోధ్యకాండను ముగించారు.

# నేటి నుండి మంత్రి నాదెండ్ల మనోహర్ వార్డుల పర్యటనలు



**తెనాలి, జనవరి 26 (ప్రభాతవార్త) :** పట్టణ అభివృద్ధిలో భాగంగా వార్డు స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల అవసరాలు తెలుసుకునే దిశగా వార్డు పర్యటనలు చేపట్టనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోమవారం నుండి వార్డులలో పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఐతానగర్ పేరంటాలమ్మ గుడి నుండి ఉదయం ఏడు గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందని, ఒకటి రెండు వార్డులలో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# కొల్లిపర మండలంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

**కొల్లిపర, జనవరి 26 ప్రభాతవార్త:** మండలంలో 76 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయం



వద్ద నున్న మహాత్మాగాంధీ విగ్రహానికి డిప్యూటి తహశీల్దార్ రాజేష్ పూలమాలలు వేసారు. జాతీయ జెండా ఎగురవేసి, జెండా వందనం చేసారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ విజయలక్ష్మి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కోటేశ్వరరావులు పతావిష్కరణ చేసారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాజేష్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహాత్ముల త్యాగాలు మరువరాదన్నారు. భారతదేశం ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే దేశం అభివృద్ధి చెందినట్లే నన్నారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థలలో జాతీయ జెండాలను ఎగురవేసారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి భీమవరపు పద్మావతి, సర్పంచ్ పిల్లి రాధిక, కొల్లిపర, ఇఓపిఆర్‌డి భార్గవ్, మాజీ ఎంపిటీసీ భీమవరపు సంజీవరెడ్డి, పరిపాలనా ధికారి ప్రతాప రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మూర్తి, ఆర్ఐ వంశీకృష్ణ, ఎఎస్ఓ మనోహర్‌రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా భాజపా కార్యాలయంలో జెండా వందనం వేడుకలు



**కొల్లిపర, జనవరి 26 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో 76 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. భారతీయ జనతాపార్టీ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర భారతీయ జనతాపార్టీ ఆదేశానుసారం "సంవిధాన్ గౌరవ్ అభియాన్" లో భాగంగా బీజేపీ నూతన మండల అధ్యక్షులు మండ్రు మురళీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆరిమండ రామిరెడ్డి చేతుల మీదుగా జెండా వందనం కార్యక్రమం జరిగింది. తరువాత నాయకులు మహాత్మాగాంధీ చిత్రపటానికి, డాక్టర్ బిఆర్.అంబేత్కర్‌కు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మాజీ అధ్యక్షులు మునగాల కృష్ణమూర్తి, డిఎన్.అశ్వనీకుమార్, యశ్వంత్, నాదెండ్ల మణికంఠ, భట్టిప్రోలు శ్రీను, వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు, బసివిరెడ్డి పాల్గొన్నారు.

# ఉత్తమ తహశీల్దారుగా మాచర్ల ఎమ్మార్వో కిరణ్‌కుమార్



**మాచర్ల, జనవరి 26 ప్రభాతవార్త:** ఉత్తమ తహశీల్దారుగా మాచర్ల ఎమ్మార్వో బి.కిరణ్‌కుమార్ ఎంపికయ్యారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టరు అరుణ్‌బాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఆయనతోపాటు నాగవల్లి, వీఆర్వో భాస్కర్‌లు కూడా ఉత్తమ అధికారులు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ప్రశంసాపత్రాలను అందుకున్న అధికారులను కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# ఉత్తమ ఉద్యోగిగా మాచర్ల హౌసింగ్ ఏఈ మరియదాసు



**మాచర్ల, జనవరి 26 ప్రభాతవార్త:** ఉత్తమ ఉద్యోగిగా మాచర్ల హౌసింగ్ ఏఈ సాతులూరి మరియదాసు ఎంపికయ్యారు. నరసరావు పేటలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టరు అరుణ్‌బాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఉద్యోగ విధుల్లో బాధ్యతాయుతంగా నడచుకోవడం వల్లనే ఈ అవార్డు వచ్చిందని, ఇది మరింత బాధ్యతను పెంచిందని మరియదాసు పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# కార్యకర్త మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే నివాళి



**మాచర్ల, జనవరి 26 ప్రభాతవార్త:** మాచర్ల మండలం జమ్మలమడక గ్రామానికి చెందిన వైకాపా నాయకులు గంగనబోయిన పుల్లయ్య మాతృమూర్తి లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఉత్తమ తహశీల్దార్‌గా గుమ్మడి సిద్ధార్థ



**కొల్లిపర, జనవరి 26 ప్రభాతవార్త:** కొల్లిపర మండల తహశీల్ధార్‌గా పనిచేస్తున్న గుమ్మడి సిద్ధార్థకు ఉత్తమ తహశీల్ధార్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన 76 వ గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తహశీల్ధార్ సిద్ధార్థకు ఉత్తమ తహశీల్ధార్‌గా ప్రసంశా పత్రాన్ని అందజేసారు. మండలంలో ప్రజా సమస్యల పరిష్కారంలో అత్యంత చొరవ తీసుకోవటంతో పాటు ఇటీవల జరిగిన రెవిన్యూ సదస్సులను పక్కాగా నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించారు. వీటిన్నటినీ దృష్టిలో ఉంచుకుని ఉత్తమ తహశీల్ధార్‌గా ఎంపికయ్యారు, ఈ సందర్భంగా సిద్ధార్థను డిప్యూటి తహశీల్దార్ రాజేష్, ఆర్ఐ వంశీకృష్ణ, ఎఎస్ఓ మనోహర్‌రెడ్డితో పాటు ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎస్ఐ కోటేశ్వరరావుతో పాటు కార్యాలయ సిబ్బంది. వివిధ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

# చక్రాయపాలెంలో కన్నుల పండువగా శ్రీగంగానమ్మ కొలుపులు

**కొల్లివర, జనవరి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చక్రాయపాలెంలో ఆదివారం శ్రీగంగానమ్మ కొలుపులు కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల ప్రజలు అధిక



సంఖ్యలో తరలివచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. పెద్దలు..పిల్లలు గారెలు..బూరెలు దండలు మెడలో వేసుకుని మొలకెత్తిన గింజల మూకుళ్ళను నెత్తిపై పెట్టుకుని అడుగులు మడుగులు పాటిస్తూ శ్రీగంగానమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకుని సుఖశాంతులతో వర్థిల్లాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు. పొంగళ్ళు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ కోటేశ్వరరావు ఆలయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో వేమూరు డీసీ ఉపాధ్యక్షుడు తోటా ఏడుకొండలు, సర్పంచ్ చందు బాబూరావు, గ్రామ పెద్దలు అడపాల నాగేశ్వరరావు, రెడ్రౌతు బాలరాజు, అమ్మిశెట్టి హరికృష్ణ, చందు బసవపున్నయ్య, చందు నాంచారయ్య, దివ్వెల మధుబాబు, చందు శ్రీనివాసరావు, చందు సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనలో రిపబ్లిక్ డే వేడుకలు

**గుంటూరు కల్చరల్, జనవరి 26, ప్రభాతవార్త :** రిపబ్లిక్ డే వేడుకలు స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కార్యాలయ ఆవరణలో విద్యావేత్త రామచంద్రరావు జాతీయజెండాను ఆవిష్కరించారు. తొలుత భారత రాజ్యాంగం ప్రపంచం మొత్తం గౌరవించేలా ఆశ్చర్యపడేలా రూపొందించిన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అందుకు సహకరించిన జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి సంస్థ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. రిపబ్లిక్ డే వేడుకల కార్యక్రమానికి విశ్లేషకుల ఆర్.వి.సింగరయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ మేధావులు, నిష్ణాతులు రూపొందించిన రాజ్యాంగంలో పేర్కొన్నట్లు అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా పంపిణీ కాకపోవడం బాధాకరమన్నారు. సంస్థ సభ్యులు విద్యావేత్త గాదె రత్నారెడ్డి, ఆర్.వి.సింగరయ్య లను ఘనంగా సత్కరించారు. సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# పట్టణంలో పలు పార్టీ కార్యాలయాలలో, పాఠశాలలలో, స్వచ్ఛంద సేవాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట, జనవరి26, ప్రభాతవార్త:** పట్టణంలో పలు పార్టీ కార్యాలయాలలో, పాఠశాలలలో, స్వచ్ఛంద సేవాసంస్థల ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయజెండాను పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్‌ఖాన్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. వికాస్ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జాతీయజెండాను పాఠశాల డైరక్టర్లు దండా పవన్‌కుమార్, దండా రోజశ్రీలు ఎగురవేశారు. గాంధీక్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ నాయకుడు వెల్లంపల్లి శ్రీరాములును సత్కరించి గాంధేయన్ అవార్డును చైర్మన్ ఘంటసాల బంగారుబాబు అందచేశారు. ఈ కార్యక్రమంలో పొట్టి రత్నబాబు, హైకోర్టు న్యాయవాది దగ్గుబాటి వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు శశికుమార్, వెల్లంపల్లి రవిశంకర్, పరాంకుశం శ్రీనివాసరావు, పసుమర్తి సత్యనారాయణ, కె ప్రవీణ్‌కుమార్, మద్ది గుర్నాధం, మురికిపూడి యశ్వంత్, సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. బిజెపి కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా అధ్యక్షుడు ఏలూరి శశికుమార్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి శ్రీనివాసరావు, నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, కస్తూరి వెంకటేశ్వర్లు, మల్లెల శివనాగేశ్వరరావు, యం మధుబాబు, ఉప్పాల భాస్కరరావు, గట్టా హేమకుమార్, పొత్తూరి బ్రహ్మానందం, గురుస్వామి, అంజిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

రోటరి కార్యాలయంలో జాతీయజెండాను రోటరి నాయకులు తోటకూర వేంకటనారాయణ, ఆళ్ల వేమనరెడ్డి, ఉప్పుటూరి ప్రసాద్, గల్లా సాంబశివరావు, పఠాన్ ముక్తార్ అహ్మద్‌లు ఏగురవేశారు. ఏయంజి పాఠశాలలో డాక్టర్ ఎస్ సత్యదీప్తి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏయంజి హైస్కూల్ హెచ్‌యం కె కృపాదానం, డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ సుకన్య, జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ అబ్రహం సామ్యేలు తదితరులు పాల్గొన్నారు. వేదపాఠశాలలో జాతీయ జెండాను పాఠశాల ప్రిన్సిపల్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ శ్రీగిరి పెర్సిస్వరూప, పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి, ఆపరేషనల్ డైరక్టర్ జోసప్, ప్రిన్సిపల్ సునీత, కో ఆర్డినేటర్ రోహిణి, టీనా, పార్థసారథి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు. చైతన్య లిటిల్స్ పాఠశాలలో

జాతీయ జెండాను పాఠశాల డైరక్టర్ ఈదర వెంకటగిరిష్‌బాబు ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులను ప్రిన్సిపల్ డి వెంకటలక్ష్మి, ఎఓ రామకృష్ణలు అందచేశారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మద్దినగర్ మదర్సాలో జాతీయ జెండాను తహసిల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాటన్ రెహమాన్, పఠాన్ ఖలీద్‌ఖాన్, ముక్తి అనస్, ఆర్మిబాజీ, బిలాల్, బారిసైదా, సిద్దిక్, ముజఫర్ తదితరులు పాల్గొన్నారు. ఆర్‌వియస్ సివిఎస్ హైస్కూల్‌లో జాతీయ జెండాను పాలకవర్గ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ కార్యదర్శి మైలవరపు వెంకట శివానందకుమార్, బచ్చు రామలింగేశ్వరరావు, సహయ కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నరు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ ఎగురవేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చుక్కా విన్సెంట్ పాల్, హాజీ షేక్ సలాం, పఠాన్ అబ్బాస్‌ఖాన్, యం ప్రసన్నకుమార్, షేక్ కరిమూన్, భవాని వెంకటేష్, హరిబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. సిఆర్ క్లబ్ ఆవరణలో జాతీయజెండాను క్లబ్ ఉపాధ్యక్షులు చెరుకూరి కాంతయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మక్కెన నరసింహరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. చౌదరయ్య పాఠశాలలో జాతీయ జెండాను పాఠశాల డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ ముప్పాళ్ల బలరామకృష్ణ తేజస్వి ని పాఠశాల డైరక్టర్లు,







ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముప్పాళ్ల హనుమంతురావు, ధనలక్ష్మి గ్రూప్ డైరక్టర్లు పాల్గొన్నారు. సిఆర్ కళాశాలలో జాతీయ జెండాను కళాశాల పాలకవర్గ డైరక్టర్ చుండి రంగనాయకులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మానం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ చైతన్య, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్స్ చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వాసవి ప్లాటినం, ఫ్యామిలీస్ గ్రేటర్ క్లబ్‌ల ఆధ్వర్యంలో కెఎల్ పాఠశాలలో జాతీయ జెండాను క్లబ్ అధ్యక్షుడు దామిశెట్టి నాగేంద్రం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం, తవ్వా నాగమల్లేశ్వరరావు, చిలకల చంద్రశేఖర్, కోటేశ్వరరావు, తేజ, ఆర్వపల్లి వెంకట సత్యనారాయణ, దామిశెట్టి హేమలత, గట్టా సాంబశివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊసా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రూపకల్పనలో అంబేడ్కర్ కృషి మరువలేము



**గుంటూరు విద్య, జనవరి 26, ప్రభాతవార్త :** సెయింట్ లారెన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ మేకల రవీంద్రబ్రాబు, డైరెక్టర్ శేషుకుమారి, సాయిశ్రీకర లు కలిసి జాతీయ పతాకం ఆవిష్కరించారు. భారతదేశ రాజ్యాంగ విశిష్టతలను గొప్పతనాన్ని విద్యార్థులకు సవివరంగా రవీంద్రబాబు వివరించారు. రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కృషి ఎనలేనిదన్నారు. స్కూల్ డైరెక్టర్ శేషకుమారి మాట్లాడుతూ భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని కలిగి ఉందన్నారు. అనంతరం పేరెంట్స్ విద్యార్థుల అకడమిక్ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం గావించారు. కార్యక్రమంలో ఎం.లక్ష్మి, ఎం.ఎల్.భారతి, అరుణ, ఇందిరా, శివపార్వతి, దత్తకుమారి, సంతోష్‌కుమార్, అంజలిదేవి, సీమ, అనిత, వాసవి సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# 7600కోట్ల జిఎస్టీ రెవిన్యూ లక్ష్యంగా పనిచేద్దాం

## -సెంట్రల్ జిఎస్టీ కమీషనర్ సాధు నరసింహారెడ్డి

**గుంటూరు విద్య, జనవరి 26, ప్రభాతవార్త :** జిఎస్టీ ఉద్యోగులు దేశ ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని 5జిల్లాల (ప.గో, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు) సెంట్రల్ ట్యాక్స్ కమీషనర్ సాధు నరసింహారెడ్డి సూచించారు. రిపబ్లిక్ డే సందర్భంగా స్థానిక కన్నావారితోటలోని జిఎస్టీ భవన్‌లో జాతీయ పతాకాన్ని కమీషనర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2024-25ఆర్థిక ఏడాదికి గుంటూరు కమీషనరేట్ కు 7600కోట్ల ఆదాయం లక్ష్యం కాగా, ఇప్పటికే 5370కోట్ల పన్నులు వసూలు చేసినట్లు కమిషనర్ తెలిపారు. కమీషనరేట్ లో పన్ను ఎగవేత 345కోట్లు ఉన్నట్లు గుర్తించగా, దానిలో 146కోట్లు ఇప్పటికే రాబట్టామన్నారు. అదనపు ఆదాయ సేకరణ, పన్ను ఎగవేత గుర్తింపు, అక్రమ వస్తువుల స్వాధీనం కోసం అధికారులు కృషిచేయాలని నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల డిపార్ట్‌మెంట్ లో ఎక్కడా లేనివిధంగా గుంటూరులో 12.39కోట్ల చట్ట విరుద్ధమైన సిగరెట్లు, గంజాయి, చైనీస్ వెల్లుల్లి లను దహనం చేసినట్లు తెలిపారు. దేశాభివృద్ధికి జెస్టీ ఆధాయం కీలకపాత్ర పోషిస్తుందని, ఉద్యోగుల పనితీరు దేశ పురోభివృద్ధిని ప్రభావితం చేస్తుందని వివరించారు. పన్ను రాబడికి అధికారుల కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో శాఖ గౌరవాన్ని కాపాడుతూ వృత్తి ధర్మాన్ని పాటించాలని నరసింహారెడ్డి ఉద్యోగులను కోరారు. ఈ సందర్భంగా అంకిత భావంతో పనిచేసిన అధికారులకు కమిషనర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. శాఖకు వారందించిన అద్భుతమైన సేవలను ప్రశంసించారు. తొలుత అధికారులు నిర్వహించిన పేరేడ్‌లో కమీషనర్ పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. నల్లపాడు కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు జానపదం, శాస్త్రీయ నృత్యాలతో అలరించారు. కాసుల కృష్ణంరాజు చేసిన మ్యాజిక్ షో, డ్రాగన్ షోలు ఉద్యోగులను మంత్రముగ్ధుల్ని చేశాయి.

# రైతు సంఘాల ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ

**నరసరావుపేట టౌన్, జనవరి 26 ప్రభాతవార్త :** రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన తెలియజేస్తూ రైతు సంఘాల ఆధ్వర్యంలో ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాల ర్యాలీని ఆదివారం నిర్వహించారు. మోడీ నియంతపాలనపై ఎంతవరికైనా పోరాడుతామని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు. మార్కెట్‌యార్డు నుండి ఓవర్‌బ్రిడ్జి, మల్లమ్మసెంటర్, శివునిబొమ్మ సెంటర్ అంబేద్కర్ సెంటర్, మున్సిపల్ కార్యాలయం మీదుగా గాంధీపార్కు వరకు నిరసన ర్యాలీ జరిగింది. దేశంలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పంటలకు డాక్టర్ స్వామినాధన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏపూరి గోపాలరావు, ఉలవలపూడి రాము, రెడ్ బాషా, కాసా రాంబాబు, నల్లపాటి రామారావు, ఉప్పలపాటి రంగయ్య, కామినేని రామారావు, రవిబాబు, షేక్.హుస్సేన్, మారుతీవరప్రసాద్, శిలార్, వైదన వెంకట్ పాల్గొన్నారు.

# ఉత్తమ తహశీల్దార్‌గా కెవి గోపాలకృష్ణ



**తెనాలి, జనవరి 26 (ప్రభాతవార్త) :** ఉత్తమ తహశీల్దార్‌గా గణతంత్ర దినోత్సవ వేళ అవార్డు అందుకున్న తెనాలి తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణను పలువురు ప్రముఖులు అభినందించారు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులో నిర్వహించిన 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో శాఖాపరంగా వివిధ విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి ప్రోత్సహించే క్రమంలో తెనాలి తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ శాఖ పరంగా అందించిన మెరుగైన సేవలకు గాను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ తహశీల్దార్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా తెనాలి పట్టణంలోని పలువురు తహశీల్దార్ గోపాలకృష్ణకు అభినందనలు తెలిపారు.

27-1Pg5.qxd:27-1Pg5.qxd 01/01/01 8:09 AM Page 1



# ఆ 90వేల మంది సరిహద్దులకే!

## ప్రభుత్వ వ్యయం తగ్గించే చర్యల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 26:** రిపబ్లికన్‌నేత డొనాల్డ్ ట్రంప్ పదవిచేపట్టినప్పటి నుంచి ప్రభుత్వ వ్యయాలు తగ్గించే కార్యాచరణ చురుగ్గా ముందుకు తీసుకువెళుతున్నారు. దేశంలో పన్నులు వసూళ్ళు చేసే ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసెస్‌లో కొత్తగా చేరిన 90వేల మంది ఏజెంట్లను సరిహద్దులకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. లాస్‌వేగాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన వెల్లడించారు. వారిలో 88 వేలమందికి ఉద్యోగాలు ఇవ్వడమో లేక నియమించుకునేందుకు ప్రయత్నించడమో చేసారు. ఇపుడు వారిని తొలగించడమో లేదా సరిహద్దులకు పంపించడమో చేసే ప్లాన్ వేస్తున్నట్లు తెలిపారు. వారికి తుపాకులు ఇచ్చి బోర్డర్స్‌కు పంపించడమే సరైన పని అని భావిస్తున్నట్లు ట్రంప్ అన్నారు. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన కొన్ని గంటల్లోనే ఫెడరల్ ఉద్యోగుల నియామకాలను 90రోజులపాటు స్తంభింపచేస్తూ ఆదేశాలు జారీ చేసారు. జాతీయభద్రత, ప్రజారక్షణ విభాగాలకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. కానీ ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ విభాగం మాత్రం ట్రంప్ కార్యవర్గం డిపార్టుమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ ఆదేశాలు ఇచ్చేవరకూ ఆపేయాలి. మరోవైపు ట్రంప్ కొత్తతరహా ఎక్స్‌టర్నల్ రెవెన్యూ ఆఫీస్ ప్రారంభిస్తున్నారు. విదేశాల నుంచి పన్నులు ఇతర మార్గాల్లోవచ్చే ఆదాయాలను అదే వసూలు చేస్తుంది. తాజాగా అమెరికాలో కొత్తప్రభుత్వం కెనడా, మెక్సికోలపై భారీగా ట్యారిఫ్ విధించనున్నది. వీటిని కూడా ఆ కార్యాలయమే చూసుకుంటుంది. మరోవైపు అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇంక్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యంచేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకంచేసారు. ఈక్రమంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. ఆ మెమోప్రకారం డైవర్సిటీ ఈక్విటీ ఇంక్లూజన్ సిబ్బంది అందరినీ వేతనంతోకూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు వెళ్లాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్‌పేజీలను కూడా ఈ గడువులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టంచేసారు. అదే సమయంలో డిఈఐ శిక్షనను తక్షణమే ముగించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

**ఇజ్రాయెల్‌కు ఎంకె-84 బాంబుల సరఫరాకు ఓకే:** గాజాలో విధ్వంస తీవ్రతను తగ్గించేందుకు గత బైడెన్ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పక్కనపెట్టారు. ఇజ్రాయెల్‌కు రెండువేల పౌండ్ల బరువున్న బాంబులను అమెరికా సరఫరాచేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయాన్ని శ్వేతసౌధం వర్గాలు వెల్లడించాయి. రానున్న రోజుల్లో దాదాపు 1800 ఎంకె-84 బాంబులను ఇజ్రాయెల్‌కు సరఫరాచేస్తారు. వీటిని బంకర్ బస్టర్లు అని కూడా పిలుస్తారు. ట్రంప్‌నిర్ణయాన్ని ఇప్పటికే పెంటగాన్‌ప్రతినిధులు ఇజ్రాయెల్‌కు వెల్లడించారు. గతంలో ఈ బాంబులను జనావాసాలపై వాడుతున్నారని ఆందోళనలు వ్యక్తం కావడంతో బైడెన్ వీటిని నిలిపేసారు. దీనితో అవి గోదాముల్లోనే ఉండిపోయాయి. ఈ నిర్ణయంతో ఇరుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇజ్రాయెల్‌స్వయంగా దేశంలో ఈ బాంబులను తయారుచేసుకోవాలని నిర్ణయించింది కొన్ని రక్షణ సంస్థలకు కాంట్రాక్టులు కూడా ఇచ్చింది. వాస్తవానికి గతంలోనే సుమారు 10వేలకుపైగా ఎంకె-84 బాంబులను ఇజ్రాయెల్‌కు సరఫరాచేసింది. అమెరికాలో ఇజ్రాయెల్ రాయబార మైక్ హెర్జోగ్ స్పందిస్తూ బైడెన్ నిర్ణయాన్ని ట్రంప్ రద్దుచేస్తారని ఆశాభావం వ్యక్తంచేసారు. తాజాగా ఎం-84 సరఫరాను పునరుద్ధరిస్తూ అమెరికానిర్ణయం తీసుకోవడంతో ఇపుడు మళ్లీ ఈ బాంబులు సరఫరా మొదలవుతుంది.

# ఢిల్లీ ఎన్నికలు దేశం మొత్తం జరిగే రాజకీయ పోరు!

## ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, జనవరి 26:** అసెంబ్లీ ఎన్నికలను మొత్తం దేశానికి జరుగుతున్న రాజకీయ పోరుగా భావించాలని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఈ ఎన్నికల్లో రెండు పరస్పర విరుద్ధ సిద్ధాంతాలమధ్య పోటీ నెలకొందని ఒకటేమో ప్రజాసంక్షేమంపై దృష్టిసారించగా మరొకటి కొంతమంది సంపన్నులకు ప్రయోజనం చేకూర్చుతోందని అన్నారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర సర్కారు గత ఏడేళ్లలో 400 నుంచి 500 మంది పారిశ్రామికవేత్తలకు చెందిన రూ.10 లక్షలకోట్ల రుణాలను మాఫీచేసిందని ఆరోపించారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును ఎలా ఖర్చుచేయాలో ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయని బిజెపి మోడల్‌ప్రకారం రూ.వేల కోట్ల ప్రజాసొమ్మును ఆ పార్టీ తన సన్నిహితులకు రుణాలుగా ఇచ్చి ఆ తర్వాత మాఫీచేస్తుందని, అదే ఆప్ మాత్రం సామాన్యులకు మేలు చేకూర్చేలా ఉచిత విద్యుత్ విద్య వైద్యం రవాణా సౌకర్యాలపై దృష్టిపెడుతుందని ఢిల్లీలోని ప్రతి ఇంటికీ నెలకు రూ.25వేల విలువైన ప్రయోజనాలు అందిస్తుందని కేజ్రీవాల్ అన్నారు. ఒకవేళ బిజెపిఅధికారంలోకి వస్తే స్థానికంగా ఆప్‌ప్రవేశపెట్టిన పథకాలన్నీ నిలిపివేస్తుందన్నారు. తాము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఉచితాలుగా బిజెపి పేర్కొంటున్నదని కేజ్రీవాల్ ఖండించారు. ఒకవైపు బడా వ్యాపారులకు భారీ రాయితీలిస్తూ మధ్యతరగతి ప్రజల్లో మాత్రం అపరాధ భావనను సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీబస్ వంటిపథకాలను నిలిపేస్తామని బిజెపి ఇప్పటికే చెప్పిందని. ఒకవేళ ఆప్ ఎన్నికైతే మీరు ఈ వ్యయాలను భరించాలా అని ప్రజలను ప్రశ్నించారు. 70స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి వచ్చేనెల ఐదున పోలింగ్ నిర్వహిస్తుండగా 8న ఓట్లలెక్కింపు చేపట్టనున్నారు.

# భారీ వర్షంతో కార్చిచ్చుప్రాంతానికి ఉపశమనం



**న్యూయార్క్, జనవరి 26:** అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లోని వేలభవనాలు భారీ విస్తీర్ణంలో అడవులు కార్చిచ్చుకు కాలి బూడిదైపోతున్నాయి. ఈ ప్రభావం తగ్గించేందుకు అగ్నిమాపక బృందాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నవేళ వరుణుడు కరుణించాడు. కార్చిచ్చు ప్రభావిత దక్షిణ కాలిఫోర్నియాలో ఈ సీజన్ తొలివర్షం నమోదయింది. కొత్తగా మంటలు చెలరేగకుండా ఈ వర్షం కట్టడిచేస్తుందని అంచనా వేస్తున్నారు. అదే సమయంలో కాలిపోయిన కొండప్రాంతాలనుంచి వచ్చే విషపూరిత బూడిద ప్రవాహం కొత్త సమస్యలు తెచ్చిపెట్టే ప్రమాదముందనే ఆందోళన మొదలయింది. అగ్నిప్రభావితప్రాంతాల్లో వృక్షాలను తొలగించడం, ధ్వంసమైన రోడ్లను బాగు చేయడం వంటిపనుల్లో లాసేంజెల్స్ కౌంటీ సిబ్బంది నిమగ్నం అయ్యారు. ఇదే సమయంలో ఈప్రాంతంలో వర్షం కురవనున్నదని వాతావరణశాఖ వెల్లడించింది. కార్చిచ్చు ప్రభావిత ప్రాంతాల్లో శనివారం రాత్రి చిన్నపాటి వర్షం మొదలుకాగా మరో మూడురోజులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కొన్నివారాలుగా ఉక్కిరిబిక్కిరి అవుతున్న అనేకప్రాంతాలకు ఈవర్షం ఊపిరిపోసినట్లయింది. మరోవైపు కొండ ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ సంభవిస్తే ధిశిలాలు బూడిద వంటివి దిగువప్రాంతాలను ముంచెత్తే ప్రమాదం ఉంది. ఇందుకోసం సిద్ధం కావాలని నేషనల్ వెదర్ సర్వీస్ వెల్లడించింది. కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బ్యాటరీలుభవన నిర్మాణ సామగ్రి ఫర్నీచర్లతోపాటు ఇతర వస్తువుల్లో ఉండే రసాయన పదార్థాలు అస్బెస్టాస్ ప్లాస్టిక్ సీసం వంటివి పర్యావరణంపై తీవ్రప్రభావం చూపనున్నాయనే ఆందోళన మొదలయింది. దీనితో ఈ కాలుష్య కారకాల ప్రభావాన్ని తగ్గించేందుకు స్థానిక ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నది.

# అమెరికా మాకు సైనిక సాయం ఆపలేదు

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**వాషింగ్టన్, జనవరి 26:** విదేశాలకు అగ్రరాజ్యం అందించే అన్ని రకాల సాయాలను 90 రోజులపాటు నిలిపేస్తూ కార్యనిర్వాహక ఆదేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం తమ దేశానికి అమెరికా సైనిక సాయం ఆపలేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. కష్టసమయంలో సానుకూల నిర్ణయం తీసుకున్నందుకు అగ్రరాజ్యానికి కృతజ్ఞతలు తెలిపారు. 'ప్రస్తుతం ప్రపంచ దేశాలకు సాయాలను ఆపేస్తున్నట్లు అమెరికా ప్రకటించడంతో నేను ఆందోళనకు గురయ్యాను. కానీ, భగవంతుడి దయ వల్ల మాకు అందించే ఆయుధాలను అగ్రరాజ్యం ఆపలేదు' అని జెలెన్‌స్కీ అన్నారు. కాగా, రష్యాతో యుద్ధంలో ఉక్రెయిన్ తన సైనిక అవసరాల్లో 40 శాతం అమెరికాపైనే ఆధారపడింది. ఇప్పటికే 725 మిలియన్ డాలర్ల ప్యాకేజీ, 988 మిలియన్ డాలర్ల సామగ్రిని అందజేస్తామని మాజీ అధ్యక్షుడు జోబైడెన్ గతంలో ఉక్రెయిన్‌కు హామీ ఇచ్చారు. వాషింగ్టన్ నుంచి కీవ్‌కు 2022 నుంచి ఇప్పటిరకు 62 బిలియన్ డాలర్ల ఆయుధాలు, ఇతర సాయం అందించారు. ఉక్రెయిన్‌కు మరో500మిలి యన్ డాలర్ల ఆయుధ సాయం అందిస్తున్నట్లు కొన్నాళ్ల క్రితంనాటి రక్షణమంత్రి ఆస్టిన్ ప్రకటించారు. దాదాపు మూడేళ్లుగా జరుగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. ఇటీవల ఆయన మాట్లాడుతూ యుద్ధం అనేది అసలు మొదలే కాకూడదని.. తాను అధ్యక్షుడిగా ఉంటే ఉక్రెయిన్‌లో సంక్షోభం వచ్చేది కాదని అన్నారు. త్వరలోనే దీనికి ముగింపు పలుకుతానని హామీ ఇచ్చారు. కీవ్‌లో శాంతి ఒప్పందంపై చర్చలకు రష్యా రాకపోతే.. ఆంక్షలు విధిస్తానని హెచ్చరించారు.

# మహాకుంభమేళా.. త్రివేణి సంగమంలో యుపి మాజీ సిఎం అఖిలేశ్‌యాదవ్ పుణ్యస్నానం



**లక్నో, జనవరి 26:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళా వైభవంగా సాగుతోంది. దేశవిదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. రోజుకు కోటి మందికి తగ్గకుండా కుంభమేళాలో పాల్గొంటున్నారు. ఆదివారం నాటికి కుంభమేళా ప్రారంభమై 14 రోజులు కాగా 14 కోట్ల మందికిపైగా ఈ మహా కుంభమేళాలో పాల్గొన్నారు. ఎంతోమంది ప్రముఖులు ఈ మహా కుంభమేళాకు తరలివస్తున్నారు. ఆదివారం భారత్‌కు చెందిన ప్రముఖ బాక్సర్ మేరీకోమ్ కుంభమేళాకు హాజరయ్యారు. కుంభమేళాలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందని ఆమె చెప్పారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేశ్‌యాదవ్ కూడా ఆదివారం కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. ఆ తర్వాత ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అఖిలేశ్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ మహా కుంభమేళాలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని చెప్పారు. అయితే ఈ కుంభ మేళాను రాజకీయం చేయడం కరెక్టు కాదని అన్నారు. పాలకులు గొప్పలకు పోకుండా కుంభ మేళాను కుంభమేళా లాగానే చూడాలని అన్నారు. కుంభమేళాకు వచ్చిన భక్తులకు ఆటల పోటీల్లో పాల్గొన్నట్లు ఉండకూడదని, అన్ని సవ్యంగా జరగాలని పేర్కొన్నారు. వృద్ధులకు సరైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

# దేశానికి బిజెపినేతలుచేసిందేమీలేదు..ప్రగల్భాలే..!

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, జనవరి 26:** భారత దేశం స్వాతంత్ర్యం సాధించడానికి తనకంటూ ఒక పరిపాలనా వ్యవస్థను ఏర్పరుచుకోడానికి కాంగ్రెస్ ఎంతో కృషిచేసిందని ఆపార్టీ అధినేత మల్లిఖార్జునఖర్గే పేర్కొన్నారు. ఇప్పటికి కూడా కాంగ్రెస్ రాజ్యాంగ రక్షణ దేశప్రజల్లో ఐక్యతకోసం నిరంతరం పోరాడుతోందని అన్నారు. కానీ దేశం కోసం ఏమీచేయని బిజెపినేతలు రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారని ఆందోళన వ్యక్తంచేసారు. బిజెపి ఆధ్వర్యంలోనికేంద్ర ప్రభుత్వం దేశంలో రాజ్యాంగ విలువలనుతుడిచిపెడుతోందని అన్నారు. ముఖ్యంగా మహిళల హక్కులను అణగదొక్కడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భారత్‌నుప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దుతాయని ప్రధాని పదేళ్లుగా చెపుతున్నారు. మనదేశం ఐదోస్థానానికి మించి ముందుకువెళ్లడంలేదని ఆగ్రహం వ్యక్తంచేసారు. కాంగ్రెస్ నేతృత్వంలోనియుపిఎ అధికారంలో ఉన్నపుడు భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఉంటే బిజెపి దానిని ఐదో స్థానానికి తగ్గించిందన్నారు. బిజెపినేతలు ప్రగల్భాలేకానీ దేశానికిచేసిందేమీ లేదన్నారు. కేంద్రం పేదప్రజలను చిన్నచూపు చూస్తూ ధనవంతులకు గరిష్ఠప్రయోజనాలు, సౌకర్యాలు కల్పిస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ ఇండోర్‌లో గాంధీభారత్ అనే కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. దేశ స్వతంత్రతను దెబ్బతీస్తూ స్వాతంత్ర్య సమర యోధులను విమర్శిస్తూ బిజెపిచేస్తున్న కుట్రలను ప్రజలకు వెల్లడిస్తామన్నారు. ప్రధానిమోడీ పాలనలో స్వయంప్రతిపత్తికల ఎన్నికల సంఘం ఈడీ, సిబిఐ తదితర వాటిలో రాజకీయ జోక్యం ఆనవాయితీగా మారిందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అక్రమాలకు అడ్డులేకుండాపోతోందని ఖర్గే ఆగ్రహం వ్యక్తంచేసారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారరని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశధోరణి కారణంగా పార్లమెంట్ సమావేశాలు కూడా సరైన పద్ధతిలో జరగట్లేదని అన్నారు. ఎస్టీ, ఎస్సీ,ఒబిసి మైనార్టీలను రెండోతరగతి పౌరులుగా చూస్తున్నారని అన్నారు.

# గ్రీన్‌లాండ్ కోసం డెన్మార్క్ ప్రధానికి బెదరింపులు

## ఆ దేశాన్ని సుంకాలతో శిక్షిస్తానన్న ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 26:** అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన కొన్ని రోజులకే డొనాల్డ్ ట్రంప్ ఇతర దేశాలపై బల ప్రదర్శనకు దిగుతున్నారు. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్‌పై ట్రంప్ బెదరింపులకు పాల్పడ్డారని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. డెన్మార్క్‌ను సుంకాలతో శిక్షిస్తానని ట్రంప్ ఫోన్ కాల్‌లో హెచ్చరించినట్లు ఆ కథనం పేర్కొన్నది. ఇటీవల వీరిద్దరి మధ్య 45 నిమిషాలపాటు సాగిన ఫోన్ కాల్ సంభాషణలో అధ్యక్షుడు ట్రంప్ తప అభిప్రాయాలను ఘాటైన స్వరంతో వినిపించారని సంబంధిత అధికారులు చెబుతున్నారు. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ మాటన్ని డెన్మార్క్ ప్రధాని తోసిపుచ్చటంతో, ట్రంప్ మాటల ధోరణి వేరే విధంగా మారిందని, ఒక దశలో బెదరింపులకు పాల్పడ్డారని ఆ అధికారులు పేర్కొన్నారు. ఇద్దరి మధ్య వాగ్వాదం కూడా చోటుచేసుకుందని, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నామని ట్రంప్ చెప్పినట్లు సమాచారం. అయితే దానిని అమ్మడంపై తమకు ఎలాంటి ఆసక్తి లేదని డెన్మార్క్ ప్రధాని సమాధానమిచ్చారట. ఫోన్‌కాల్‌లో ట్రంప్ సంభాషించిన తీరుకు తాము దిగ్భ్రాంతికి గురయ్యాయమని అధికారులు వెల్లడించారు. డెన్మార్క్ తిరస్కరణతో అమెరికా నుంచి ప్రతీకార చర్యలు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

# అవినీతికేసులో రాజపక్ష కుమారుడి అరెస్టు



**కొలంబో, జనవరి 26:** అవినీతికేసులో శ్రీలంక మాజీ దేశాధ్యక్షుడు వమీంద రాజపక్స కుమారుడు యోషితా రాజపక్షను అరెస్టుచేసారు. ఒక స్థిరాస్థికొనుగోలు కేసులో యోషితా రాజపక్స పాత్ర ఉన్నట్లు ఆరోపణలున్నాయి. బెలియట్టాప్రాంతంలో తన స్వంత ఇంట్లో మాజీ నేవీ అధికారి అయిన యోషితాను అదుపులోకి తీసుకున్నారు. 2015 కంటే ముందు తండ్రి మహింద రాజపక్ష అధికారంలో ఉన్న సమయంలో యోషితా ఒక స్థిరాస్థికొనుగోలు విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు అభియోగాలున్నాయి. కాగా మహిందకు ముగ్గురు కుమారులున్నారు. వారిలోయోషితా రెండో వ్యక్తి. ఇదే ఆస్థికొనుగోలు అంవంలోమరో మాజీ అధ్యక్షుడు గోటబయ రాజపక్షను కూడా విచారించారు. తనకు సెక్యూరిటీ కల్పించాలని కోరుతూ ప్రాథమిక హక్కుల కింద మహింద రాజపక్ష సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు. ఈనేపథ్యంలో ఆయన కుమారుడిని అరెస్టు చేయడం శ్రీలంకలో సంచలనంగా మారింది. గత ఏడాది నవంబరులో అనురకుమార దిశనాయకే శ్రీలంక అధనయక్షుడుగా ప్రభుత్వం ఏర్పాటుచేసారు. మహింద పెద్దకుమారుడు నమల్ రాజపక్షను కూడా వేరొక స్థిరాస్థికేసులో పోలీసులు విచారణచేసారు. మహింద రాజపక్ష పదవీకాలం 2005నుంచి 2015 మధ్య ఎవరు అవినీతికి పాల్పడినట్లు రుజువయినా వారిని అదుపులోకి తీసుకుంటామని విచారణ అధికారులు చెపుతున్నారు.

# గణతంత్ర వేడుకలకు తొలిసారిగా మణ్ణన్ తెగ గిరిజన రాజు



**న్యూఢిల్లీ, జనవరి 26:** గణతంత్ర దినోత్సవ వేడుకలకు మొట్టమొదటిసారిగా ఒక కేరళ గిరిజన రాజు హాజరయ్యారు. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన ఈ వేడుకల్లో కేరళనుంచి ఒకగిరిజన రాజు సతీసమేతంగా హాజరయ్యారు. దేశ చరిత్రలో ఈ గిరిజన రాజు హాజరుకావడం ఇదే మొదటిసారి. ఆయనపేరు రామన్ రాజ మణ్ణన్. కేరళలో మణ్ణన్ తెగకు ఆయన రాజు. ఆదివారం భారత 76వ గణతంత్ర వేడుకలకు ఆయన అతిథిగా వచ్చారు. కేంద్రం తరపున షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు వెనుకబడిన తరగతుల సంక్షేమమంత్రి ఒఆర్‌కేలు ఆయనను వేడుకలకు ఆహ్వానించారు. ఒక గిరిజన రాజును భారత రిపబ్లిక్ వేడుకలకు ఆహ్వానించడం ఇదే తొలిసారి. రాజమణ్ణన్ కేరళలో ఉన్న ఏకైక గిరిజనరాజు. కేంద్రం ఆహ్వానంతో ఆయన తన సతీమణితో కలిసి ఢిల్లీకి చేరారు. ఢిల్లీలోని పలు ప్రాంతాలు కూడా సందర్శించారు. రిపబ్లిక్‌డే వేడుకల్లో పాల్గొన్న మణ్ణన్ తిరిగి ఫిబ్రవరి 2న కేరళకు వెళతారు. గిరిజన సంక్షేమశాఖ ఆయన ప్రయాణ ఖర్చులు భరిస్తున్నదని మంత్రి ఒఆర్‌కేలు చెప్పారు. కాగా వేడుకల్లో ఒఆర్‌కేసలు మణ్ణన్ సామాజికవర్గానికి చెందిన సాంప్రదాయ దుస్తుల్లో వచ్చారు. ఈ తెగకు చెందిన 300 కుటుంబాలకు రాజుగా రాజమణ్ణన్ కొనసాగుతున్నాడు. ఇడుక్కిజిల్లాలో ఆతడు నివసిస్తాడు. మణ్ణన్ తెగకు చెందిన వివిధ కార్యక్రమాలు పండుగల్లో రాజుకు ప్రత్యేక స్థానం ఉంటుంది.రామన్ రాజమణ్ణన్ 2012లో ఆర్యన్ రాజమణ్ణన్ మరణించిన తర్వాత తన తెగకు ఆయనేరాజుగా పాలిస్తున్నాడు. రాజయినా కూడా ఆడంబరాలకు పోని రాజమణ్ణన్ సాదాసీదా రైతుగానే కొనసాగుతున్నాడు. ఆతనికి రాజభవనంకానీ, రథం కానీలేవు. తన కుటుంబంతో కలిసి ఒక చిన్న ఇంట్లో ఉంటున్నాడు. స్థానికంగా తెగలో ఆయనకు ప్రత్యేక హక్కులు విధులు అంటూ ఏమీ ఉండవు. తెగ బయటి వారితో తెగకు సంబంధించిన వ్యవహారాలను మాత్రమే ఆయన పర్యవేక్షిస్తారు. అందుకు నలుగురు ఉపరాజులు, ఒక రాకుమారుడు, 50 మందిసభ్యుల మంత్రిమండలి తోడ్పాటునిస్తుంది.

# 100వ రాకెట్ సమయంలో డైరెక్టర్‌గా ఉండటం పూర్వజన్మ సుకృతం

## షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్



శ్రీహరికోటలో మీడియాతో మాట్లాడుతున్న డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, సిఐఎస్‌ఎఫ్ గౌరవ వందనం స్వీకరిస్తున్న డైరెక్టర్

**శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి 100వ రాకెట్ ప్రయోగం జరుగుతున్న సమయంలో తాను ఇక్కడ డైరెక్టర్‌గా పనిచేయడం పూర్వజన్మ సుకృతమని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో ఎంతో ఉద్విగ్నతతో మాట్లాడారు. రాజరాజన్ ఆధ్వర్యంలో షార్ నుంచి ప్రపంచ అగ్ర దేశాలతో పోటీపడే రాకెట్ ప్రయోగాలు జరిగాయి. ఈ నెల 29న జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15 పేరుతో 100వ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీహరికోట ఇంత అభివృద్ధి చెందడానికి కారకులైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ స్థలాన్ని ఎంపిక చేసిన అంతరిక్ష పరిశోధకులు, గతంలో పనిచేసిన ఛైర్మన్లు, డైరెక్టర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లు, ఎంతోమందికి రుణపడి ఉన్నట్లు చెప్పారు. షార్‌లో పనిచేయడం ఒక అదృష్టమని, అందులోనూ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 100వ రాకెట్ ప్రయోగ సమయంలో తాను డైరెక్టర్‌గా ఉండటం మరచిపోలేని జ్ఞాపకమన్నారు. 100వ రాకెట్ ప్రయోగం సందర్భంగా శ్రీహరికోటలో తుది ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఇక్కడ తాను డైరెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలోనే ఇస్రో కోసం కేంద్రప్రభుత్వం వేల కోట్లు నిధులు మంజూరు చేసిందని, అందులో మూడవ ప్రయోగ వేదిక ఒకటన్నారు. శ్రీహరికోట నుంచి కొత్త ఛైర్మన్ నారాయణన్ ఆధ్వర్యాన ప్రస్తుతం ఈ ప్రయోగం జరుపుతున్నామని ఆయన చెబుతూ గత ఏడాది స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానానికి శ్రీహరికోట నుంచి ప్రయోగించిన రాకెట్ విజయవంతం కావడం మరచిపోలేనిదన్నారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము రిపబ్లిక్‌డే సందర్భంగా ఈ గఘనవిజయాన్ని ప్రస్తావించారని గుర్తు చేశారు.

షార్‌లో జరిగే ప్రతి గగన్‌యాన్ పరిశోధనకు ప్రధాని నరేంద్రమోడీ వంటి వారు పూర్తి సహకారం అందిస్తు న్నారని చెప్పారు. రాజరాజన్ వెంట డిడి పి.గోపీకృష్ణ, పిఆర్‌ఓ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తబడ్జెట్‌లోనే నూతన లేబర్‌కోడ్‌ల ప్రతిపాదనలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** ప్రధాని మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రానున్న బడ్జెట్‌లో కొత్త కార్మిక స్మృతిని ప్రవేశపెడుతోంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రాబోయే బడ్జెట్‌లో ఈ లేబర్‌కోడ్‌లను దశలవారీగా అమలుచేసే ప్రణాళికను ప్రకటించవచ్చని అంచనా. కొత్త లేబర్‌కోడ్‌లు మూడుదశల్లో వస్తాయి. ఉద్యోగులకు రోజువారి పనిగంటలు పెరుగుతాయి. అలాగే వారానికి నాలుగురోజులే పని చేసే అవకాశం ఉంటుంది. పిఎఫ్‌కోసం కట్‌చేసే సొమ్ము పెరిగితే ప్రతినెలా వచ్చే జీతం తగ్గుతుంది. ఈ కోడ్‌లు అమలుకు మేనేజ్‌మెంట్లకు కొంత గడువు ఇస్తారు. మూడుదశల్లో అమలు చేస్తారు. 2025-26 బడ్జెట్‌లోనే ప్రభుత్వం ఈకోడ్‌లనుప్రకటిస్తే వచ్చే ఆర్థికసంవత్సరంలో అమలుకు వస్తుంది. ఈ లేబర్‌కోడ్‌లు అటు యాజమాన్యాలకు అనువుగా ఉండటమేకాకుండా ఇటు ఉద్యోగులకు మెరుగైన సామాజికభద్రత కల్పించగలవని చెపుతున్నారు.

మొదటిదశలో 500కంటే ఎక్కువమంది ఉద్యోగులున్న పెద్ద కంపెనీలు ఈకోడ్‌లను అనుసరించాలి. రెండో దశలో 100 నుంచి 500 మంది ఉద్యోగులున్న మధ్యతరహా కంపెనీలను ఈ పరిధిలోకి తెస్తారు. మూడోదశలో 100 మందిలోపు ఉద్యోగులున్న చిన్న కంపెనీలపై ఈ కోడ్‌లు అమలుచేస్తారు. ఈ లేబర్‌కోడ్ కొత్తనియమాలు పథకం ప్రకారం ఈ నిబంధనలు అమలుచేయడానికి చిన్న సంస్థలకు సుమారు రెండేళ్లు పడుతుంది. దేశ వ్యాపార నిర్మాణంలో 85శాతం ఎక్కువ వాటా ఎంఎస్ ఎంఇలదే. ఈ కోడ్‌లు అమలుకు రాష్ట్రాలతో కేంద్రం చర్చలు జరుపుతోంది. పశ్చిమబెంగాల్, ఢిల్లీ వంటి రాష్ట్రాలతో ముసాయిదా నిబంధనలు ఖరారు చేసేపనిలో కార్మికశాఖ బిజీగా ఉంది. మొదటిదశలో వేతనాలు, సామాజిక భద్రత కోడ్‌ను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే మార్చినాటికి అన్ని రాష్ట్రాలతో ముసాయిదా నిబంధనలు ఖరారు చేయాలని కేంద్రం యోచిస్తోంది.

# పంజాబ్, హర్యానాల్లో రైతు ట్రాక్టర్ల ర్యాలీ



**చండీగఢ్, జనవరి 26:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా పంజాబ్‌రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. తమ పంటలకు కనీస మద్దతుధరపై కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్‌చేసారు. గణతంత్ర దినోత్సవం రోజున కేంద్రానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ట్రాక్టర్లతో రైతులు నిరసనలు తెలపాలని సంయుక్త కిసాన్‌మోర్చా జనవరి 8న పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఆదివారం పంజాబ్ హర్యానాలతోపాటు పలురాష్ట్రాల్లో రైతులు ట్రాక్టర్లతోర్యాలీ నిర్వహించారు.2024 ఫిబ్రవరి 13నుంచి పంజాబ్ హర్యానా సరిహద్దులోని ఖనౌరిలో రైతులు నిరసన కొనసాగిస్తున్నారు. పంటలకు కనీస మద్దతు ధరతోపాటు రుణమాఫీ, రైతులు కార్మికులకు పింఛన్లు 2021లో లఖింపూర్‌ఖేరీ హింసా బాధితులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే 2020 నుంచి 2021వరకూ ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన నిరసనలకంటే పెద్దఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సంయుక్త కిసాన్‌మోర్చా మళ్లీ హెచ్చరించింది.

# జపాన్ టెక్నిక్‌తో కుంభమేళాలో స్వచ్ఛవాయువులు



**ప్రయాగరాజ్, జనవరి 26:** యూపిలోని ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలోజరుగుతున్న ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక మేళాకు యుపి ప్రభుత్వం స్వచ్ఛమైన గాలి వచ్చేందుకు కూడా ఏర్పాట్లు చేసింది. మహాకుంభమేళాకు కోట్లాదిభక్తజనం పోటెత్తుతున్నా స్వచ్ఛమైన గాలికి కొదవలేదు. కారణం జపనీస్ టెక్నిక్ అమలుచేస్తున్నారు. కుంభమేళా జనవరి 13న ప్రారంభం కాగా ఈ మహాఘట్టంకోసం యోగి సర్కారు రెండేళ్లక్రితమే కసరత్తుప్రారంభించింది. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ మియావాకి అనే జపనీస్ సాంకేతికతతో ప్రయాగరాజ్‌పరిధిలో చిట్టడివిని తయారు చేసింది. నగరంలో పదిచోట్ల 18.50ఎకరాల ఖాళీ భూమిలో ఐదు లక్షలకుపైగా 63 రకాల మొక్కలు నాటారు. ఆమొక్కలు ఇపుడు చెట్లుగా ఎదిగి ప్రతిరోజూ స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను వాతావరణంలోకి వదులుతున్నాయి. మియావాకి టెక్నిక్‌తో ప్రయా గరాజ్ మున్సిపాలిటీ సుమారు రూ.6కోట్లను ఖర్చుచేసింది. తక్కువప్రదేశంలో ఎక్కువ సం ఖ్యలో మొక్కలను నాటి పెంచడమే మియావాకి టెక్నిక్ ప్రత్యేకత. ఈ ప్రాజెక్టులో మర్రి, రావి, వేప, చింత, ఉసిరి, రేగి, వెదురు వంటి 63 రకాల చెట్లు ఉన్నాయి. వీటినిర్వహణ కాంట్రాక్టును మూడేళ్ల వ్యవధితో ఒక కంపెనీకి అప్పగించారు.

27-1Pg6exHMNWJQE.qxd:27-1Pg6exHMNWJQE.qxd 01/01/01 9:25 AM Page 1



## పద్మ పురస్కార గ్రహీతలకు సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పద్మ పురస్కారాలకు ఎంపికైన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, కళాకారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. వైద్యరంగంలో అందించిన సేవలకు గాను పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్న గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్, ఏఐజీ హాస్పటల్స్ వ్యవస్థాపకులు డాక్టర్ దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి కి అలాగే, పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన నటులు, ఎమ్మెల్యే బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ద్వారా సామాజిక సేవారంగంలో ఉన్న నందమూరి బాలకృష్ణ కి, పద్మశ్రీకి ఎంపికైన సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మకి , దళిత నాయకులు, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కి ఇంకా విద్య, సాహిత్య రంగంలో ఎనలేని కృషి చేసి పద్మ శ్రీ పురస్కారానికి ఎంపికైన కెవెల్ కృష్ణకి, వాదిరాజు రాఘవేంద్రాచార్య పంముఖి కి శుభాకాంక్షలు తెలిపారు. తమ నటన,అభినయంతో కోట్లాది ప్రేక్షకుల మనసులు గెలిచిన కళామతల్లి ముద్దుబిడ్డలు పద్మభూషణ్‌కు ఎంపికైన ఎస్ అజిత్ కుమార్, శోభన చంద్రకుమార్‌కి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు చెప్పారు. బుర్రకథ కళాకారులు, జానపద కళాకారులను ఎందరినో తెలుగునేలకు అందించిన స్వర్గీయ మిరియాల అప్పారావు కి మరణానంతరం పద్మ పురస్కారం లభించడాన్ని వారి సేవలకు దక్కిన గౌరవంగా ముఖ్యమంత్రి కొనియాడారు.



కనక దుర్గమ్మపై శంకర నారాయణ రచించి పాట ఆడియోను విడుదల చేస్తున్న దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్

## కనక దుర్గమ్మపై శంకర నారాయణ రచించిన పాట ఆడియో విడుదల

**విజయవాడ,జనవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** సకల జన శ్రేయసీ,అమ్మలకు అమ్మ శ్రీకనకదుర్గమ్మ కీర్తించడమంటే అనంత అలౌకికానందం పొందడమని ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖ కమీషనర్ రామచంద్రమోహన్ అన్నారు.అమ్మవారిని స్తుతిస్తే రాసే భక్తిగీతాలకు దేవాదాయశాఖ ప్రోత్సహిస్తోందన్నారు. ప్రముఖ పాత్రికేయుడు హాస్య బ్రహ్మ డాక్టర్ శంకర నారాయణ కనక దుర్గమ్మ పై రచించిన పాట ఆడియోను ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖ కమీషనర్ రామ చంద్రమోహన్ ఆదివారం కనకదుర్గమ్మ ఆలయం లోని తమ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంతో తన్మయంతో ఈ పాటను రచించిన హాస్యబ్రహ్మ శంకర నారాయణ అభినందనీయులన్నారు. దుర్గమ్మ పై మరిన్ని రచనలు చేస్తే తాము ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు. కొన్నేళ్ల క్రితం శంకర నారాయణ రచించిన కనక దుర్గ శతకం చూసి సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

ఈ రోజు ఆవిష్కరిం చిన శంకరనారాయణ పాటను స్వరపరిచి, గానం చేసిన పాటల రచయిత రాయారావు విశ్వేశ్వర్ రావును, పాటకు సంగీతం అందించిన దోర్బల లిఖిత్‌ను, రాయారావు శివానీని అభినందించారు.



సలామ్ సైనికా 'సినిమా ట్రైలర్ ను విడుదల చేసి ప్రసంగిస్తున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు

## సలామ్ సైనికా సినిమా ట్రైలర్‌ను విడుదల చేసిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రక్షణ కోసం అహర్నిశం శ్రమిస్తున్న మన దేశ సైనికులు వారి కుటుంబాల సంక్షేమం ఇతివృత్తంగా చిరుగుపాటి క్రియేషన్స్ బ్యానర్ పై చిగురుపాటి సుబ్రమణ్యం దర్శకత్వంలో నిర్మించిన దేశభక్తి పూరిత`సలామ్ సైనిక్తా చిత్రం ట్రైలర్ ను ఆదివారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలో రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు విడుదల చేశారు.అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ సలామ్ సైనికా చిత్రం దేశం లోపల వెలుపలా శత్రువులతో పోరాడి మరణించే మన సైనికుల విషయంలో ప్రతి భారతీయుడు ఎటువంటి బాధ్యతతో ఉండాలనే ఇతివృత్తంతో కూడినదని చెప్పారు.శత్రువులతో పోరాడే సమయంలో దురదృష్ట వశాత్తు ఎవరైనా సైనికులు చనిపోతే దేశం కోసం వారు చేసిన త్యాగాన్ని దేశ ప్రజలు పూర్తిగా గుర్తించి అలాంటి కుటుంబాలు నిర్లక్ష్యానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత దేశ పౌరులమైన మనందరిపైనా ఉందనే విషయాన్ని గుర్తు చేసే రీతిలో ఈచిత్ర నిర్మాణం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈసినిమా మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే చిత్రీకరించారని దీనిలో 200 మంది వరకూ కొత్త నటీనటులు నటించారని అన్నారు. ఈచిత్రంలో కథానాయకులుగా దేవ్,సాయి మరియు సురేశ్ నటించగా కథానాయికలుగా శ్రీభవ్య,సోనీ రెడ్డి నటించారని తెలిపారు.నేడు మనరక్షణ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉండి వారు దేశ సరిహద్దుకు వెలుపల, లోపల అహర్నిశం శ్రమించి కాపాడడంతోనే మనం ఇంత ప్రశాంతంగా జీవనం సాగించగలుతు తున్నామని అందుకు ప్రతి ఒక్కరూ మన సైనిక వ్యవస్థకు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని సూచించారు.మన దేశ సైకనికులపై రూపొందించిన ఈసలామ్ సైనికా చిత్రాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు. సలామ్ సైనికా చిత్ర దర్శకుడు చిగురుపాటి సుబ్రమణ్యం మాట్లాడుతూ భారత సైనికులు అహర్నిశలు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి మనలను కాపాడుతున్నారని వారికి మన వంతుగా కలిసి సహాయపడాలనే ఉద్దేశ్యంతో ఈచిత్రాన్ని రూపొందించినట్టు తెలిపారు. సైనికులు చనిపోయినప్పుడు వారి భార్య పిల్లలు అనాథలు అవుతున్నారని వారికి అండగా వుండే బాధ్యత ప్రతీ భారతీయుడు తీసుకోవాలని సలామ్ సైనిక సినిమాలో ఆవిషయాన్నే తెలియ చేశానని అన్నారు.ఈకార్యక్రమంలో ఉప సభాపతి కె.రఘురామ కృష్ణ రాజు,20 సూత్రాల కమిటీ చైర్ పర్సన్ లంకా దినకర్,రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్న కుమార్,అసెంబ్లీ అధికారులు,సలామ్ సైనికా చిత్ర ప్రతినిధులు పాల్గొన్నారు.



జాతీయజెండాకు వందనం సమర్పిస్తున్న డిప్యూటి ఇఒ

## దుర్గమ్మ ఆలయంలో గణతంత్ర దినోత్సవం

**ఇంద్రకీలాద్రి, జనవరి 26, ప్రభాతవార్త :** దుర్గమ్మ వారి ఆలయం ఘాట్‌రోడ్డులోని ఓం టర్నింగ్ పాయింట్ వద్ద భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు జాతీ య జెండాను ఆవిష్కరించి వందనం సమర్పిం చారు. దేవస్థానం సెక్యూరిటి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం చిన్నారులకు, భక్తులకు శ్రీ అమ్మవారి ప్రసాదం పంపిణీ చేశారు.

**దుర్గమ్మ సేవలో గవర్నర్ కార్యదర్శి:** దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర గవర్నర్ కార్యదర్శి డా ఎం హరిజవహర్‌లాల్ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి జ్ఞాపిక, ప్రసాదం, శేషవస్త్రంలను ఇఓ కె రామచంద్ర మోహన్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



గవర్నర్ కార్యదర్శి ఎం. హరి జవహర్‌లాల్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## ధార్మిక దివ్యక్షేత్రంలో 76వ గణతంత్రదినోత్సవాలు

**శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త:** ధార్మిక దివ్యక్షేత్రం,పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి గురువారం 76వ గణ తంత్రదినోత్సవ వేడుకలతో కళ కళ లాడింది.వాడ వాడల్లో మువ్వనెల జెండా రెపరెపలాడింది.దేవాలయం, మసీదులు,చర్చిల్లో గణ తంత్ర దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు. శ్రీకాళహస్తిలోని ద స్కూల్ ఆవరణలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆర్‌డిఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి వందనసమర్పణ గావించారతు. వివిధ శాఖల సారథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లోనూ, బిక్షాల గాలిగోపురం సమీపంలోని గాంధీజీ విగ్రహం వద్ద,తెలుగుదేశం పార్టీకార్యాలయంలో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేసి వందన స్వీకారం చేసారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ నాడు మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లౌకిక రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. ఆయన అందించిన రాజ్యాంగం మేరకు మనం పరిపాలించుకుంటూ ముందుకు వెళుతున్నామని వివరించారు. ప్రభుత్వ ఫలాలు ప్రతి ఒక్కరికి అందించుటకు ప్రయత్నిస్తున్నామని వివరించారు.



శ్రీకాళహస్తీశ్వరాయం, జామియా మస్‌జిద్ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి, శ్రీకాళహస్తీశ్వరాలయం నియోజకవర్గానికి రెండు కళ్ళు అన్నారు. రెండు శాఖలు సమన్వయంతో పని చేస్తే తనకు,ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్నారు.

**మసీదులు,మందిరాల్లో గణతంత్ర దినోత్సవం వేడుకలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలనా భవనం వద్ద వేదపండితులు, అర్చకులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఇఓ టి.బాపిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి భరత మాత చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను వివరించారు. కాగా పట్టణంలోని జామీయా మస్‌జిద్ వద్ద ముస్లింలు ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ పలు మసీదులకు చెందిన మత గురువులు కలసి జాతీయ జెండాను ఎగురవేసి డాక్టర్ అంబెద్కర్ అందించిన రాజ్యాంగానికి సంబంధించి వివరించారు. శ్రీకాళహస్తికి చెందిన ముఫ్తీ నయిం సాహెబ్,జిల్లా జమియత్ ఉలమ అధ్యక్షుడు మౌలానా అహమ్మద్ హుసేన్,ఖాజీ మున్నా, మసీదు ఉపాధ్యక్షుడుఖలీల్ హుసేని, మౌలానా రేహాన్,మహాబూబ్‌బాషా, మీర్జా, ఉమర్, అబ్దుల్ కలాం,నాసిర్, ఇస్మాయిల్, తెలుగుదేశం నాయకులు తదితరుల సారథ్యంలో గణతంత్ర దినోత్సవంను కన్నుల పండువగా నిర్వహించారు.మసీదు ఎదురుగా మువ్వనెల జెండాల పందిరి వేసారు. కాగా పట్టణంలోని బేరివారి మండపం వద్ద బిజెపి నాయకుడు రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ సారథ్యంలో జాతీయ జెండాను ఎగుర వేసారు. భరతమాత పటానికి పుష్పాంజలి సమర్పించారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయజెండాను కమిషనర్ బియస్ గిరికుమార్ జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేసారు. సిబ్బంది ప్రజలకు జవాబుదారి తనంతో పని చేయాలన్నారు.ఎవరి బాధ్యతలు వారు నిర్వర్తించి పని చేస్తే అందరికి మంచి పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో సిబ్బంది, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొబ్బిలిపేట వైఎస్సార్సీ నాయకుడు దారుణ హత్య

### మాటు వేసి హత్య చేసినట్లు అనుమానాలు, దుండగుల కోసం గాలింపు

**ఆముదాలవలస (శ్రీకాకుళం జిల్లా), జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలం బొబ్బిలిపేట గ్రామ పొలిమేరల్లో వైసీపీ నాయకుడు గురుగుబెల్లి చంద్రరావు అలియాస్ చంద్రయ్య (47) శనివారం సాయంత్రం దారుణ హత్యకు గురయ్యారు. దుండగులు మాటు వేసి హతమార్చినట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా హత్య ఉదంతం తెలిసి బొబ్బిలిపేట గ్రామం ఉలిక్కి పడింది. గతంలో జరిగిన సంఘటనలు ఒక్కసారిగా తెరపైకి వచ్చాయి. పాతకక్షలా, రాజకీయ కక్షలా, మరింకేదైనా కోణం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతన్నాయి. ఎప్పటిలాగే శ్రీకాకుళం చైతన్య కళాశాలలో ఇంటర్మీడియెట్ చదువుతున్న కుమార్తె తన్మయిని ఇంటికి తెచ్చే క్రమంలో స్కూటీ పట్టుకుని వాటర్ క్యాన్‌తో సీపీఎస్ రోడ్డుకు వస్తున్న మార్గమధ్యలో శనివారం సాయంత్రం సుమారు 6.30 ప్రాంతంలో భాగమ్మ చెరువు శివారులో దుండగులు మాటు



గురుగుబెల్లి చంద్రరావు (ఫైల్)

వేసి హతమార్చినట్లు స్థానికులు గుర్తించారు. 9 గంటలవుతున్నా ఇంటికి తిరిగి రాకపోవడంపై భార్య ఈశ్వరమ్మ ఫోను చేయగా సెల్ స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చి తమ బంధువులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఈశ్వరమ్మ సుమారు రాత్రి 10 గంటల సమయంలో పోలీస్ స్టేషన్‌కు వచ్చి భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామ పొలిమేరలోని బాగమ్మ చెరువు దరి రోడ్డు ప్రక్కన చంద్రయ్య చెప్పు కనిపించింది. మరి కొంచెం ముందుకు వెళ్లి చూడగా చెరువు లోపల మరో చెప్పుతో పాటు వాటర్ క్యాన్ కనిపించింది. ముందు భాగంగా విగత జీవిగా పడి ఉన్న చంద్రయ్య మృతదేహం గుర్తించారు. హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన సీఐ సత్యనారాయణ, ఎస్సై బాలరాజు హత్యకు గల కారణాలను అన్ని కోణాల నుంచి విశ్లేషిస్తున్నారు. క్లూస్ టీం రప్పించారు. అదే ప్రాంతంలోని సీసీ టీవీ పుటేజ్‌లను పరిశీలించారు. **హంతకులను గుర్తించాలి:** చంద్రయ్యను దారుణంగా హత్య చేసిన హంతకులను పోలీసులు గుర్తించి తగు చర్యలు చేపట్టాలని ఆముదాలవలస వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ కోరారు.



దేవి ప్రసాద్, పొట్నూరు కృష్ణచైతన్య(ఫైల్)

## సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు మృతి

**శ్రీకాకుళం, జనవరి 26 ప్రభాతవార్త:** సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు ఆదివారం మృతి చెందారు. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా గార మండలం కళింగపట్నం పంచాయతీ కల్లిపేట గ్రామానికి చెందిన పొట్నూరు కృష్ణ (29), అదే గ్రామానికి చెందిన ముంత దేవీ ప్రసాద్ (20)లు ఆదివారం ఉదయం 9.30 గంటలకు సముద్ర స్నానానికి వెళ్లారు. వీరితో పాటు మరో ఐదుగురు కూడా సముద్ర స్నానానికి వెళ్లారు. వీరిద్దరు ప్రతి ఆదివారం సముద్ర స్నానానికి వెళ్లడం వీరికి అలవాటు. ఆదివారం అమావాస్య కావడంతో సముద్రం పోటు ఎక్కువగా ఉండడంతో లోతు తెలుసుకోలేక లోపలకు వెళ్లి మునిగిపోయారు. మిగతా ఐదుగురు వెనక్కి వచ్చేసారు. వీరిద్దరిలో పొట్నూరు కృష్ణచైతన్య సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. ప్రస్తుతం ఈయన ఇంటి వద్ద వర్క్ ఫ్రం హోం చేస్తున్నాడు. ఈయనకు భార్య, 8 నెలలపాప, తల్లిదండ్రులు ఉన్నారు. అలాగే ముంత దేవీప్రసాద్ నాలుగు నెలల క్రితం సీమెన్‌గా పనిచేసి ఇంటికి వచ్చాడు. ఈయనకు తండ్రి ఉన్నారు. ఈ రెండు మృతదేహాలకు కళింగపట్నం పోర్టు హాస్పిటల్‌లో పోస్టుమార్టం నిర్వహించారు. కృష్ణచైతన్య తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార ఎస్సై జనార్ధన్ తెలిపారు.

## గణతంత్ర వేడుకల్లో ఆకట్టుకున్న పోలీసు జాగిలాల విన్యాసాలు

### తిలకించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు, ఇతర ప్రముఖులు

**అనంతపురం, జనవరి 26 ప్రభాతవార్త బ్యూరో:** స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోలీసు జాగిలాలైన లియో, వాగా, షైనీ, విక్కీలు ముందుగా ఈ వేడుకలకు ముఖ్య అతిథి అయిన జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్‌లకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం చేశారు. విన్యాసాలలో భాగంగా, మత్తుపదార్థాలు ఉంచిన బాక్సులను వెలికి తీశాయి. పెద్ద పెద్ద ప్రమాదాలను తప్పించడానికి ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది. ఆ తర్వాత తన కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా దాటుకుంటూ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపయోగపడే హార్డిల్స్ జంపు విన్యాసాలను సులువుగా చేశాయి. అనంతరం అపరిచిత వ్యక్తులు ఇచ్చే ఆహారాలను



పోలీసు జాగిలాలు స్వీకరించకుండా తిరస్కరించే విన్యాసం వీక్షకులను ఆకట్టుకుంది. ఈ నాలుగు జాగిలాలు పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను పసిగట్టడం, హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నింధితులను గుర్తించడం కోసం మంగళగిరి ప్రత్యేకంగా 8 నెలల శిక్షణ కూడా పొందాయి. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఎ.ఆర్.అదనపు ఎస్పీ, డిఎస్పీల పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ జాఫర్ ఆధ్వర్యంలో డాక్టర్ హ్యాండ్లర్స్ సూర్యనారాయణ, మనోహర్, బీమ్లా నాయక్, చాంద్ టపాలు జాగిలాల విన్యాసాలకు మంచి తర్ఫీదునిచ్చారు.

## మానసిక, సామాజిక సంఘర్షణల పరిష్కారానికి తత్త్వశాస్త్రం, శాస్త్రయోగాలే అవశ్యం

### 17 వ అంతర్జాతీయ కాంగ్రెస్ అఫ్ సోషల్ ఫిలాసఫీ ( ICSP ) మరియు 11 అంతర్జాతీయ కాంగ్రెస్ అఫ్‌యోగ అండ్ స్పిరిచువల్ సదస్సులో వక్తలు

**విశాఖపట్నం, జనవరి 26 ప్రభాతవార్త:** మానసిక, సామాజిక సంఘర్షణల పరిష్కారానికి తత్త్వ శాస్త్రం,శాస్త్రయోగాలే అత్యంత ఆవశ్యకమన్నారు. ఆంధ్ర విశ్వకళాపరిషత్ తత్త్వశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 17 వ అంతర్జాతీయ కాంగ్రెస్ అఫ్ సోషల్ ఫిలాసఫీ ( ICSP ) మరియు 11 అంతర్జాతీయ కాంగ్రెస్ అఫ్ యోగ అండ్ స్పిరిచువల్ సైన్సెస్ సంయుక్త నిర్వహణలో సామాజిక తత్త్వ శాస్త్రం వారి సౌజన్యంతో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశం నిర్వహించబడింది. తత్త్వశాస్త్ర విభాగాధిపతి ఆచార్య వానపల్లి వెంకట్రావు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ మొదటి బిసి కమీషన్ ఛైర్మన్ బి యస్ రాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మానవునికి కూడు, గుడ్డ ,నీడ,విద్య వైద్యం వంటి కనీస అవసరాలు అందరికీ సమానంగా అందవలసిన అవసరం ఉందని అవి అందని వారిగూర్చి పరిశీలన చేయటమే నిజమైన సోషల్ ఫిలాసఫీ అన్నారు.స్త్రీ,పురుషుల మధ్య అంతరం లేకుండా సమానమైన వేతనం అందించాల్సిన అవసరం ఉందని అసమానతలు లేని సమసమాజ సాధనే ఫిలాసఫర్ల లక్ష్యంగా మారాలన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసిం హారావు మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సు నిర్వహించటం ఎంతో శ్రమతో కూడుకున్నదని కాని శాఖాధిపతి వి వెంకట్రావు అధ్యాపకుల, పరిశోధకుల, స్నాతకోత్తర విద్యార్థుల సహ కారంతో విజయవంతం చేయటం ఆనందంగా ఉందని వారిని అభినం దించారు.ముఖ్యంగా విద్యార్థులు ఇటువంటి సదస్సులలో పాల్గొని పత్ర సమర్పణ చేయటం వలన వారిలో సృజనశీల తతో పాటు పరిశోధనా దృక్పథం వృద్ధి చెందు తుందన్నారు. ఆత్మీయ అతిధిగా హాజరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత డా కూటికుప్పల సూర్యారావు మాట్లా డుతూ అనేక శారీరక రుగ్మతలకు మనస్సు మూల కారణమని దానిని అధిగమించాలంటే శక్తి యోగ మరియు ఆధ్యాత్మికతలు కలగలిపిన శక్తి యోగ,శాస్త్ర యోగల అధ్యయనం ఆవశ్యకమని నొక్కి వక్కాణించారు .మరొక ఆత్మీయ అతిధిగా హాజరైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య పి జార్జి విక్టర్ మాట్లాడుతూ ఆధునిక విద్యా రంగంలోసామాజిక తత్త్వ శాస్త్రం మరియు యోగ పాత్ర ఎంతో ఉందన్నారు. ఆచార్య బసవరాజు సిద్ధాశ్రమ మాట్లాడుతూ ధార్మిక సంస్థలు విద్యా ఉద్యోగ రంగాల్లో అదేవిధంగా వైద్య రంగంలో ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని కోరారు. సదస్సు సంచాలకులు ఆచార్య వానపల్లి వెంకట్రావు మాట్లాడుతూ వివిధ దేశాల మరియు విశ్వవిద్యాలయాలనుండి, కళాశాలల నుండి ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనటం ఆనందం కల్గిస్తుందని, దాదాపు 100 మందికి పైగా తమ పరిశోధనా పత్రాలు సమర్పించారని వాటినన్నింటిని పుస్తకరూపంలో తీసుకురావటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ అఫ్ ఛైర్మన్ డా బూసి వెంకటస్వామి,గౌరవ ఆచార్యులు ఎం వీ కృష్ణయ్య,డా పుట్టరాజ్,డా రాఘవేంద్ర ,ఆచార్యులు డా ముసుగు ప్రసాద్ ,డా వీరభద్ర రావు,డా కళ్యాణి,డా పద్మజ,డా దేవదానం,డా రజని,డా ద్రాక్షాయణి,డా శ్రీను,గొలగాని నిర్మల, గాలి చైతన్య కుమార్ , ఏ రాజారామ్ కుమార్ ,కె మహాలక్ష్మి ,శైలజ ,విజయరాణి ,రమేష్ ,స తీష్ ,విజయ్ ,నాజర్ ,కోటి మరియు పరిశోధక విద్యార్థులు,స్నాతకోతర విద్యార్థులు ,అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పద్మభూషణ్ అవార్డుకు ఎంపికైన బాలకృష్ణకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభినందనలు

**హైదరాబాద్ (పంజగుట్ట), జనవరి 26, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆదివారం జూబ్లీ హిల్స్ లోని సినీనటుడు నంద మూరి బాలకృష్ణ నివా సానికి వచ్చారు. పద్మ భూషణ్ అవార్డుకు ఎంపికైన ఆయనను వారి నివాసంలో కలిసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విష యాలపై చర్చించుకున్నారు. అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వం అవార్డులతో సత్కరించడం అభినందనీయమని బాలయ్య కిషన్‌రెడ్డితో వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.



## నేడు జస్టిస్ ఘోష్ విచారణకు కె.రఘు

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వైఫ ల్యంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పిసిఘోష్ సోమవారం విద్యత్ నిపుణులు కె.రఘును బూర్గుల రామ కృష్ణారావు భవనంలో జరిగే బహిరంగ విచారణకు హాజరుకావాలని నోటిసులు జారీచేసింది.విద్యుత్ నిపుణులు కంచర్ల రఘు గతంలో హాజరై పిసి ఘోష్‌కు ఏడవ బ్లాక్ లోని 12 పియర్లు తొలగించి కట్టాల్సిందే అని దీనికి డైమండ్ కటింగ్ ద్వారా నెమ్మదిగా తొలగించాలని సూచించారు. కాళేశ్వరం రీ ఇంజనీరింగ్ భారీ తప్పిదంగానే కంచర్ల రఘు అభిప్రాయాలు జస్టిస్ ముందు నేడు వెల్లడించే అవకాశం ఉంది.

## నేడు యాజమాన్యానికి తెలంగాణ ఆర్‌టిసి జెఎసి సమ్మె నోటీసు

### ఆర్టీసి పరిరక్షణ, ప్రభుత్వంలో విలీనం ప్రధాన డిమాండ్లు

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** ఆర్‌టీసీ పరిరక్షణతోపాటు ప్రభుత్వ హామీల అమలు కోసం నేడు(సోమవారం) సమ్మె నోటిస్ ఇవ్వాలని టీజీఎస్‌ఆర్‌టీసీ జేఏసీ నిర్ణయించింది. కొద్ది రోజుల క్రితం జరిగిన రాష్ట్ర జేఏసీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్‌టీసీ పరిరక్షణ కోసం సమ్మె నోటీ ఇవ్వాలని తీర్మానం చేసినట్టు జేఏసీ ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న .. ఆర్‌టీసీ ఉద్యోగులకు ఇచ్చిన ప్రధాన హామీలైన ప్రభుత్వంలో ఆర్‌టీసీ ఉద్యోగుల విలీనం, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేత, 2021 నుంచి వేతన సవరణతో అమలు చేయలేదు. దాంతోపాటు అతి ముఖ్యమైన .. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి ఆంగట్లో సరుకుల్లాగ రోజుకొక డిపో చొప్పున ప్రవేటు ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో కార్పొరేట్ సంస్థలైన జేబీఎం, ఒలేకట్రాలకు ధారాదత్తం చేస్తుందని జేఏసీ విమర్శిస్తోంది. ఎలకట్రిక్ బస్సులకి ఈ ప్రభుత్వం ఒక్క పైసా పెట్టుబడి పెట్టలేదు, ఆర్‌టీసీ సంస్థ కొనలేదు అలాంటప్పుడు ఈ బస్సులను హంగులు ఆర్భాటలతో ప్రారంభించే హక్కుప్రభుత్వానికి, ప్రభుత్వ మంత్రులకి ఎక్కడిదని జేఏసీ నాయకులు ప్రశ్నించారు. ఈ ప్రవేటు బస్సులను ప్రభుత్వ బస్సులుగా ప్రజలను, తెలంగాణ సమాజాన్ని నమ్మించాడానికి చేస్తున్న చర్యగా జేఏసీ భావిస్తోంది. ఎలక్ట్రిక్ బస్సుల వలన ఆర్‌టీసీ సంస్థలో వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ఒక బస్సుకు 5 మంది చొప్పున బడుగు, బలహీన వర్గాలకు చట్టప్రకారం ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయి పూర్తిగా ప్రవేటు వ్యక్తుల చేతిలోకి నెట్టి వేయబడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. గత యూపిఏ ప్రభుత్వం జెన్నారం (జేఎన్ఎన్‌యూఆర్ఎం) బస్సులను ఆర్‌టీసీకి కొనిచ్చిన మాదిరిగా ఈ ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీకి కొనిచ్చి ప్రజా రవాణాను కాపాడాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారిగా ఉద్యమ కార్యచరణలు చేపట్టి ప్రభుత్వానికి, ఆర్‌టీసీ యాజమాన్యానికి మెమోరాండంలను సమర్పించినప్పటికి ఇప్పటి వరకుఎలాంటి స్పందన లేకపోవడంతో సమ్మె బాట పట్టాలని జేఏసీ నిర్ణయించింది.

## పౌరులందరికి స్వేచ్ఛ సమానత్వం కల్పించటం రాజ్యాంగ లక్ష్యం

**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** దేశంలోని పౌరులందరికి స్వేచ్ఛ సమానత్వం కల్పించటం రాజ్యాంగ లక్ష్యమని ఎన్‌టిఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకలో ఉదయభాను ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. సభలో ఉదయభాను మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు నుండే మన దేశం సర్వసత్తాక ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో జగ్గయ్యపేట బాలురకు తృతీయ బహుమతి

**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** పుదుచ్చేరిలో ఈనెల 21 నుండి 25వ తేదీ వరకు జరిగిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో జగ్గయ్యపేట జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించి తృతీయ బహుమతి సాధించారు. పదవ తరగతి విద్యార్థులు ఎం నాగతేజ, వై భార్గవధనుష్, గైడ్ టీచర్ జి చంద్రశేఖర్ పర్యవేక్షణలో రూపొందించిన ప్రొటెక్కింగ్ వెహికిల్స్ అండ్ బ్రిడ్జెస్ ఫ్రం ఫ్లడ్స్ ప్రాజెక్టును గ్రూపు కేటగిరిలో ఆవిష్కరించి తృతీయ బహుమతి సాధించారు. పుదుచ్చేరి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, అసెంబ్లీ స్పీకర్ చేతుల మీదుగా బహుమతులను విద్యార్థులు స్వీకరించారు. ఈసందర్భంగా పలువురు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పట్టణ విద్యావంతులు అభినందించారు.



## విఆర్వో లక్ష్మయ్యకు అవార్డు, ప్రశంసా పత్రం ప్రధానం

**ఎ కొండూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలోని విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (విఆర్‌వో)గా పనిచేస్తున్న వింజమూరు లక్ష్మయ్యకు ప్రభుత్వం ఉత్తమ సేవా అవార్డు ప్రశంసా పత్రం ప్రదానం చేసింది. ఈ అవార్డును విఆర్వో లక్ష్మయ్యకు తిరువూరు ఆర్డీవో మాధురి ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల హెల్త్ సూపర్‌వైజర్ ఎం బాలమురళీకృష్ణ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.



## ఎ కొండూరు మండల ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో జెండా వందనం

**ఎ కొండూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండల ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో గణతంత్రదినోత్సవ వేడుకలను ఆదివారం డాక్టర్లు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ల దివ్య తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల హెల్త్ సూపర్‌వైజర్ ఎం బాలమురళీకృష్ణ పాల్గొని జాతీయజెండాను ఎగురవేశారు.



## గుండె జబ్బులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ నూతక్కి విజయలక్ష్మి**

గుంటూరు కల్చరల్,జనవరి 26,ప్రభాతవార్త : గుండె జబ్బులకు సంబంధించిన సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ కార్డియాలజిస్టు నూతలపాటి విజయలక్ష్మి అన్నారు. మనం తీసుకునే ఆహారంలో కొవ్వు శాతం ఎక్కువగా ఉన్నప్పుడు రక్తనాళాల్లో బ్లాక్స్ ఏర్పడతాయని ఆ కారణంగా గుండెక రక్తం సరఫరా కాక గుండెపోటు సంభవిస్తుందన్నారు. గుండెకు సంబంధించి వైద్యపరీక్షలుగురించి వివరిస్తూ సాధారణంగా ఇసీజి,ఏకో పరీక్షలు చేయించుకుంటారని ఒకవేళ వాటిలో ఏదైనా తెడా గమనిస్తే ట్రెడ్‌మిల్ టెస్ట్,తదితర పరీక్షలు నిర్వహించి పరిస్థితిని బట్టి స్టంట్ వేయటమా,బైపాస్ సర్జరీ చేయడమా నిర్ధారిస్తామన్నారు. ఆరోగ్యసభానంతరం డాక్టర్ నూతక్కి విజయలక్ష్మిని ఘనంగా సత్కరించారు. ఆరోగ్యసభకు టివి సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా,కవయిత్రి అవగాహన సభ్యురాలు పింగళి భాగ్యలక్ష్మి,విశ్రాంత ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ ఫణీంద్రలు పాల్గొని ప్రసగించారు.

## ఆర్థిక సాయం అందజేత

**ఎ కొండూరు, జనవరి 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన మండల టిడిపి ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు సమాజ సేవ కార్యక్రమాల్లో దూసుకెళుతున్నారు. మండలంలోని రామచంద్రా పురం గ్రామ పంచాయతీ శివారు కోమటికుంట గ్రామానికి చెందిన కోట రామకృష్ణ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి కుడికాలు కోల్పోయి దీనస్థితిలో బతుకు వెళ్లదీస్తున్నాడు. గత ఎన్నో ఏళ్లుగా సమాజసేవ గ్రామాభివృద్ధికి విద్యాభివృద్ధికి కృషి చేస్తూ ప్రజాసేవల్లో దూసుకెళ్తున్న కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు రామకృష్ణ ఆర్థిక ఇబ్బందులను గ్రహించి రూ.20వేలు ఆర్థిక సాయాన్ని అందించి తమ ఉదార స్వభావాన్ని సేవా భావాన్ని చాటుకుని మానవీయ విలువలకు దర్పం పట్టారు. ఈ గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతుల ఉదార స్వభావాన్ని సేవాభావాన్ని రామచంద్రాపురం కోమటికుంట లక్ష్మీపురం గ్రామాల ప్రజలు ప్రశంసించారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్లు వేములకొండ సాంబశివరావు మాదాసు శ్రీనివాసరావు మాదాసు సాయిరాం పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కృష్ణారెడ్డి రోజారాణి దంపతులను కోట రామకృష్ణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## డిసెంబర్ 21న ఉత్తరాయణం ప్రారంభం

**విజయవాడ, జనవరి 26, ప్రభాతవార్త :** ఉత్తరాయణ పుణ్యకాలం డిసెంబర్ 21 తేదీన ప్రారంభమయినట్లు సిద్ధాన్త పండితసభలో రుజువయిందని కంచిపీఠం ఆస్థాన సిద్ధాన్తి లక్కావఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాన్తి వెల్లడించారు. ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ కొలనుకొండలోని శ్రీ కంచికామకోటి పీఠంలో ఈనెల 25, 26 తేదీల్లో ఉత్తరాయణ ఆరంభ నిరూపణం అంశంపై జరిగిన సిద్ధాన్త పండిత సభ అద్భుతంగా విజయవంతం అయిందని తెలిపారు. ఆన్‌లైన్‌లో కాశీ నుండి అమృతానంద సరస్వతి స్వామివారు ప్రారంభోపన్యాసం చేసి సభను మార్గనిర్దేశనం చేశారని, కంచిపీఠం తరపున తన అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆకాశంలో క్రాంతివృత్త చక్ర చలన రీత్యా మకర సంక్రమణం మారుతుందని, వివేకానందుని జనన కాలంలో మకర సంక్రమణం జనవరి 11న, ప్రస్తుత కాలంలో జనవరి 14న, రాబోయే కాలంలో జనవరి 15, 16 తేదీలకు మారుతుందని, కావున ధర్మశాస్త్రములలో ప్రతిపాదించినట్లు ఉత్తరాయణ కాలం మాత్రం డిసెంబర్ 21న జరుగుతోందనే విషయాన్ని ఆసక్తులు దృష్టిలో వుంచుకుని, ఉత్తరాయణ ఆరంభం, మకరసంక్రమణం రెండు రోజుల్లో పుణ్యస్నానం, దాన జప హోమాదులు ఆచరించాలని సభలో పాల్గొన్న పండితులంతా ఆమోదించారని వెల్లడించారు. కార్యక్రమంలో టిటిడి సిద్ధాన్తి తంగిరాల వారు, పిడపర్తి సుబ్రహ్మణ్య సిద్ధాన్తి, భట్టిప్రోలు తుకారామశర్మ, సంపత్కుమార అప్పలాచార్య, పుచ్చా శ్రీనివాసరావు, పాలపర్తి శ్రీకాంత శర్మ, దెందుకూరి వేంకటప్పనారాయణ సోమయాజి, తమిళనాడు నుండి శ్రీరమణ శర్మ, మహారాష్ట్ర నుండి మోహన్ ధాతే, ఉత్తరాది నుండి భాగీరథ్ జోషి, శశికాంత్, రాజగోపాలాచార్య, వాస్తు పురుష ఫణి తదితరులు పాల్గొని శాస్త్రపరంగా చర్చించి నిర్ణయించారన్నారు. ప్రతి మూడు మాసాలకోమారు కొలనుకొండ శ్రీ కంచికామకోటి పీఠంలో లోకహితార్థం జ్యోతిష్య ఖగోళ పరిశోధనలపై శాస్త్ర సభలు జరుగుతాయన్నారు.



## బాపట్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు : కలెక్టరు

-అలరించిన వివిధ శాఖల శకటాల ప్రదర్శన
-పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్
-అబ్బురపర్చిన సాంస్కృతిక కార్యక్రమాలు

బాపట్ల,జనవరి24,ప్రభాతవార్త : లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రజలందరూ స్వేచ్ఛాగా జీవించే హక్కులు,సమన్యాయం లభించాయని.జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు.76వ గణతంత్రధినోత్స వేడుకల సందర్భంగా జిల్లా పోలీసు పెరెడ్‌గ్రౌండ్‌లో అదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతే ్యకంగా ఏర్పాటు చేసిన వాహనంలో పోలీసు గౌరవ వందనాన్ని స్వీకిరించారు.జాతీయ



జెండాను అవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.స్వాతంత్ర సమరయోధుల వారసులను శాలువాలు,పుష్ప మాలలతో ప్రత్యేకంగా సన్మానించారు.జిల్లా యంత్రాంగం నిర్వహించిన వేడుకలు అంబరాన్ని అంటాయి.ప్రజల కరతాల ధ్వనులతో పోలీస్ కవాతు మైదానం మార్మోగింది. సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారుల నృత్య ప్రదర్శనలు అహుతులను ఎంతగానో అలరించాయి.వేడుకలు నిర్వహించిన పోలీస్ కవాతు మైదాన ప్రాంతమంతా జాతీయ జెండాలతో రెపరెపలాడాయి.డ్రోన్ ద్వారా జాతీయ పతాకం గగణతలంలో అవిష్కరించేలా అధికారులు ఏర్పాటు చేశారు. గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ అభివృద్ది కార్యక్రమాలను తెలియజేసే స్టాల్స్‌ను అమె పరిశీలించారు. గనులశాఖ,గ్రామీణ నీటీ సరఫరా శాఖ,అగ్నిమాపక, పశుసంవర్ధకశాఖ,ఉద్యానవనశాఖ,వ్యవసాయశాఖ,లీడ్‌బ్యాంక్,నైపుణా ్యభివృద్దిశాఖ,వైద్యాధిశాఖ,ఆర్‌అండ్‌బి.,డిఆర్‌డిఏశాఖ,ఐఅండ్‌పిఆర్‌శా ఖల ఏర్పాటుచేసిన స్టాల్స్‌నుపరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పధకాలు తెలియజేసే వ్యవసాయశాఖ, గృహనిర్మాణం,డిఆర్‌డిఏ,మత్స్య శాఖ, ద్వామా,, అగ్నిమాపకశాఖ, అటవీశాఖ,పంచాయితీశాఖ,వైద్యఆరోగ్యశాఖ,జాతీయరహదారుల సంస్ధ,చేనేత,జౌళిశాఖల అద్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు అలరించాయి.శకటాలప్రదర్శలో డిఆర్‌డిఎ,విద్యాశాఖ శకటానికి ప్రదమబహుమతి వైద్య ఆరోగ్యశాఖ శకటానికి ద్వితీయ బహుమతి,అన్నక్యాంటిన్లతో రూపొందించిన మున్సిపాలిటి శకటం తృతీయ బహుమతిని సొంతం చేసుకుంది. సారేజాహాసే అచ్చా అంటూ నర్సాయపాలెం అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రదర్శన ప్రదమ బహుమతి సొంతం చేసుకుంది. బేటి పాడావో బేటి బచావో అంటూ బాలికల సంరక్షణ వ ఏపి ఆర్‌ఎస్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శన ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది.ఎన్‌సిసి క్యాడెట్ల ప్రదర్శనలో కలెక్టర్ చేతుల మీదుగా తృతీయ బహుమతి పొందారు. జిల్లా అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ప్రభుత్వ అధికారులు,ఉద్యోగులను ,కృష్ణానది వరద విపత్తులో అవిశ్రాంతంగా పనిచేసిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులను జిల్లా కలెక్టర్ వెంకట మురళీ ప్రశంసాపత్రాలతో ప్రత్యేకంగా అభినందించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి అందాలన్నారు. స్వేచ్ఛ ,సమానత్వం ,లౌకికత్వం,సమన్యాయం ప్రతి ఒక్కరికి అందాలని రాజ్యాంగం హక్కు కల్పించిందన్నారు. స్వాతంత్ర్యం కొరకు ప్రాణాలర్పించిన వారిని స్ఫూర్తిగా తీసుకుని జిల్లా అభివృద్ధిలో బాగస్వాములు కావాలన్నారు. జాతీయ పండుగ అందరిలో సంతోషాన్ని నింపిందన్నారు. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అనేక సంక్షేమ పధకాలు అమలు చేస్తుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారి అభివృద్ధి కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న పదకాలు కారనయక్రమాలను ఆయన విరించారు. బాపట్ల జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. అబివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు,ఆయా రంగాల ప్రతినిధులను బాగస్వాముల వుతున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్‌డూడి ,జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్,అదనపు ఎస్పీ విఠలేశ్వర్,బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ ,చీరాల ఎమ్మెల్యే ఎం.మాలకొండయ్య,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాదర్‌గౌడ్,జిల్లా అధికారులు,ఉద్యోగులు, ప్రముఖులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా విద్యాశాఖ సిబ్బందిని అభినందించిన కలెక్టర్

**బాపట్ల,జనవరి26,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా విద్యాశాఖ శకటం వరసగా ప్రశంసా పత్రాన్ని పొందుతూ హ్యాట్రిక్ సాధించింది.నూతన బాపట్ల జిల్లా ఎర్పడినప్పటి నుంచి విద్యాశాఖ జిల్లా కలెక్టర్ లచేత అభినందనలు పొందుతూ నే ఉంది. అదే విధంగా తొలిసారి జిల్లా ఎర్పడిన తరువాత నిర్వహించిన ఏడాది ప్రధమ స్థానం,తరువాత తృతీయాస్థానాలను,ఈ ఏడాది మరళా జిల్లా విద్యాశాఖ ఆదికారి గంగాదర్ ,సమగ్రశిక్ష ఎపిసి నాగిరెడ్డి పర్యవేక్షణలో సమగ్ర శిక్ష ఎఎంవో బిళ్ళా మోజెస్ మరియు బృందం తయారు చేసిన విద్యాశకటానికి వరుసగా ప్రదమ బహుమతి రావడం విద్యాశాఖా అధకారులు,ఉపాధ్యాయులు,విద్యార్థులుహార్షం వ్యక్తంచేస్తున్నారు. తల్లితండ్రులు, ఉపాధ్యాయులు అత్మీయ సమావేశం (మెగాపిటిఎం) ను రాష్ట్ర ముఖ్యమంత్రిబాపట్ల మున్సిపల్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు ఏసిన పిల్లల బంగారు భవిష్యత్ కోసం బడి వైపు ఒక అడుగు అనే అంశం పై తయారు చేసిన శకటానికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రదమ బహుమతిని డిఈవో ,ఎపిసి సమగ్రశిక్ష అధికారులు అందుకోవడం అనందకరం,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పిల్లలతో నిండిన విద్యాశకటం పెరెడ్‌లో ఉన్న అందరిని అకట్టుకుంది.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కర్లపాలెం,జనవరి26,ప్రభాతవార్త:** మండల పరిదిలోని అన్ని గ్రామాల్లో అధివారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ అద్వర్యంలో జెండా అవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడివో శ్రీనివాసరావు జెండాను అవిష్కరించారు.ఆయన వెంట ఎంపిపి యారం వనజ,జడ్పీటీసి వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిటీసిలు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రవీంద్ర ఆద్వర్యంలో జెండాను అవిష్కరించి రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన తెలిపారు. మండల పరిదిలోని అన్ని పాఠశాలలో,సచివాలయాలు,పంచాయితీ కార్యాలయాలు వద్ద సర్పంచ్‌లు పంచాయితీ కార్యదర్శులు అద్వర్యంలో భారత రాజ్యాంగానికి లోబడే తమ విదులు నిర్వర్తించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.



## ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం

**-డాక్టర్ గ్లోరీ యూనెట్ పాటే**

**పిట్టలవానిపాలెం,,జనవరి26,ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యూకెట్ సొపాటి 76వ గణతంత్ర ధినోత్సవం సందర్బంగా పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. ఈ సంద్బంగా అమె మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భరతదేశంలో భారత రాజ్యాంగం అని తెలిపారు. దేశంలో స్వేచ్ఛా,శాంతి సమానత్వంతో సుఖశాంతులతో జీవించాలనదే మన రాజ్యాంగ ముఖ్య ఉద్ధేశమన్నారు. ఈ దిశగా మనమందరం స్వేచ్ఛాగా జీవించుటకు శాంతి స్థాపనకు సమసమాజంలో సమానత్వం పాటించాలని కోరారు. అదే కాకుండా రాజ్యాంగంలో పొందుపర్చిన పేదరిక నిర్మూలనకు,అంటరానితన నిర్మూలకు కుల వివక్ష నిర్మూలనకు లింగ వివక్ష నిర్మూలనకు మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు వెంకటపతిరాజు,నరసరాజు,నిజాం మాజి ఎంపిపి నారాయణ,గ్రామపార్టీ అధ్యక్షులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## సంగీత సద్గురు శ్రీత్యాగబ్రహ్మ 178వ ఆరాధనా మహోత్సవాలు ప్రారంభం

**గుంటూరు కల్చరల్,జనవరి 26,ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం శ్రీత్యాగరాజ కళావేదికపై గాయత్రీ సంగీత సమ్మండలి ఆధ్వర్యంలో జనవరి 25,26,27తేదీల్లో సంగీత సద్గురు శ్రీత్యాగబ్రహ్మ 178వ ఆరాధన మహోత్సవాలు సంస్థ అధ్యక్షులు డాక్టర్ పి.విజయ,ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి ల నిర్వహణలో వేద పండితుల వేదపఠనం,ముఖ్యఅతిధిగా పాల్గొన్న డాక్టర్ చంద్ర రాధారాణి సంస్థ వారి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది.అనంతరం స్థానిక కళాకారులచే శ్రీ త్యాగరాజ కృతుల గానం జరిగింది.5గంటలకు జరిగిన సరయు మాల్కోస్ వీణ కచేరి ఆహుతులను అలరించింది.ప్రధాన కచేరిల్లో భాగంగా జయ విఘ్నేశ్వర్ మాండలిన్ శాస్త్రీయ సంగీత కచేరి జరిగింది.పలు త్యాగరాజ కీర్తనలను మాండలిన్ పై శ్రావ్యంగా పలికించి సంగీతాభిమానులను అలరించారు.వీరికి వయోలిన్‌పై గాయత్రీ విభావరి,చెన్నైన్,మృదంగంపై కామరాజు కార్తికేయ ఆదినారాయణ శర్మ,చెన్నై వారు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.సాయంత్రం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అడ్వకేట్ గోవిందరాజుల సాయికృష్ణ శ్రీనివాస్,గౌరవాతిధిగా హోమియో ఫిజిషియన్ డాక్టర్ జె.ఎస్.ఎస్.ఎల్. నరసింహారావు పాల్గొని కళాకారులను అభినందించారు.ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.రాజరాజేశ్వరీ,మాధవపెద్ది మీనాక్షి,పాటిబంబ లలితా దేవి,కార్యదర్శి ఏ.వి.మంగాదేవి కళాకారులను,అతిధులను సత్కరించారు.



## ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య,జనవరి 26,ప్రభాతవార్త :** స్వేచ్ఛా,సమానత్వం,సౌభ్రాతృత్వంతో కూడిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శనీయమని,స్వతంత్ర సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధిలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు యువత కృషిచేయాలని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ కొడాలి నాగమల్లేశ్వరరావు పేరొన్నారు.స్థానిక చోడవరం లోని ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్‌బి.ఆర్.అంబేద్కర్ మరియు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కళాశాల ఎన్‌సిసి విద్యార్థుల కవాతుతో గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్,డాక్టర్ జగదీష్ కె.మద్దినేని, సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ,ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్,కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర కళాశాల అధ్యాపక బృందానికి,విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో వివిధ విభాగాల విభాగాధిపతులు,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## సుమేధలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య,జనవరి 26,ప్రభాతవార్త :** స్థానిక ఎన్జీజీవో కాలనీలోని సుమేధా హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమంలోస్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం మరియు దాని విలువల గురించి వివరించారు.అలాగే కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ వీర రాఘవ ఆతుకూరి పాల్గొని గణతంత్ర దినోత్సవం దానిప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో మరియు పిరమిడ్స్‌తో అలరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న యువ కళాకారుల శాస్త్రీయ సంగీత కచేరీలు

**గుంటూరు కల్చరల్,జనవరి 26,ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం శ్రీత్యాగరాజ కళావేదికపై గాయత్రి సంగీత సమ్మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంగీత సద్గురు శ్రీ త్యాగబ్రహ్మ 178వ ఆరాధన మహోత్సవాలు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయ,ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి ల నిర్వహణలో ఆదివారం ఉదయం బెజవాడ లక్ష్మీకాంత్ నాదస్వరంతో ప్రారంభించారు.నాట్యాచార్యులు కాజా సుబ్రహ్మణ్యం శ్రీత్యాగబ్రహ్మ వేషధారణలో మహిళలందరూ కలసి శ్రీ త్యాగరాజ విరచిత కీర్తనలను గానం చేస్తూ శోభయాత్ర నిర్వహించారు.అనంతరం స్థానిక విద్వాంసులు,వాయిద్య కళాకారులు కలసి పంచరత్న కృతుల గోష్టిగానం నిర్వహించారు.వైనా సిస్టర్స్,వైష్ణవి,వాగ్దేవి,హైదరాబాద్ గాత్ర యుగళ శాస్త్రీయ సంగీత కచేరి శ్రావ్యంగా సాగింది.భోజన విరామనంతరం విశాఖపట్నం శ్రీశ్రీ సిస్టర్స్ శ్రీయ,శ్రీజల గాత్ర యుగళ శాస్త్రీయ సంగీత కచేరి ఆహుతులను అలరించింది.గాత్ర యుగళ కచేరికి వయోలిన్ పై శ్రీకర్,మృదంగంపై భార్గవ్ హైదరాబాద్ వారు సహకరించి రక్తి కట్టించారు.సాయంత్రం ప్రధాన కచేరీలో డాక్టర్ ఓ.రాణి నాగశ్రీ శైలేశ్వరీ,తిరుపతి వారి శాస్త్రీయ సంగీత కచేరి వీనుల విందుగా సాగింది.అనేక త్యాగరాజ కృతులను వీనులవిందుగా గానం చేసి సంగీతాభిమానులను అలరించారు.వయోలిన్‌పై పి.నందకుమార్,గుంటూరు, మృదంగం పై బి.సురేష్‌బాబు,చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కళారత్న డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ,గౌరవాతిధులుగా రామరాజు ఫౌండేషన్స్ చైర్మన్ రామరాజు శ్రీనివాసరావు పాల్గొని కళాకారులను అభినందించారు.ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.రాజరాజేశ్వరీ,మాధవపెద్ది మీనాక్షి,పాటిబండ లలితాదేవి,కార్యదర్శి ఏ.వి.మంగాదేవి కళాకారులను అతిధులను సత్కరించారు.

## రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది : ఏపియుడబ్ల్యుజె

**విజయవాడ, జనవరి 26, ప్రభాతవార్త :** రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని ఏపియుడబ్ల్యుజె నేతలు ఉద్ఘాటించారు. ఆదివారం విజయవాడ ప్రెస్‌క్లబ్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించగా ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచల జయరాజ్ జెండాను ఆవిష్కరించి జెండా వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన భావ ప్రకటనా స్వేచ్ఛలో భాగంగా మీడియా ప్రత్యేక స్థానం వుందనే విషయాన్ని ప్రస్తావించారు. కార్యక్రమంలో షేక్‌బాబు, దారం వెంకటేశ్వరరావు, జి శ్రీనివాసకుమార్, పి రత్నాకరరావు, కార్యవర్గ సభ్యులు, యూనియన్ నేతలు పాల్గొన్నారు.



## ఏపిజెఎసి అమరావతి నేతృత్వంలో ఘనంగా గణతంత్ర వేడుక

**విజయవాడ, జనవరి 26, ప్రభాతవార్త :** ఏపిజెఎసి అమరావతి, ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు విజయవాడలోని రెవెన్యూ భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బొప్పరాజు జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవ దినోత్సవం సంధర్భంగా రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**విజయవాడ,జనవరి 26, ప్రభాతవార్త :** విజయవాడ సెంట్రల్ తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో తహశీల్దార్ వెంకట రామయ్య జెండా వందనం చేసి దేశభక్తి గీతాలు జాతీయ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో వీరితో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అవినాష్.. డిప్యూటీ తహశీల్దార్ మత్తే రాజేశ్వరి మరియు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ కార్యాలయ సిబ్బంది జెండా వందన మహోత్సవంలో పాల్గొన్నారు.



## మహిళల వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో..

# స్మృతి, దీప్తికి చోటు



**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మహిళల వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్-2024 జట్టులో ఇద్దరు భారత ప్లేయర్లకు చోటు దక్కింది. గతేడాది అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న భారత మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన, స్పిన్ ఆల్ రౌండర్ దీప్తి శర్మ ఈ టీమ్‌లో స్థానం సంపాదించించారు. కాగా స్మృతి 2024లో 13 వన్డేలు ఆడి 747 పరుగులు చేసింది. తద్వారా అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా నిలిచింది. ఇక 2024లో 13 వన్డే లాడిన దీప్తి శర్మ 186 పరుగులు చేయడంతో పాటు, 24 వికెట్లు పడగొట్టి ఈ జట్టులో చోటు దక్కించుకుంది. ఈ జట్టుకు దక్షిణాఫ్రికా స్టార్ లౌరా వాల్వర్ట్ సారథిగా ఎంపికైంది. మరోవైపు ఇంగ్లండ్ నుంచి అమీ జోన్స్, సోఫీ ఎకెల్‌స్టోన్, కేట్ క్రాస్ రూపంలో ముగ్గురు ప్లేయర్లు, ఆస్ట్రేలియా నుంచి ఆష్లే గార్డ్‌నర్, అనాబెల్ సథర్లాండ్ చోటు దక్కించుకున్నారు. సఫారీ ప్లేయర్ మరీనే కాప్‌తో పాటు, శ్రీలంక నుంచి చమరి ఆటపట్టు, వెస్టిండీస్ ప్లేయర్ హేలీ మాథ్యూస్ కూడా ఈ టీముకు ఎంపికయ్యారు. దీంతో ఐసీసీ మహిళల వన్డే టీమ్ ఆఫ్ ది ఇయర్-2024లో స్మృతి మంధాన, లారా వాల్వర్ట్ (కెప్టెన్), చమరి ఆటపట్టు, హేలీ మాథ్యూస్, మరీనే కాప్, ఆష్లే గార్డ్‌నర్, అనాబెల్ సథర్లాండ్, అమీ జోన్స్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, సోఫీ ఎక్లిస్టోన్, కేట్ క్రాస్ ఉన్నారు.

## ఛాంపియన్‌గా అమెరికా అమ్మాయి

### వరల్డ్ నంబర్ 1 సబలెంకపై గెలుపు



**ఢిల్లీ:** ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నమెంట్-2025 ఛాంపియన్‌గా మాడిసన్ కీస్ అవతరించింది. బెలారస్ టెన్నిస్ స్టార్ ప్రపంచ నెంబర్ 1 సబలెంకకు షాక్ తగిలింది. మెల్‌బోర్న్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్ పోరులో చివరకు ఆమె ఓడింది. టైటిల్ పోరులో సబలెంకను ఢీ కొట్టిన అమెరికా అమ్మాయి కీస్ ఛాంపియన్‌గా నిలిచింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో 6-3, 2-6, 7-5 తేడాతో సబలెంకను కీస్ మట్టికరిపించి తన కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించింది. పదేళ్ల క్రితం 19 ఏళ్ల ప్రాయంలో ఆస్ట్రేలియన్ ఓపెన్‌లోనే మాడిసన్ కీస్ తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెమీ ఫైనల్‌కు చేరుకొని వెలుగులోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్ల తర్వాత అదే ఆస్ట్రేలియన్ ఓపెన్ లో ఆమె తన గ్రాండ్‌స్లామ్ టైటిల్ కలను నెరవేర్చుకుంది. 19వ సీడ్‌గా ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్లో బరిలోకి దిగిన ప్రపంచ 14వ ర్యాంకర్ మాడిసన్ కీస్ అందరి అంచనాలను తారుమారు చేసి చివరకు తొలి సారి చాంపియన్ సాధించింది. గత రెండేళ్లు ఈ టోర్నీలో విజేతగా నిలిచి, ఆస్ట్రేలియన్ ఓపెన్ సన్నాహకంగా జరిగిన బ్రిస్బేన్ ఓపెన్ టోర్నీలో టైటిల్ నెగ్గి జోరు మీదున్న బెలారస్ స్టార్, ప్రపంచ నంబర్ వన్, టాప్ సీడ్ సబలెంకాను ఓడించిన కీస్ కెరీర్లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను దక్కించుకుంది. విజేతగా నిలిచిన మాడిసన్ కీసుకు 35 లక్షల ఆస్ట్రేలియన్ డాలర్లు (భారత్ కరెన్సీలో 19 కోట్ల 3 లక్షల రూపాయలు), రన్నరప్ సబలెంకాకు 19 లక్షల ఆస్ట్రేలియన్ డాలర్లు ( 10 కోట్ల 33 లక్షల పాయల) ప్రైజ్ మనీగా లభించాయి. టైటిల్ గెలిచేక్రమంలో కీస్ ముగ్గురు గ్రాం డ్స్లామ్ చాంపియన్లు (రిబా కినా, స్వియాటెక్, సబలెంకా) ఓడించడం విశేషం.

## ఐ లీగ్‌లో ఒడిదుడుకుల్లో శ్రీనిధి

**ఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక ఐ లీగ్‌లో శ్రీనిధి దక్కన్ ఎఫ్‌సీ ఒడిదొడుకుల పయనం కొనసాగుతున్నది. బెంగుళూరులో జరిగిన మ్యాచ్‌లో శ్రీనిధి ఎఫ్‌సీ 01తో స్పోర్టింగ్ క్లబ్ బెంగళూరు చేతిలో ఓటమిపాలైంది. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో బెంగళూరు తరఫున అసిఫ్ (34ని) ఏకైక గోల్ చేశాడు.

ఈ మ్యాచ్ కోసం శ్రీనిధి ఎఫ్‌సీ 3 మార్పులు చేసినా లాభం లేకపోయింది. లీగ్‌లో ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లాడిన శ్రీనిధి జట్టు 11 పాయింట్లతో 9వ స్థానంలో కొనసాగుతున్నది.

## తెలంగాణ స్కేటర్ ప్రణవ్‌కు స్వర్ణం

### ఖేల్ ఇండియా వింటర్ గేమ్స్:



**ఢిల్లీ:** జమ్ము కశ్మీర్ వేదికగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌లో తెలంగాణ పతక జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. లడఖ్‌లో జరిగిన పురుషుల 500 మీటర్ల ఐస్ స్కేటింగ్‌లో తెలంగాణ యువ స్కేటర్ సూరపనేని ప్రణవ్ మాధవ్ పసిడి పతకంతో మెరిశాడు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో ప్రణవ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. రేసును 56.86 సెకన్లలో ముగించిన అతడు అగ్రస్థానంలో నిలువగా, సమ్రుద్ (1:00:31సె, కర్నాటక), సుమిత్ తప్కిర్ (1:00:58సె, మహారాష్ట్ర) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. టోర్నీలో ప్రస్తుతం రెండు స్వర్ణాలు దక్కించుకున్న తెలంగాణ టాప్‌లో కొనసాగుతున్నది. మరోవైపు పురుషుల ఐస్ హాకీలో ఉత్తరాఖండ్ 60తో హిమాచల్‌ప్రదేశ్‌పై విజయాలు సాధించాయి.

## మహిళల అండర్ 19 వరల్డ్ కప్:

# సూపర్ సిక్స్‌లో భారత్ మరో విజయం

### 8 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ ఓటమి

**ఢిల్లీ:** మహిళల అండర్-19, టీ20 వరల్డ్ కప్-2025లో భారత్ మరో విజయం సాధించింది. గ్రూప్ దశ మ్యాచ్‌లో అజేయంగా నిలిచిన టీమిండియా, సూపర్6లో రెండోవిజయం ఖాతాలో వేసుకుంది. బంగ్లాదేశ్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల





నష్టానికి 64 పరుగులు మాత్రమే చేసింది. బంగ్లా ఇన్నింగ్స్‌లో కేవలం ఇద్దరు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. కెప్టెన్ సుమయ్యా అక్తెర్ 21 పరుగులతో నాటౌట్, జన్నతుల్ మోకా 14 పరుగులు చేశారు. భారత బౌలర్లందరూ చాలా పొదుపుగా బౌల్ చేశారు. వైష్ణవీ శర్మ 3, షబ్నమ్ షకీల్, విజే జోషిత్, గొంగడి త్రిష తలో వికెట్ పడగొట్టారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్ 7.1 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. ఓపెనర్ గొంగడి త్రిష (31 బంతుల్లో 40 పరుగులు, 8 సిక్సర్లు) మరోసారి మెరుపు ఇన్నింగ్స్ ఆడి భారత్ గెలుపునకు గట్టి పునాది వేసింది. జి కమలిని 3 పరుగులు, సనికా ఛల్కే 11 పరుగులు (నాటౌట్), కెప్టెన్ నికీ ప్రసాద్ 5 (నాటౌట్) పరుగులు చేశారు. ఇక బంగ్లాదేశ్ బౌలర్లలో అనిస అక్తెర్ శోభా, హబిబా ఇస్లాం పింకీ తలో వికెట్ పడగొట్టారు. సూపర్ సిక్స్‌లో భారత్ తదుపరి స్కాట్లాండ్‌తో ఈ నెల 28న ఆడనుంది. కాగా సూపర్ సిక్స్‌లో భారత్ గ్రూప్ 1లో ఉంది. ఈ గ్రూప్‌లో భారత్ రెండు మ్యాచ్‌లు ఆడి రెండిటిలోనూ విజయాలు సాధించింది. గ్రూప్ 1లో భారత్‌తో పాటు, ఆస్ట్రేలియా, శ్రీలంక, బంగ్లాదేశ్, స్కాట్లాండ్, వెస్టిండీస్ జట్లు ఉన్నాయి. ఈ గ్రూప్‌లో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతుంది. ఇక గ్రూప్2లో సౌతాఫ్రికా, ఇంగ్లండ్, నైజీరియా, యూఎస్‌ఏ, న్యూజిలాండ్, ఐర్లాండ్ జట్లు ఉన్నాయి. ఈ గ్రూప్‌లో సౌతాఫ్రికా టాపర్‌గా కొనసాగుతుంది. ఇదిలా ఉంటే, గ్రూప్1లో భాగంగా ఆదివారం నాడు జరగాల్సిన మరో మ్యాచ్ (శ్రీలంక, స్కాట్లాండ్) వర్షం కారణంగా రద్దైంది.

# భారత్ రెజ్లర్లకు షాక్!

### ఇలా అయితే మళ్లీ సస్పెన్షన్ వేటు..

## యుడబ్ల్యుడబ్ల్యు వార్నింగ్


**ఢిల్లీ:** రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ)కు వరల్డ్ రెజ్లింగ్ (యూడబ్ల్యూడబ్ల్యూ) సమాఖ్య పాలక మండలి వార్నింగ్ ఇచ్చింది. సమాఖ్య వ్యవహారాల్లో రాజకీయ జోక్యాన్ని త్వరగా ముగించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. లేదంటే మళ్లీ సస్పెన్షన్ వేటు విధించాల్సి వస్తుందని పేర్కొంది. డబ్ల్యూఎఫ్ఐ స్వయం ప్రతిపత్తితో పని చేయాలని వెల్లడించింది. ఈ మేరకు యూడబ్ల్యూడబ్ల్యూ ప్రెసిడెంట్ నేనాద్ లాలోవిక్, డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు సంజయ్ సింగ్‌కు ఒక లేఖ రాశారు. "భారత రెజ్లింగ్ అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిథ్యం వహించే విషయమై మాకు సరైన విధానం కావాలి. జాతీయ సమాఖ్యల కోసం పబ్లిక్ గ్రాంట్స్ ను వినియోగించే విషయమై మినహా, సమాఖ్య వ్యవహారాల్లోని అంతర్గత విషయాల్లో పబ్లిక్ లేదా పొలిటికల్ అథారిటీస్ జోక్యాన్ని యూడబ్ల్యూడబ్ల్యూ అంగీకరించదు. యూడబ్ల్యూడబ్ల్యూ రాజ్యాంగంలోని 6.3 ఆర్టికల్ స్వయంప్రతిపత్తి వ్యవస్థ, స్వేచ్ఛను ఇచ్చింది. అది కచ్చితంగా ఫెడరేషన్స్ లోని ప్రతిఒక్కరూ పాటించాలి.

కాబట్టి పూర్తి స్వయం ప్రతిపత్తితో పనిచేయలేకపోతే, గతంలో విధించిన సస్పెన్షన్‌ను మళ్లీ విధించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది." అని లాలోవిక్ లేఖలో పేర్కొన్నారు. ఒకవేళ యూడబ్ల్యూడబ్ల్యూ రాజకీయ జోక్యం కారణంగా డబ్ల్యూఎఫ్ఐని సస్పెండ్ చేస్తే భారత రెజర్లు భవిష్యత్ లో అంతర్జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొనే అర్హతను కోల్పోతారు. "ఇప్పటికే నేషనల్ క్యాంప్స్‌ను సస్పెన్షన్ కారణంగా హోల్డ్‌లో ఉంచారు. కాబట్టి మంత్రిత్వ ఖాఖ ఈ సస్పెన్షన్ సమస్యకు ముగింపు పలకపోతే, డబ్ల్యూఎఫ్ఐపై వేటు పడుతుంది. దీని వల్ల క్రీడా వ్యవస్థకు, దేశంలోని రెజ్లర్లకు భారీ నష్టం కలుగుతుంది." అని డబ్లఎఫ్ఐకి చెందిన ఓ ప్రతినిధి అన్నారు. కాగా 2023 ఆగస్టులో భారత రెజ్లింగ్ సమాఖ్య సభ్యత్వాన్ని వరల్డ్ రెజ్లింగ్ నిరవధికంగా సస్పెండ్ చేసింది. అప్పటి డబ్ల్యూఐ చీఫ్ బ్రిజ్ భూషణ్‌పై మహిళా రెజ్లర్లు అత్యాచార ఆరోపణలతో పాటు, ఆందోళన బాట పట్టడంతో నిర్ణీత గడువులోపు ఎన్నికలు నిర్వహించలేకపోయారు.

ఈ వ్యవహారం రాజకీయంగానూ పెద్ద ఎత్తున దుమారం రేపింది. ఈ విషయంలో కేంద్ర క్రీడా శాఖ కూడా జోక్యం చేసుకుంది. దీంతో భారత రెజ్లింగ్ సమాఖ్యను యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ సస్పెండ్ చేసింది. ఆ తర్వాత గతేడాది ఈ సస్పెండ్‌ను యుడబ్ల్యూడబ్ల్యూ ఎత్తివేసింది. కానీ సమాఖ్య వ్యవహారాల్లో రాజకీయ జోక్యం ఇంకా కొనసాగుతోందని, తొందరగా దీనికి ముగింపు పలకాలని, లేదంటే సస్పెన్షన్ వేటు తప్పదంటూ యుడబ్ల్యూడబ్ల్యూ తాజాగా మరోసారి హెచ్చరించింది.

# రియల్ ఎస్టేట్‌లో మహిళలే ఎక్కువ!

**ముంబై, జనవరి 26:** భారత దేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం లాభాలబాటలో పయనిస్తుంది. అయితే ఈ రంగంలో రాణించాలంటే చదువు కంటే ఎక్కువగా తెలివితేటలు ఉండాలి. రియల్ ఎస్టేట్ అనగానే ముఖ్యంగా పురుషులే ఈ వ్యాపారానికి అర్హులు అనుకుంటుంటారు. కానీ భారతదేశంలో రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేసే ఆడవాళ్ల సంఖ్య ఎంతో తెలిస్తే మీరు షాక్ అవుతుంది. భారతదేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. అయితే ఈ రంగంలో మహిళలు



ఎక్కువ చొరవ తీసుకోవాల్సిన రంగంగా నిలుస్తోంది. భారత రియల్ ఎస్టేట్ రంగంలో పనిచే 7.1కోట్ల కార్మికుల్లో కేవలం 70లక్షల మంది మహిళలు మాత్రమేఉన్నారని తాజాగా ఓరిపోర్టు వెల్లడించింది. మ్యాక్స్ ఎస్టేట్స్, ఇన్ టాండమ్ గ్లోబల్ కన్సల్టింగ్ కాంక్రీట్ చేంజ్ మెరుగైన వేతన సమానత్వం, మహిళల సమానతను రియల్‌ఎస్టేట్‌లో చేర్చడం అనే రిపోర్టును రిలీజ్ చేసింది. ఈ నివేదికలో రియల్ ఎస్టేట్ రంగం ఇంకా సమానత్వాన్ని సాధించడంలో చాలా దూరం ఉందని సూచించింది. అయితే ఈ నివేదిక తెలిపిన వివరాల ప్రకారం భారతదేశ జనాభాలో మహిళలు 48.5 శాతం ఉండగా, అందులో సుమారు 1.2శాతం మాత్రమే రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. మహిళల తక్కువ ప్రాతినిధ్యం అన్ని స్థాయిల్లో సమానమైన వేతనాలు లేని సమస్య రియల్ ఎస్టేట్ రంగంలో ఎదురయ్యే అత్యంత పెద్దసవాళ్లలో ఒకటిగా పేర్కొంది. ఒక పెద్దఉద్యోగ అవకాశాన్ని కల్పించే రంగం అయినప్పటికీ, మహిళల కోసం అత్యంత సరిహద్దులు ఉన్న రంగంగా రియల్ ఎస్టేట్ అంగీకరించింది. లింగ వివక్షతను పరిష్కరించడం వల్ల పెద్ద ఆర్థిక ప్రయోజనాలను పొందవచ్చని తెలిపింది. ఇది ప్రొడెక్టివిటీని, ఆవిష్కరణను లాభాదాయకతను పెంచుతుందని నివేదిక పేర్కొంది. ఇక రియల్ ఎస్టేట్ రంగం కీలకమైన సవాళ్లను కూడా ఎదుర్కొంటుంది. ప్రత్యేకంగా లింగ వివక్షత సంబంధిత సమస్యలతో పాటు ఈ రంగంలో సుమారు 71 మిలియన్ కార్మికులు పని చేస్తున్నప్పటికీ వాటిలో కేవలం 7మిలియన్ మాత్రమేఉన్నారు. దీనివల్ల మహిళా శ్రమ వ్యవస్థలో పాల్గొనే రేటు 25.1 శాతం మాత్రమే ఉన్నట్లు రిపోర్టులో వెల్లడించింది. మహిళల కోసం ప్రత్యేకమైన స్కిల్స్ అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాల్సిన అవసరంఉందని రిపోర్టు సూచించింది. అలాగే సాంకేతికతలో సమగ్రత, నాయకత్వపాత్రలపై మహిళలకు అవకాశాలు కల్పించడం ఈమార్పు సాధించడంలో కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొంది.

# కాఫీ ఎగుమతులు హైజంప్

**న్యూఢిల్లీ, జనవరి 26:** వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, భారతదేశం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఏడో అతి పెద్ద కాఫీ ఉత్పత్తిదారుగా ఉంది. దీని ఎగుమతులు 2024 ఆర్థిక సంవత్సరంలో 1.29 బిలియన్‌డాలర్లకు చేరుకున్నాయి. 2020-21లో జరిగిన 719.42 మిలియన్ల డాలర్లతో పోల్చితే ఇవి దాదాపు రెట్టింపు అయ్యాయి. మన కాఫీఉత్పత్తిలో దాదాపు మూడు వంతులు అరబికా, రోబస్టాబీన్స్ ఉంటున్నాయి. ఇవి కాల్చని బీన్స్‌గా ఎగుమతి అవుతాయి. అయితే కాల్చిన, తక్షణ కాఫీ తదితర విలువ ఆధారిత ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. మన దేశంలో కాఫీ వినియోగం క్రమంగా పెరుగుతోంది. 2012 లో 84 వేల టన్నులు ఉండగా, అది 2023 నాటికి 91 వేల టన్నులకు చేరింది. అలాగే కాఫీని ఉత్పత్తి చేసేరాష్ట్రాల్లో కర్ణాటక ముందంజలో నిలిచింది. అక్కడ 2022-23లో 248.020 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి జరిగింది. ఆ తర్వాతి స్థానాల్లో కేరళ, తమిళనాడు నిలిచాయి. ఇంటిగ్రేటెడ్ కాఫీడెవలప్మెంట్ ప్రాజెక్టు (ఐసీడీపీ) ద్వారా కాఫీ సాగు విస్తరణకు, దిగుబడి పెంచడానికి, రైతులకు అవగాహన కల్పించ డానికి ప్రభుత్వం చర్యలు తీసుకుం టోంది. సాంప్రదాయేతర ప్రాంతాలలో సాగును విస్తరించడం, సాగును ప్రోత్సహించడం వంటి విషయాల్లో చాలా కీలకంగా వ్యవహరిస్తోంది. అరకు లోయలో పెరిగిన కాఫీ ఉత్పత్తి దీని ప్రధాన విజయంగా చెప్పుకోవచ్చు. అక్కడ కాఫీ బోర్డు, ఇంటిగ్రేటెట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ (ఐటీడీఏ) సహకారంతో 1.50 లక్షల గిరిజన కుటుంబాలు కాఫీఉత్పత్తిని 20శాతం పెంచాయి. అంతర్జాతీయంగా కాఫీ ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం వివిధ రకాల చర్యలు తీసుకుంటోంది. అమెరికా, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, ఫిన్ లాండ్ తదితర దేశాలపై వ్యాపారానికి వీలుగా కొన్ని రాయితీలు కల్పిస్తోంది. మన రాష్ట్రంలో అరకు కాఫీకి ఎంతో ప్రత్యే కత ఉంది. అరకు లోయలోనే గిరిజ నులు దీన్ని సాగు చేస్తారు. 2018లో పారిస్ లో జరిగిన పోటీలో అరకు కాఫీకి బంగారు పతకం దక్కింది. దీనికి ఇంటర్నేషనల్ బ్రాండ్‌గా గుర్తింపు వచ్చింది. అరకు కాఫీని రుచి చాలా అద్భు తంగా ఉంటుంది.



## వాణిజ్యం

# గోల్డ్ లోన్‌లో మెలకువలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** బంగారం నగలు మాత్రమే కాదు, ఎంతో ఉపయోగపడే ఆస్తి కూడా. కష్ట సమయాల్లో డబ్బు అవసరమైనప్పుడు బంగారాన్ని పెట్టుబడిగా ఉపయోగించవచ్చు. సాధారణంగా గోల్డ్ లోన్ అని పిలువబడే బంగారం పెట్టుబడి చాలా మందికి ఆర్థిక అవసరాలను తీరుస్తుంటుంది. గోల్డ్ లోన్ ద్వారా ఎవరైనా వారి బంగారాన్ని తాకట్టు పెట్టి డబ్బు ఏర్పాటు చేసుకోవచ్చు. మీరు కూడా కొన్ని కారణాల వల్ల గోల్డ్ లోన్ తీసుకోవాలనుకుంటున్నట్లయితే ముందుగా కొన్ని విషయాలు తెలుసుకోవాలి. ఆత్రుతతో లేదా తొందరలో గోల్డ్ లోన్ తీసుకోవడం వల్ల మీకు ఇబ్బందులు ఎదురవవచ్చు. గోల్డ్ లోన్ తీసుకునేటప్పుడు ఎలాంటి విషయాలు గుర్తుంచుకోవాలో తెలుసా.. గోల్డ్ లోన్ తీసుకునే ముందు మీ అవసరాలను ఒకసారి పరిగణించండి. కష్ట సమయాల్లో మాత్రమే గోల్డ్ లోన్ తీసుకోండి. బట్టలు, కారు లేదా ప్రయాణం వంటి మీ చిన్న చిన్న అవసరాల కోసం గోల్డ్ లోన్ తీసుకోకండి. అంతే కాకుండా, మీరు డబ్బు చెల్లించిన తర్వాత మీ బంగారాన్ని తిరిగి సొంతం చేసుకునేటట్లు చూసుకోండి. వడ్డీకి సంబంధించి ప్రతినెల లేదా 3 నెలల లేదా ఏడాదికి ఎంత కట్టాలో తెలుకోవడం మంచిది. ప్రభుత్వ బ్యాంకులు, నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌లు, ప్రయివేట్ బ్యాంకులు అందించే గోల్డ్ లోన్‌లపై వివిధ ప్రదేశాలలో బంగారు రుణాల వడ్డీ రేట్లు తెలుసుకోండి. బంగారు రుణాలు సాధారణంగా బ్యాంకులలో తక్కువ వడ్డీ రేట్లకు లభిస్తాయి. ఎన్‌బిఎఫ్‌సిలో ఎక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇస్తుంటారు. ఇలాంటి పరిస్థితిలో రుణం తీసుకునే ముందు అన్ని ప్రదేశాల నుండి వడ్డీరేట్లను చెక్ చేయండి. ఇంకా బ్యాంక్ లేదా ఎన్‌బిఎఫ్‌సిలో ఏది బెస్ట్ అని తెలివిగా సలెక్ట్ చేసుకోండి. గోల్డ్ లోన్ తీసుకునే ముందు మీరు లోన్ తిరిగి చెల్లించలేకపోతే మీ బంగారాన్ని బ్యాంక్ అధికారులు ఏం చేస్తారో తెలుసు కోండి. సాధారణంగా



గోల్డ్ లోన్ రీపేమెంట్ వ్యవధి 3 నెలల నుండి 3 సంవత్సరాల వరకు ఉంటుంది. అందుకే బంగారంని వృధాగా పెట్టుబడి పెట్టడం కాకుండా మీరు మీ ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా లోన్ రీపేమెంట్ సెలెక్ట్ చేసుకోవచ్చు. అయితే సాధారణంగా కొన్ని బ్యాంకులు మీరు తీసుకున్న గోల్డ్ లోన్ తిరిగి టైంకి చెల్లించకపోతే బ్యాంకులు మీకు లోన్ రికవరీకి ముందస్తు నోటీసులు జారీ చేయవచ్చు ఒకవేళ గోల్డ్ లోన్ పూర్తిగా చెల్లించక పోతే, ఈ తాకట్టు పెట్టిన బంగారంని వేలం వేసి డబ్బు రికవరీ చేసేందుకు చర్యలు తీసుకోవచ్చు.

# ఫండ్స్‌లో రకాలెన్నో..

**ముంబై, జనవరి 26:** స్టాక్ మార్కెట్‌లో నేరుగా పెట్టుబడి పెట్టడానికి అనుభవం లేనివారు వీటిలో డబ్బులను ఇన్వెస్ట్ చేయవచ్చు. లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ అనే మూడు రకాల మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టవచ్చు. వీటి మధ్య తేడాలు, ఇతర అంశాలను తెలుసుకుందాం. సాధారణంగా ఒక కంపెనీ విలువను స్టాక్ మార్కెట్ నిర్ణయిస్తుంది. దాని ఆధారంగా స్టాక్ మార్కెట్‌లో లిస్టు చేసిన కంపెనీలను లార్జ్, మిడ్, స్మాల్ క్యాప్ లుగా నిర్ణయిస్తారు. **లార్జ్ క్యాప్ ఫండ్స్** మార్కెట్ విలువ ఆధారంగా స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేసిన టాప్ 100 కంపెనీలను లార్జ్ క్యాప్ కంపెనీలుగా నిర్ణయిస్తారు. వీటిలోని స్టాక్‌లను కొనుగోలు చేసే మ్యూచువల్ ఫండ్స్‌ను లార్జ్ క్యాప్ ఫండ్స్ అని పిలుస్తారు. బ్లూచిప్ స్టాక్స్ అని పిలిచే ఈ ఫండ్స్ మంచి ట్రాక్ రికార్డు కలిగి ఉంటాయి వీటి మార్కెట్ విలువ సుమారు రూ.20 వేల కోట్లకు పైగా ఉంటుంది. **మిడ్ క్యాప్ ఫండ్స్** మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుని టాప్ 100 నుంచి 250 కంపెనీలను మిడ్ క్యాప్ కంపెనీలు అంటారు. వీటిలో పెట్టుబడి పెట్టే మ్యూచువల్ ఫండ్స్‌ను మిడ్ క్యాప్ ఫండ్స్ అంటారు. అయితే లార్జ్ క్యాప్ కన్నా వీటిలో పెట్టుబడులకు కొంచెం రిస్కు ఎక్కువే. **స్మాల్ క్యాప్ ఫండ్స్** మార్కెట్ విలువ ఆధారంగా 251వ నంబర్ నుంచి మిగిలిన కంపెనీలను స్మాల్ క్యాప్ కంపెనీలు అంటారు. వీటి స్టాక్‌లను కొనుగోలు చేసే మ్యూచువల్ ఫండ్స్‌ను స్మాల్ క్యాప్ ఫండ్స్ అంటారు. వీటి మార్కెట్ విలువ రూ.5 వేల కోట్ల లోపు ఉంటుంది. ఈ కంపెనీలకు పెద్దగా ట్రాక్ రికార్డు ఉండదు.

# రికార్డు స్థాయిలో స్మార్ట్‌ఫోన్ల ఎక్స్‌పోర్ట్

**న్యూఢిల్లీ, జనవరి 26:** వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీఓ) అంతర్జాతీయ వాణిజ్య వర్గీకరణ కోసం ఉపయోగించే హార్మోనైజ్డ్ సిస్టమ్ (హెచ్ఎస్) కోడ్‌ల ప్రకారం స్మార్ట్‌ఫోన్‌లు భారతదేశానికి సంబంధించిన రెండో అతిపెద్ద ఎగుమతి వర్గంగా మారిందని పేర్కొన్నాయి. ఆటోమోటివ్ డీజిల్ ఇంధన ఎగుమతులను సవాలు చేస్తూ ఈ విభాగం ఇప్పుడు అగ్రస్థానం కోసం పోటీ పడుతున్నట్లు విశ్లేషించింది. 2025 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-నవంబర్ కాలంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 13.1 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయని హెచ్ఎస్ కోడ్ ఆధారిత ఎగుమతి వర్గాలలో రెండవ స్థానాన్ని పొందిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా వెల్లడించింది. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులలో 8.9 బిలియన్ల డాలర్ల కంటే 46 శాతం పెరుగుదలను సూచిస్తుందని విశ్లేషించింది 2024 ఆర్థిక సంవత్సరంలో స్మార్ట్‌ఫోన్‌లు ఏప్రిల్‌నవంబర్ కాలంలో నాలుగో స్థానంలో ఉన్నాయి. కానీ ఇప్పుడు రెండు స్థానాలు ఎగబాకి రెండోస్థానానికి చేరుకున్నాయి. ఆపిల్ కంపెనీకు చెందిన ఐఫోన్ ఎగుమతుల్లో మూడింట రెండు వంతుల వాటాను కలిగి ఉంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎల్ఐ స్కీమ్ కారణంగానే ఇది సాధ్యమైందని నిపుణుల చెబుతున్నారు. ఆటోమోటివ్ డీజిల్ ఇంధనం భారతదేశం యొక్క అగ్ర ఎగుమతిగా ఉంది. ఏప్రిల్-నవంబర్ 2024 ఆర్థిక సంవత్సరంలో స్మార్ట్‌ఫోన్‌ల కంటే 10బిలియన్ల డాలర్లు ఉంది. అయితే 2025 ఆర్థిక సంవత్సరంలో ఈ అంతరం సంబంధిత కాలానికి కేవలం 400 మిలియన్ల డాలర్లకు తగ్గింది. 2019 ఆర్థిక సంవత్సరం నుంచి భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు చెప్పుకోదగిన వృద్ధిని సాధించాయి. అప్పట్లో 1.6 బిలియన్ల డాలర్లతో హెచ్ఎస్ కోడ్ ఎగుమతి వర్గాల్లో 23వ స్థానంలో నిలిచాయి. రెండుసంవత్సరాల తర్వాత పీఎల్ఐ స్కీమ్‌ను ప్రవేశపెట్టడం వల్ల భారతదేశంలో ప్రధాన ఐఫోన్ తయారీకేంద్రాలను స్థాపించిన ఆపిల్ ఫాక్స్‌కాన్, పెగాట్రాన్, విస్ట్రాన్ వంటి ప్రపంచ దిగ్గజాలను ఆకర్షించింది. ప్రముఖ కంపెనీ సామ్‌సంగ్ కూడా తన ఎగుమతి కార్యకలాపాలను విస్తరించింది. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2020 ఆర్థిక సంవత్సరంలో 2.9 బిలియన్ల డాలర్ల కు పెరిగాయి. ఎగుమతి ర్యాంకింగ్స్‌లో ఈరంగం 14వ స్థానంలో ఉంది. తర్వాత రెండు సంవత్సరాల్లో ఎగుమతులు ఊపందుకున్నాయి. 2021 ఆర్థిక సంవత్సరంలో 3 బిలియన్ల డాలర్లకు చేరింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14